జూలై 2016

జ్యేష్ఠము - ఆషాడము | శాలివాహన శకం 1938 ₹ 5

ఆంధ్రప్రదేశ్



ఏరువాకతో రైతన్నకు భరోసా

ఆరుగాలం శ్రమించే రైతన్న శ్రమకు తగిన ఫలితం దక్కేందుకు మేమున్నాం మీకు అండగా అంటోంది చంద్రబాబు నాయుడి ప్రభుత్వం.

చంద్ర యోగం

రెండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.



ఈ సంచికలో...

ఆంధ్రప్రదేశ్

తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రచురితం

సంపుటి 61 సంచిక 1
శాలివాహన శకం 1938 జ్యేష్ఠము-ఆషాడము

కమిషనర్
ఎస్ వెంకటేశ్వర్ ఐఐఎస్

సంపాదకుడు
కందుల రమేష్ బాబు

నిర్వాహక సంపాదకుడు
నున్నా నరేష్

సహ సంపాదకులు
నీరుకొండ ప్రసాద్
జాస్తి గోపాల ప్రసాద్
డబ్బీరు రామకృష్ణ పట్నాయక్

ముఖచిత్రం
ముఖ్యమంత్రి ఏరువాక

రెండవ కవర్
చంద్రబాబు యోగాసనం

మూడవ కవర్
ముఖ్యమంత్రి కార్యక్రమాల చిత్రమాలిక

నాల్గవ కవర్
'చంద్రన్న విజయాలు' ప్రకటన

ప్రచురణ
సమాచార, పౌరసంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి.గార్డ్స్
హైదరాబాద్ – 500 028
ఫోన్: 040 – 23300258

రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవి కానక్కరలేదు.

రూపకల్పన
కార్తీక్ బీసు

ముద్రణ
కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

www.andhrapradeshmagazine.org
Email: apchiefeditor@gmail.com
www.ipr.ap.nic.in

సంపాదకీయం

మాటకు కట్టుబడ్డ ప్రభుత్వం

ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాపత్రయ పడుతున్నారు. లేకుంటే, రాష్ట్రం ఇప్పుడున్న ఆర్థిక చిక్కుల్లో రైతులకు రుణ ఉపశమనం కలిగించడం సామాన్యమైన విషయం కాదు. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువ ఉన్న ప్రస్తుత గడ్డు పరిస్థితుల్లోనూ, ముందే ప్రకటించిన విధంగా విడతలవారీగా రుణ మాఫీని అమలుచేస్తున్నారు. మొదటి విడతలో దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు అకౌంట్లకు విడుదల చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మూడు వేల ఐదు వందల కోట్ల రూపాయలతో రెండో విడతను అందించడం మొదలుపెట్టింది.

రైతుల బాధలను పట్టించుకోని వారు, రుణ మాఫీ ఊసుకూడా ఎత్తని వారు, ఇప్పుడు కష్టాలెన్ని ఉన్నా కడుపుకట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ మాఫీ పథకం మీద అవాకులు చెవాకులూ పేలడం వికృత రాజకీయ క్రీడల్లో ఒక భాగంగా భావించాలి. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్న తపనతోనే తాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముఖ్యమంత్రే అన్న మాటలు అక్షరసత్యాలు. భారత దేశంలో 24 వేల కోట్ల రూపాయల రుణ మాఫీచేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్న విషయం ఎవరూ మరువరానిది.

రుణ ఉపశమనంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్ల పెంపు, చంద్రన్న బీమా పథకం, రేషన్ బియ్యం కోటా పెంపు మొదలైన ఎన్నో సంక్షేమ పథకాలను వేల కోట్ల రూపాయల ఖర్చుతో అమలు చేస్తున్నారు. ఒక్క నెలవారీ పింఛన్ల ఖర్చే 400 కోట్ల రూపాయలు దాటుతోంది. దాదాపు 44 లక్షల మంది అభాగ్యులు, అనాథలు ప్రభుత్వ పుణ్యమా అని రెండు పూటలా అన్నం తినగలుగుతున్నారు.

రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే, ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయాలని, వీటికోసం ఇంత డబ్బు ఎందుకు ఖర్చు చేయాలని ప్రశ్నించే వారు కూడా ఉన్నారు. రాష్ట్రం ఉమ్మడిగా ఉండి ఉంటే, ఆర్థికంగా మరింత వెసులుబాటు ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు నాయుడు ఈ వాగ్దానాలను చేశారని గమనించాలి. అంతేకాదు. ఒకవేళ రాష్ట్ర విభజన జరిగినా, ఇంత ద్రోహపూరితంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నట్టేటలో నావలాగా వదిలేస్తారని ఎవరూ ఆ రోజున ఊహించలేదు.


పరిస్థితి తారుమారైంది కదాని, ఇవాళ ఇచ్చిన మాటను తుంగలో తొక్కలేరు. విశ్వసనీయత గల రాజకీయ నాయకుడిగా, ఈ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తిగా, చంద్రబాబు నాయుడు అన్ని కష్టాలను ఓర్చి, ఒక పక్క అభివృద్ధిని, మరోపక్క, సంక్షేమాన్ని సమాంతరంగా నిర్వహిస్తున్నారు.

చేతనైతే, ఈ మహాయజ్ఞానికి 'నేను సైతం' అంటూ సమిధనొక్కటి ఆహుతివ్వాలి. లేదా, కనీసం ప్రగతిపథంలో నడుస్తున్న రాష్ట్రానికి ఆటంకాలు సృష్టించకుండా ఉంటే చాలు. అదే పదివేలు.

కందుల రమేష్

కందుల రమేష్ బాబు
ఎడిటర్

Printed and Published by **RAMESH BABU KANDULA** on behalf of Director/Commissioner, Information and Public Relations Dept.; Printed at **M/s Caxton Offset Pvt. Ltd.**, 11.5.416/3, Red Hills, Hyderabad - 500 004; Published at Office of Director/ Commissioner , I&PR Dept, Govt of Andhra Pradesh, Samachar Bhavan, AC Guards, Hyderabad - 500028.
Editor: Ramesh Babu Kandula, Ph: 040-23300258.



"భూమి" బలే మంచి కథ

"...ఇది కథ కాదు" అంటూ మీరు అచ్చువేసిన మల్లిక కథ "భూమి" (ఆంధ్రప్రదేశ్ జూన్ సంచిక) బలే మంచి కథ.

"ఓ కుటుంబానికి చెందిన అక్కా తమ్ముడి గురించే ఇప్పుడు చెప్తాను."

"పండుగకి నేను వేరే వూరు వెళ్లాల్సి వచ్చినప్పుడు, నా జీవితంలో మొదటిసారి నేను ఊరు వెళ్లడానికి ఆలోచించాల్సి వచ్చింది."

"ఆ పిల్లలు ఎక్కడున్నా సంతోషంగా ఉంటారని నాకు తెలుసు."

పదారు పదేడేళ్ల మల్లికమ్మ ఎంత గొప్పగా రాసింది! ఇంతకంటే శిల్ప సౌందర్యాలు చాతుర్యాలు పెద్ద పెద్ద రచయితల్లోనూ ఏమి ఉండవు. ఆమె కథలో ఏమి చెప్పాలనుకొనిందో పొల్లుబోకుండా చెప్పింది. అబద్దాలైతే తడబడుతూ చెప్తారు. చిన్న అమ్మాయి కాబట్టి నిజాన్ని నిబ్బరంగా నీళ్లు తాగినంత సులువుగా చెప్పేసింది.

22, 23 ఏళ్ల వయసులో నేను రెండు మూడేళ్లు ఓ అని ప్రాక్టీసు చేసి రాసిన నా మొదటి కథ తల్చుకుంటే నాకు నవ్వు వస్తావుంది. అది కథా కాదు, కథకు పట్టిన పీడా కాదు.

మల్లికమ్మ బీదవాసనలో (ఉద్యోగం సజ్జోగం లేకుండా బేలగా) ఈ చెత్త సాహిత్యం లోకి రాకుండా మంచి జీతగత్తె అయి ఒక మంచి పుస్తకం రాస్తే...!

– నామిని

నవ్యాంధ్రప్రదేశ్ లో అపూర్వ ప్రగతి

చంద్రబాబు నాయుడు గారి పాలనకి రెండేళ్లు నిండిన సందర్భంగా విడుదలైన జూన్ మాస ఆంధ్రప్రదేశ్ సంచిక గురించి ఒక్క మాటలో చెప్పాలంటే– అద్భుతం. సంచికను ఆసాంతం చదివి, వెంటనే చందాదారుణ్ణి అయ్యాను. ప్రత్యేక వ్యాసాలు, విశేషాలూ అందించిన సంపాదక వర్గానికి అభినందనలు.

– చెన్నా రామ్మూర్తి, అనంతపురం

ఒక్కడి కోసం అందరమూ!

అశేష ఆంధ్ర ప్రజానీకం అందరికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కడై నిలిచారు. ఆంధ్రప్రదేశ్ జూన్ ప్రత్యేక సంచికలోని ప్రతి అక్షరమూ ఆ సత్యాన్ని ప్రతిఫలించింది. అవశేషాంధ్రని నవ్యాంధ్రగా తీర్చి దిద్ది, అదే క్రమంలో స్వర్ణాంధ్రని సాధించే దిశగా ప్రస్థానం సాగిస్తున్న ఆ ఒక్క కర్మయోగి కోసం మనం అందరం నిలవాల్సిన తరుణమిదని గుర్తు చేసింది ఆంధ్రప్రదేశ్ జూన్ ప్రత్యేక సంచిక

– సిహెచ్ చంద్రశేఖర రెడ్డి, ఇంకొల్లు

'ఆంధ్రప్రదేశ్' ఏడాది చందా 50 రూపాయలే

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును 'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్' పేరిట పంపాలి. (మీరు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసుకునేట్లయితే, బ్యాంకు నిబంధనల ప్రకారం రూ. 60 కి డిడి పంపాలి.) తమ పూర్తి చిరునామాను, తాము 'ఆంధ్రప్రదేశ్ ' పత్రికను ఏ భాషలో కోరుకుంటున్నారో కూడా ఆ మనియార్డరులో రాయాలి. ఆ మనియార్డర్‌ను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి.గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ – 500 028. చందాదారులు తమ చిరునామా మార్పు, కాపీలు అందకపోవడం గురించి ఈ ఫోన్ నెంబరుకు కాల్ చేసి వివరాలు కనుక్కోవచ్చు: 91-9989662462.

రచయితలకు గమనిక

'ఆంధ్రప్రదేశ్' పత్రికపై అభిమానంతో రచనలను పంపుతున్న రచయితలు రచనతోపాటు తమ బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజీ ఫోటో కాపీ గానీ, బ్లాంక్ చెక్కు కొట్టేసి పంపితేనే, ప్రచురితమైన రచనలు పారితోషికం ఆయా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని అకౌంట్స్ అధికారి తెలియజేస్తున్నారు. రచయితలూ, రచయిత్రులు దీని ప్రాధాన్యత గ్రహించి, మాతో సహకరించవలసిందిగా కోరుకుంటున్నాం.

– సంపాదకులు

ఆ కథాపఠనం ఓ అనుభవం

చదివిన ప్రతిసారీ కొత్త అర్థాలు స్ఫురింపచేస్తూ, కొత్త లోకాలకి వాకిళ్లు తెరవడమే బుచ్చిబాబు గారి రచనల ప్రత్యేకత. ఆ రససిద్ధుని శతజయంతి సందర్భంగా ఆయన ఆఉఓలు కథ ప్రచురించినందుకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ పత్రిక సాహిత్యానికి ఇంత సముచిత స్థానం ఇవ్వడం అభినందనీయం.

– కోట సునీత, రవింద్రనగర్, విశాఖపట్నం.

నవ్యాంధ్ర విజయాలు...

నవ్యాంధ్రకి రెండేళ్లు అయిన సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్' ప్రత్యేక సంచిక ప్రతి ఒక్కరికీ నూతన ఉత్సాహాన్ని కలిగించింది. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటూ, ఆర్థిక వనరులను పెంచుకుంటూ, ఒక్కో అడుగూ అభివృద్ధివైపు వేసుకుంటూ ఆకలితో ఏ ఒక్క కుటుంబం ఇబ్బంది పడకూడదని పెక్కు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వాటి అమలుకు త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ, మొక్కవోని ధైర్యంతో, ఇనుమడించిన ఆత్మ విశ్వాసంతో అభివృద్ధి పథంవైపు దూసుకుపోతున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరిన్ని విజయాలు చేకూరాలని మనసారా కోరుకుంటున్నాం.

– గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం

ఒకే ఒక్కడు

సివిల్స్ పరీక్షల విజేతలందరూ రోజుకు 18 గంటలు కష్టపడి చదివామంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఇంతకంటే ఎక్కువగా కష్టపడుతున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వుండాలని ఇంతగా కష్టపడే ముఖ్యమంత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చూస్తున్నాం, విజయోస్తు.

– చిలుకూరి దివ్య, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ (తెలుగు, ఇంగ్లిష్) పత్రికను పాఠకులు ఇంటర్నెట్‌లో www.andhrapradeshmagazine.org లో కూడా చదువుకోవచ్చు.



ఏరువాక పున్నమి చంద్రుడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏరువాక కార్యక్రమం తొలకరి జల్లులతో అట్టహాసంగా జోరుగా సాగింది. నరసాపురం మండలం చిట్టవరం గ్రామం ఏరువాక కార్యక్రమానికి వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దులతో కట్టిన అరకను మోకాళ్ల లోతు బురదలో తలపాగా చుట్టి, నాగలి పట్టి పొలం దున్ని పాత సంప్రదాయంతో ఏరువాక సాగారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నాగలి పట్టి పొలం దున్నడంతో రైతులు, నాయకులు హర్షధ్వానాలు

చేశారు. నవ ధాన్యాలు చల్లి ఏరువాక కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణంగా పూర్తి ఆదాయం రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఏరువాకను పురస్కరించుకుని చిట్టవరంలో జరిగిన భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి రైతులు,ప్రజలు వేలాది మంది హాజరయ్యారు.

ఎడతెరిపిలేకుండా జిల్లాలో వర్షం పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏరువాక కార్యక్రమానికి ముఖ్యమంత్రి వస్తారా? రారా? అనే సందిగ్ధం ఏర్పడింది. కానీ ఎలాగైనా ఏరువాకను ప్రారంభించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వర్షంలోనే ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విజయవాడలో సీఎం ప్రత్యేక విమానంలో బయలుదేరి రాజమహేంద్రవరం వద్ద మధురపూడి విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో నరసాపురం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో దిగారు. తర్వాత కొద్ది నిమిషాలకు ముఖ్యమంత్రి ఏరువాక ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రాంతానికి వచ్చి నాగలి పట్టారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఎంవీ రావు పొలంలో చంద్రబాబు స్వయంగా పొలం దున్ని పాత సంప్రదాయాన్ని మరోసారి రైతులకు గుర్తుచేశారు.

రైతుకు బాసటగా నిలవాలి, ఎంత డబ్బున్నా, బంగారమున్నా తిండి తింటేనే బతకగలమని, అలాంటి తిండి గింజలను రైతు మాత్రమే పండించగలడని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రైతు లేకపోతే జీవితమే లేదని, అలాంటి అన్నదాతకు అందరం అండగా నిలవాలని కోరారు. 'వ్యవసాయంతోపాటు పరిశ్రమలు విస్తరించాలి. ఇదే తరుణంలో వ్యవసాయమే ఆదాయం అనే వినూత్నంగా వ్యవసాయం వైపు మళ్లాలి అందరూ. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. కష్టాలు తీరాలి. ఆదాయం పెరగాలి. ఈ సీజన్‌లో రైతుల పెట్టుబడి మరింత తగ్గిస్తాం. ఆధునిక, సాంకేతిక పద్ధతులను వారి చెంతకే తీసుకువెళ్తున్నాం' అని సీఎం అన్నారు. తనకు రైతు కష్టాలు తెలుసునని, అందుకే రైతుకు అండగా నిలబడడమే తన ప్రధాన ఉద్దేశమన్నారు. ఒకనాడు పెట్టుబడులు భారీగా పెరిగిపోయి ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. అందుకే వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడం కోసం ఈ రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. శాస్త్రీయ వ్యవసాయం దిశగా రైతులు కూడా అడుగులు వేస్తున్నారు. తక్కువ ఖర్చు, అధిక రాబడి ఆశిస్తున్నారు. ఇలా జరగాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష' అన్నారు ముఖ్యమంత్రి. దేశంలో ఇంతకు ముందు ఎక్కువ శాతం ఎరువులు వాడిన జాబితాలో మన రాష్ట్రం వుండేదని కాని ఇప్పుడు రానురాను యూరియా వంటి ఎరువుల వినియోగం భారీగా తగ్గింది, ఇది చాలు వ్యవసాయంలో మార్పులు, చేర్పులు ఏ స్థాయిలో ఉన్నాయనేది తెలియడానికి. కంపోస్టు ఎరువుల తయారీని ప్రోత్సహిస్తున్నాం. దీనికి తగ్గట్టుగానే ఇప్పుడు జిల్లాల వారీగా లక్ష్యాలు ఇచ్చాం. ఆ లక్ష్యాలను ఈ సీజన్‌లో చేరుకుని తీరాలన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం. కూలీలు దొరకని సందర్భంలో రైతులు ఇబ్బంది పడాల్సివస్తుంది. అందుకే ఇవి తొలగాలంటే రైతులు యాంత్రీకరణ వైపు వెళ్ళాల్సిందే. దీనికోసమే ఈ ఏడాది 35కోట్లు కేటాయించామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా దక్షిణ కొరియాలో పంట దిగుబడి 6 వేల 500 కిలోలు వస్తుంది. పశ్చిమగోదావరి జిల్లాలో దీనికి దీటుగా రైతులు దిగుబడులు సాధించారని, ఈ రబీలో పశ్చిమ గోదావరి జిల్లా సరికొత్త రికార్డును సృష్టించిందని ప్రకటించారు. హెక్టారుకు ఏడు వేల 395 కిలోలను సాధించడం ద్వారా ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకుందని, ఇది కూడా జాతీయస్థాయిలోనే కావడం సంతోషకరమన్నారు ముఖ్యమంత్రి. అట్లాగే రాష్ట్రంలో ఆక్వా రంగంలో ఈ ఏడాది 30 వేల కోట్లకు పైగా లావాదేవీలు జరిగితే ఇందులో పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించే 8వేల కోట్లకు పైగా ఉన్నాయని, అలాగే స్థూలఉత్పత్తిలో సైతంఈ జిల్లా తొలి వరుసలో నిలవడం శుభపరిణామంగా అభివర్ణించారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం కింద నూటికి నూరు శాతం రైతులను అందిస్తామని, కేంద్ర, రాష్ట్రాలు భాగస్వామ్యంతో ఈ బీమాను రైతులకు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికే రైతులు ఈ దిశగా సన్నద్ధంగా ఉన్నారని, వారికి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు. జిల్లాలో కౌలు రైతులను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు చెప్పడం జరిగిందని, దీనికి సరికొత్త విధానాన్ని తీసుకొస్తామన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు తాను చాలా రుణపడి ఉన్నానని, ఇక్కడి ప్రజలు రుణం తీర్చుకోవడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా రైతులు తాను చెప్పిన విధంగా నీటి పొదుపు పాటించారని, తక్కువ నీటితో ఏకంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించగలిగారని, వారందరికీ నా అభినందనలు తెలుపుతున్నాను' అన్నారు.

జిల్లాలో మూడు పంటలు

ఇప్పటిదాకా పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులు రెండు పంటలే వేశారు. కాని ఈ సీజన్ నుంచే మూడు పంటల వరకు రైతులు వెళ్లాలి. ఎందుకనంటే మొదటి రెండు పంటలు వరి పండిస్తున్నారు. మూడో పంటగా అపరాలు పండించాలి. దీనికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోబోతున్నామని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇక్కడి రైతులు ఎంతో చైతన్యవంతులని రబీలో గోదావరిలో నీటి లభ్యత తగ్గి తక్కువ శాతంలో నీరు ఇచ్చినా రైతులు మాత్రం ఒకింత చైతన్యంతో ఉన్న నీటినే వాడుకోవడమే కాకుండా అరుదైన ఉత్పాదకత సాధించారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఏరువాక నా అదృష్టం

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏరువాకను ప్రారంభించడం తన అదృష్టంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వర్ణించారు. ఏరువాక మాట వినపడిన వెంటనే ఈ పవిత్ర కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లాలోనే ప్రారంభించాలనుకొన్నానని, ధాన్యాగారంగా పేరొందిన పశ్చిమగోదావరి జిల్లాలో ఏరువాక ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఇది తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీకృష్ణదేవరాయులు కాలంలోనే ఏరువాక ప్రారంభమైందని, ఖండాంతరాల్లోనూ దీనికొక చరిత్ర ఉందని అందుకనే ఏరువాక సంప్రదాయాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించడం ద్వారా రైతులకు ప్రభుత్వం ఎంత అండగా ఉంటుందో నేరుగా తెలుస్తుందన్నారు. నదుల అనుసంధానానికి ఇక్కడి నుంచే నాంది పలకడం నదీమతల్లికి వందనం- కర్షక లోకానికి శిరస్సు వంచి పాదాభివందనం.. రైతులకు చేతులెత్తి నమస్కారం' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

ఈ సారి కేవలం వ్యవసాయానికి సంబంధించిన అంశానికే తన ప్రసంగంలో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మరే అంశాల జోలికి వెళ్లలేదు. రైతులకు పూర్తిగా భరోసాగా ఉంటామనే సంకేతాన్ని మరోసారి బలంగా రైతులకు చేరేలా ప్రయత్నించారు. వరుణుడు ఎదురేగడం, జల్లులు పడుతుండగానే చేలోకి దిగి ఏరువాకకు శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

❖

పట్టుదలతో శ్రమిస్తే ఫలితాలు

నవనిర్మాణ, మహా సంకల్ప దీక్షల్లో ముఖ్యమంత్రి పిలుపు

చరిత్రలో ఒక మలుపులో ఉన్నాం, నిర్లక్ష్యం చేస్తే వెనక్కిపోతాం, పట్టుబట్టి ముందుకు వెళ్తే ఊహించని ఫలితాలు సాధిస్తాం - అని నవ నిర్మాణ దీక్ష, మహాసంకల్పం స్ఫూర్తిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

నవ నిర్మాణదీక్ష ఎందుకోసం? మహాసంకల్పం దేనికోసం? ఏ పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరిగింది? గత రెండేళ్ళలో ఏం సాధించాం? ఈ ఏడాది లక్ష్యాలు ఏమిటి? భవిష్యత్తులో అందరం ఏంచేయాలి? అనే అంశాలపై అధికార యంత్రాంగంలో, ప్రజాప్రతినిధుల్లో స్పష్టత కోసం నవ నిర్మాణదీక్ష నుంచి మహాసంకల్పం వరకూ పెద్దెత్తున సభలు, సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. వీటిని వేడుకలుగా కాకుండా రాష్ట్రాభివృద్ధిలో అందరి భాగస్వామ్యాన్ని తేటతెల్లం చేయడానికి జరిపారు. అధికార యంత్రాంగం అర్థం చేసుకోవడమే కాకుండా ప్రజల్లో కూడా స్పష్టమైన అవగాహన పెంచాలన్న భావన వ్యక్తమైంది.

విభజన వల్ల జరిగిన నష్టాన్ని కష్టంతో అధిగమిద్దామని, రాష్ట్రాన్ని విడదీసిన వాళ్లే విస్తుపోయేలా అభివృద్ధి సాధిద్దామని నవనిర్మాణ దీక్ష, మహాసంకల్పం సభల్లో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుస్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఆ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. జూన్ 3 వ తేదీ నుంచి 7 వ, తేదీ వరకు నవనిర్మాణ దీక్ష నుంచి మహాసంకల్పం వరకూ పెద్దెత్తున సభలు, ఊరేగింపు కార్యక్రమాలతోపాటు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించారు. జూన్ 3న 'అశాస్త్రీయ విభజన, రాష్ట్రంపై దాని ప్రభావం. విభజన తరువాత రాష్ట్రం ఎదుర్కొన్న ఇబ్బందులు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. జూన్ 4న 'ప్రతికూల పరిస్థితుల్లో సైతం ప్రజలు, ప్రభుత్వం సమష్టిగా సాధించిన విజయాలు' అనే అంశంపై సదస్సు జరిగింది. రాజధాని భూ సమీకరణ, పట్టిసీమ ద్వారా నదుల అనుసంధానం, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, సీఐఐ భాగస్వామ్య సదస్సు, ఫైబర్ గ్రిడ్, పారదర్శకంగా పెన్షన్లు, ప్రజాపంపిణీ, ఇంకా అనేక విజయాలపై సదస్సులో మాట్లాడారు. జూన్ 5న 'వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే దిశలో వ్యవసాయం, అనుబంధ రంగాలలో సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. 'జల వనరులే జాతి సంపద' అనే స్ఫూర్తితో ప్రాథమికరంగ మిషన్, పొలం పిలుస్తోంది, నీరు-చెట్టు, వాటర్‌గ్రిడ్ వంటి వినూత్న కార్యక్రమాల విజయాల గురించి చర్చించారు. అదేవిధంగా ప్రాధాన్య క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు, భూసార పరీక్షలు, పంటకుంటలు, అంతర్గత జలరవాణా, వ్యవసాయ అనుబంధ రంగాలైన హార్టీకల్చర్, ఫిషరీస్, యానిమల్ హజ్బెండరీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. జూన్ 6న 'పరిశ్రమలు, సేవారంగం, రెగ్యులేటరీ సెక్టారులో ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై సదస్సు జరిగింది. పరిశ్రమల రంగ మిషన్, మౌలిక సదుపాయాల మిషన్, సేవారంగ మిషన్ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. గ్యాస్ గ్రిడ్, రోడ్ గ్రిడ్, ఫైబర్ గ్రిడ్, విద్యుత్ గ్రిడ్ వంటి అంశాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని విశ్లేషించారు. అత్యధికమందికి ఉపాధి కల్పించే ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటక, ఆతిధ్య రంగాలపై దృష్టి పెట్టాలన్న నిర్ణయానికి వచ్చారు. జూన్ 7న 'గత రెండేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, విజయాలు, రానున్న కాలానికి ప్రణాళిక వ్యూహాలు' అనే అంశంపై సదస్సు జరిపి సామాజిక సాధికారత మిషన్, పరిజ్ఞాన నైపుణ్యాభివృద్ధి మిషన్, పట్టణాభివృద్ధి మిషన్‌ల గురించి చర్చించారు. అంతేగాకుండా, బడి పిలుస్తోంది, పేదరికంపై గెలుపు,



"రాష్ట్ర విభజనతో ఏపీ చాలా నష్టపోయినా.. ప్రస్తుతం అనేక కష్టనష్టాలు అనుభవిస్తున్నా... రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించేవరకు, ప్రజల కళ్లల్లో ఆనందం చూసేవరకు నేను విశ్రమించబోను. సంక్షేమంపై ప్రజల్లో 80% సంతృప్తి, సంతోషం కనిపించాలనే లక్ష్యంతో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పనిచేయాలి"

స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్థానిక సంస్థల బలోపేతం వంటి కార్యక్రమాల పురోగతితో పాటు విద్య, వైద్యరంగాలలో మనం తీసుకొచ్చిన ప్రగతి గురించి సవివరంగా చర్చించారు. ఈ సదస్సులలో పెద్దెత్తున ప్రజలు పాల్గొని రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, ప్రస్తుతమున్న సవాళ్లు, మనకున్న వనరులపై వివరంగా చర్చించి కార్య ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు.

తలసరి ఆదాయంలో పొరుగు రాష్ట్రాలకన్నా వెనుకబడి ఉన్నాం. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1,03,000 తలసరి ఆదాయం ఉంటే, తెలంగాణలో రూ.1,38,000, కర్ణాటకలో రూ.1,40,000 తలసరి ఆదాయం ఉంది. వాటితో సమాన స్థాయికి చేరే దాకా ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. అప్పటి వరకూ ఎవరూ విశ్రమించరాదన్న సందేశంతో 'నవ నిర్మాణ దీక్షాదినం' నుంచి 'మహా సంకల్పం' వరకు వారం రోజులు పలు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. వివిధ రంగాలలో నిష్ణాతులచే ప్రసంగాలు ఇప్పించారు. వినూత్న ఆలోచనలకు, ఆవిష్కరణలకు నాందిపలికేలా చర్చలు జరిపారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరిచేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహా సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు.

విభజన అసమానంగా జరిగింది. ఆదాయం 47%, జనాభా 58% రావడంతో మొదటి రెండేళ్లు ఆర్థికంగా నవ్యాంధ్ర రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కొంది. తొలి ఏడాదిలో రూ.16 వేల కోట్ల రెవిన్యూలోటు వస్తే కేంద్రం రూ. 2,300 కోట్లు మాత్రమే ఇచ్చింది. 9, 10 షెడ్యూల్‌లోని ఉమ్మడి సంస్థలు, కంపెనీల విభజన రెండేళ్లు గడిచినా పూర్తి కాలేదు. దీంతో పొరుగు రాష్ట్రంతో సమస్యలు తలెత్తుతున్నాయి. త్వరితగతిన దీనిని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. 2019-20 నాటికి ఈశాన్య రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్‌కే ఆర్థికలోటు ఎక్కువగా ఉంటుందని 14వ ఆర్థికసంఘం పేర్కొంది. తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో నగరీకరణ తక్కువగా ఉన్నందువల్ల ఆదాయంలో వెనుకంజలో ఉన్నాం. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఆదాయం 3% పెరిగింది. జాతీయ స్థాయికన్నా వృద్ధిలో 3% ముందంజలో ఉన్నాం. మరింతగా రాష్ట్రం నిలదొక్కుకోవాలంటే ఇదే స్ఫూర్తితో రాబోయే మూడేళ్లు పనిచేయాలి. అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలం' అని చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది కూడా జూన్ 2, 8 తారీఖుల్లో నవనిర్మాణదీక్ష, మహాసంకల్పాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించింది.

మొదట నవ నిర్మాణ దీక్షలో పాల్గొని అందరికీ స్ఫూర్తినిచ్చిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, అన్నివర్గాల ప్రజలకు సీయం ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తిని కడదాకా కొనసాగించాలని, రాబోయేకాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో, ప్రపంచంలో సమున్నతంగా నిలపాలని చంద్రబాబు మార్గదర్శనం చేశారు.

'రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించేవరకు విశ్రమించను'

"హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది తెదేపా ప్రభుత్వమే. తాను పాలించిన తొమ్మిదేళ్లలో హైదరాబాద్‌ను నాలెడ్జ్ సిటీ, ఐటీ హబ్‌గా మార్చాను. హైదరాబాద్‌ను సొంత రాజధానిగా భావించి అభివృద్ధి చేశాను. విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. దీనికి రగిలిపోయిన ప్రజానీకం మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఇక ఎప్పటికీ కోలుకోదు. రాష్ట్ర విభజనతో ఏపీ చాలా నష్టపోయినా.. ప్రస్తుతం అనేక కష్టనష్టాలు అనుభవిస్తున్నా... రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించేవరకు, ప్రజల కళ్లల్లో ఆనందం చూసేవరకు నేను విశ్రమించబోను. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన ఈ రెండేళ్ల కాలంలో అనేక ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. వాటినన్నింటినీ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంది. అమరావతి కోసం నేను ఇచ్చిన పిలుపు మేరకు రైతులు ఏకంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. రాష్ట్రంలో వ్యవసాయ, విద్యుత్ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో విద్యుత్ కొరతను చాలావరకు అధిగమించాం. రాబోయే రోజుల్లో 100 శాతం గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విభజనతో నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన బిల్లులో ఇచ్చిన హామీలన్నింటినీ కేంద్రం నెరవేర్చాలి. దీనిపై ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాం. దానికి తగిన నిధులను ఎప్పటికప్పుడు కేంద్రం విడుదల చేయాలి. రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, విద్యాసంస్థలు అన్నింటినీ వీలైనంత త్వరగా నెలకొల్పాలి. కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలి" అని కడపలో ఘనంగా నిర్వహించిన మహా సంకల్ప సభలో ఉద్వేగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాట్లాడారు.

80% సంతృప్తి, సంతోషమే లక్ష్యం

రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అభినందిస్తున్నారు. సంక్షేమంపై ప్రజల్లో 80% సంతృప్తి, సంతోషం ప్రజల్లో కనిపించాలనే లక్ష్యంతో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటికో ఇంకుడుగుంత, పొలానికో పంటకుంట, ఊరికో వనం...కార్యక్రమాలను విజయవంతం చేయాలని చంద్రబాబు కోరారు.

మరింత చర్చ జరగాలి

'2014 జూన్ 4న మన పరిస్థితి ఏమిటి? ఇప్పుడు ఎక్కడ ఉన్నాం? రెండేళ్లలో ఎంత సాధించాం? ఇంకా సాధించాల్సింది ఎంత ఉంది? ఇత్యాది అంశాలపై సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు చర్చించాలి, భవిష్యత్తు దిశానిర్దేశం చేసుకోవాలి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకు సాగాలి' అని చంద్రబాబు సూచించారు. ప్రతిరంగంలో నాయకత్వం ప్రతిభావంతంగా ఉండాలి, నాయకత్వం బాగుంటే ప్రజా సంబంధాలు బాగుంటాయి, ఫలితాలు కూడా బాగా వస్తాయి. అన్నిరంగాలలో కష్టపడి మంచి ఫలితాలు సాధిస్తే మనరాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా ఉంటుందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు యథాశక్తి తోడ్పాటును అందించాలన్నారు.

నవ్యాంధ్రలో పాలనతో నవోదయం

రాజధానికి తరలివచ్చిన ప్రభుత్వ కార్యాలయాలు

నవ్యాంధ్ర ప్రజలకు రాష్ట్ర విభజన జరిగిన 2014 జూన్ 2 దుర్దినంగా భావిస్తుంటే... 2016 జూన్ 27 రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని శుభదినం. స్వరాష్ట్రం నుంచి పాలనకు ప్రభుత్వ యంత్రాగమంతా హైదారాబాద్ నుంచి తరలి రావడానికి నిర్ధేశించుకున్న తేదీ. రాష్ట్ర విభజన నాటి నుంచి ఎదురు చూస్తున్న ఆ క్షణం రానే వచ్చింది. ఏళ్ల తరబడి స్వంత గడ్డ అని భావించి అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేసిన హైదరాబాద్‌ను వీడి రావాల్సిన సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్విగ్న భరితులయ్యారు. దశాబ్దాలుగా హైదరాబాద్‌తో బంధం పెనవేసుకుపోయిందని, సొంత ఆస్తులు సమకూర్చుకున్నామని, ఇప్పుడు జ్ఞాపకాలన్నీ మూటగట్టుకుని వెళ్లాల్సి వస్తోందని కంటతడి పెట్టారు. జూన్ మాసమంతా ఆయా కార్యాలయాల్లోని దస్త్రాలు, కంప్యూటర్లు... ఇతర సకల సామగ్రి సర్దుకుని, హైదరాబాద్ కార్యాలయంతో దశాబ్దాలుగా పెనవేసుకున్న బంధాన్ని వదులుకుని ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతికి తరలి రావడంతో ప్రభుత్వ కార్యాలయాలతో కొత్త సందడి మొదలయింది.


దశాబ్దాల అనుబంధమున్న హైదరాబాద్‌కి వీడ్కోలు

కార్యాలయాల తరలింపులో కొన్ని సందేహాలను, అనుమానాలను వ్యక్తం చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించింది. విభజన తరువాత ఎన్నో సమస్యలు ఉన్నా సీఎం ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ మంజూరు చేసిన ప్రభుత్వం, రాజధాని ప్రాంతానికి తరలి వచ్చిన ఉద్యోగులకు 30 శాతం ఇంటి అద్దె అదనంగా చెల్లించడానికి సిద్ధపడింది. ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. వారానికి అయిదు రోజుల పనిదినాలను ప్రకటించింది. ఒక ఇల్లు కట్టుకుంటేనే అనేక సమస్యలు వస్తుంటాయని, అలాగే కొత్త రాజధానికి వచ్చే సమయంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయని, వాటిని కాలక్రమంలో సరి చేసుకోవలసి ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులను అనునయించారు. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల తరలింపు లక్ష్యానికి తగినట్టుగా అంతా రావలసిందేనని తేల్చిచెప్పారు.

ప్రభుత్వ కార్యాలయాల తరలింపు షురూ

జూన్ 27కల్లా ఉద్యోగులంతా అమరావతికి తరలిరావాలని ప్రభుత్వం నిర్ధేశించిన క్రమంలో ఇప్పటి వరకూ హైదరాబాద్ నుంచి 80 శాతం విభాగాధిపతుల కార్యాలయాలను తరలించారు. ప్రథమంగా మార్కెటింగ్ శాఖ గుంటూరులో తమ విధులను సైతం ప్రారంభించి రికార్డు నెలకొల్పారు. వ్యవసాయశాఖ, సహకార శాఖ, గృహకల్ప, సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయాలు కూడా విజయవాడ, గుంటూరుల్లో నెలకొల్పారు. 'హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న కార్యాలయం కంటే గుంటూరు బాగుంది. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడ్డాం..దాని కంటే గుంటూరులోని కార్యాలయం ఎన్నో రెట్లు బాగుంది. భవనం విశాలంగా ఉంది. హైదరాబాద్‌ను వదిలి ఇక్కడికి రావడం బాధ అనిపించడంలేదు. పుట్టింటికి వచ్చినట్లు ఉంది. రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. మేం ముందుగానే వచ్చాం..' అని హైదరాబాద్ నుంచి గుంటూరుకు వచ్చిన మార్కెటింగ్ శాఖ అధికారులు, ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

పెనమలూరు చేపల చెరువు సెంటర్ ప్రాంగణంలో రాష్ట్ర మత్స్యశాఖ కమిషనరేట్‌ను ప్రారంభించారు. ఇక్కడే ఎన్టీఆర్ అడ్వాన్స్‌డ్ ఫిషరీస్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్‌ను త్వరలో నిర్మించనున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆప్కోశాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించారు.. మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన 300 మంది ఉద్యోగులు నవ్యాంధ్ర రాజధాని ప్రాంతానికి తరలివచ్చారు అమరావతి రోడ్డులోని ప్రియా గార్డెన్స్ భవనాన్ని ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం కోసం అద్దెకు తీసుకుంది. ఏపీ ఎక్సైజ్ శాఖ లీగల్ విభాగాన్ని మినహా మొత్తం కార్యాలయాన్ని బెజవాడ శివారులోని ప్రసాదంపాడుకు తరలించారు. గృహకల్పలోని కోఆపరేటివ్ కార్యాలయాన్ని బెజవాడకు తరలించారు. కార్మికశాఖను బెజవాడలోని సీతారాంపురానికి తరలించారు. చేనేత జౌళిశాఖను మంగళగిరి బాట పట్టించారు. పోలీసుశాఖ బెజవాడలోని కోర్టు, పోలీసు కమిషనర్ కార్యాలయాల మధ్యలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్‌లో ఏడాది క్రితమే డీజీపీ క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తాము ఇప్పటికే బెజవాడలో ఉన్నామని... భవనాలు నిర్మించి ఇస్తే మొత్తం తరలుతామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఉద్యానవన శాఖ రాష్ట్ర కార్యాలయం గుంటూరు చుట్టుగుంట సెంటర్లోని కొత్త కార్యాలయాన్ని మార్చారు. బుద్ధభవన్‌లో ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్



స్వరాష్ట్రానికి వెళ్తున్న సమధికోత్సాహం

డైరెక్టర్ జనరల్ కార్యాలయ సిబ్బంది కూడా అమరావతికి తరలివచ్చారు. సెర్ప్ కార్యాలయాన్ని కొత్తరాజధానికి తరలించారు. హైదరాబాద్‌లోని సచివాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బూర్గుల రామకృష్ణారావు భవనలో ఉన్న పలు శాఖల కార్యాలయాలు కూడా నవ్యాంధ్ర రాజధానికి తరలించారు. విజయవాడలో నఖల్‌రోడ్డులో ఉన్న చరితశ్రీ అపార్టుమెంట్‌లోని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ కమిషనరేట్‌లో విధులు ఆరంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా, రాజధాని ప్రాంతానికి తరలి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వారంలో ఐదు రోజులే పనిదినాలుగా నిర్ణయిస్తూ ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ఎన్.సాంబశివరావు సర్క్యులర్ జారీ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడ తరలివచ్చిన ఆర్టీసీ కార్పొరేట్ ఆఫీసు ఉద్యోగులందరికీ దీన్ని తక్షణం అమల్లోకి తీసుకు వచ్చారు. ఈ నూతన పని విధానం సరిగ్గా ఏడాది కాలంపాటు ఉంటుంది.

తాత్కాలిక సచివాలయ భవన నిర్మాణాలు

ముఖ్యమంత్రి కార్యాలయంతో సహా హెచ్వోడీలు, ఇతర ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న ఐదుభవనాల్లో సివిల్‌వర్కు పూర్తయ్యాయి తాత్కాలిక సచివాలయ భవన నిర్మాణాల్లో తొలుత ఓ మూడు బ్లాకులు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన బ్లాకులు కాస్త ఆలస్యంగా పూ-ర్తవ్వనున్నాయి. షాపూర్ జీ పల్లోంజీ సంస్థ నిర్మిస్తున్న మొదటి, రెండవ బ్లాకలలో పనులు శరవేగంగా పూర్తి చేశాయి. ఎల్అండ్‌టి సంస్థ నిర్మిస్తున్న 3, 4, 5, 6 బ్లాకుల్లో ఐదోది త్వరితగతిన పూర్తి చేయనున్నారు. అసెంబ్లీకి కేటాయించిన ఆరో భవనం నిర్మాణం మరింత ఆలస్యం కానుంది.. సచివాలయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు తాడికొండ, తాడేపల్లి సబ్‌స్టేషన్ల నుంచి ప్రత్యేక లైను వేశారు. అలాగే సచివాలయానికి తుళ్లూరు ఎత్తిపోతల పథకం నుంచి వైపు లైను ద్వారా తాగు, వాడకపు నీరు అందించే పైపు లైను నిర్మాణం పూర్తయింది.

విజయవాడ-సికింద్రాబాద్ కొత్త రైలు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ తీసుకొచ్చిన విజయవాడ-సికింద్రాబాద్ కొత్త రైలు(12795) సోమవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లో నివాసముంటూ అమరావతిలో పనిచేసే ఉద్యోగులను ఉద్దేశించి, వారి కార్యాలయాల పనివేళలకు అనుగుణంగా ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రవేశపెట్టింది. ఆదివారం మినహా పని రోజుల్లో ఈ రైలు ప్రయాణిస్తుంది. హైదరాబాద్‌లో ఉదయం, విజయవాడలో సాయంత్రం బయలుదేరే విధంగా సమయాలను నిర్దేశిస్తూ నూతన రైలును ప్రారంభించింది.

మహిళా ఉద్యోగులకు ఆరునెలల ఉచిత వసతి

రాజధాని అమరావతికి తరలివెళ్లే మహిళా ఉద్యోగుల్లో అవసరమైనవారికి.. ఆరు నెలలపాటు ఉచితంగా హాస్టల్ వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హాస్టల్ వసతి కోరుకునే మహిళా అధికారులు, సిబ్బంది సంఖ్యపై స్పష్టత వస్తే వసతి నిర్వహణపై తుదినిర్ణయం తీసుకుంటారు. ఇందుకోసం ఉద్యోగుల నుంచి ఆప్షన్స్ తీసుకోనున్నారు. అంటే హాస్టల్ వసతి కావాలనుకునేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రాజధానికి సింగిల్‌గా (ఒక్కరు) తరలివచ్చే పురుష ఉద్యోగులకూ.. కొన్ని ఎంపిక చేసిన అపార్ట్‌మెంట్స్‌ను చూపించడం ద్వారా సహకరించాలని ప్రభుత్వం భావిస్తోంది.

రహదారుల విస్తరణ పూర్తి

వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయానికి చేరుకునేందుకు రహదారులన్నీ అత్యంత అనుకూలంగా ఉన్నాయి. నవ్యాంధ్ర రాజధాని ప్రాంతంలో మొట్టమొదటి కట్టడానికి సమీప పట్టణాల నుంచి కనెక్టివిటీని పెంచే దిశగా సీఆర్డీఏతో పాటు, రహదారులు భవనాల శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. కేవలం 30 నిముషాల వ్యవధిలో సచివాలయానికి చేరుకోవచ్చు. ఏపీ రాజధాని అమరావతిలో ఉద్యోగులు తాత్కాలిక సచివాలయానికి చేరుకోవడానికి నలు దిక్కుల నుంచి రహదారుల నిర్మాణాలను అధికార యంత్రాంగం చేపట్టింది. వెలగపూడి వద్ద ఉన్న తాత్కాలిక సచివాలయానికి చేరుకోవడానికి ప్రస్తుతం మూడు వైపుల నుంచి రహదారుల నిర్మాణం పూర్తవడంతో పాటు అవసరాల మేరకు ఆయా రహదారులను విస్తరించారు. ఈ రహదారుల్లో విజయవాడ నుంచి ఉండవల్లి మీదుగా, మంగళగిరి నుంచి, మరో వైపు నెక్కల్లు, ఐనవోలు గ్రామాల వైపు నుంచి సచివాలయానికి చేరుకోవడానికి ప్రస్తుతం ఉన్న మార్గాలను విస్తరించారు. తుళ్లూరుకు ఆవతలి వైపు ఉన్న గ్రామాల నుంచి సచివాలయానికి చేరుకోవడానికి ఉన్న రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. .ముందుగానే పూర్తైన ఉండవల్లి కరకట్ట మీదుగా నిర్మించిన రహదారి వీటికి అదనంగా ఉంటోంది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయానికి రాచబాటలు పడుతున్నాయి. సుమారు 40 అడుగుల వెడల్పున రెండు రోడ్ల నిర్మాణం చేపట్టారు.

అమరావతిలో 'అన్న క్యాంటీన్'

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం 'అన్న క్యాంటీన్'ను ప్రారంభించింది. తాత్కాలిక సచివాలయం ఉన్న వెలగపూడిలో తొలుత ఈ క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఉదయం రూ. 1కి అల్పాహారంగా ఇడ్లీ సాంబార్, మధ్యాహ్నం రూ. 5లకే పొంగల్, పులిహోర, సాంబార్ అన్నం, పెరుగు అన్నం అందించే ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను 'అక్షయపాత్ర' సంస్థకు అప్పగించారు.

రెండంకెల వృద్ధి - రెండింతల అభివృద్ధి

విభజన వల్ల ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలు, ప్రభుత్వం కలిసికట్టుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాధించిన ప్రగతి.

- ఏడాదిలోనే పట్టిసీమ పూర్తి, గోదావరి-కృష్ణా అనుసంధానం.
- గోదావరి నీటితో కృష్ణా డెల్టాలో 8.5 లక్షల ఎకరాల్లో పంట పరిరక్షణ.
- రాయలసీమలోని కరువు ప్రాంతాలకు కృష్ణా మిగులు జలాల తరలింపు.
- రూ,24 వేల కోట్ల రైతు ఋణ ఉపశమనంతో చరిత్ర.
- డ్వాక్రా మహిళకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున రూ. 10 వేల కోట్ల సాయం, వడ్డీ మాఫీ
- రాజధానికి 34 వేల ఎకరాల భూ సమీకరణ ఒక రికార్డ్.
- 22.5 మిలియన్ మెగావాట్ల విద్యుత్ లోటు నుంచి నిరంతర విద్యుత్ సరఫరా.
- సంస్కరణలతో విద్యుత్ రంగానికి 6 కేంద్ర అవార్డులు.
- వృద్ధులు, వితంతువులకు రూ. 200 నుంచి రూ. 1000కు ఐదు రెట్లు ఫించనుల పెంపు.
- వికలాంగులకు రూ. 500 నుంచి రూ. 1,500ల వరకు మూడు రెట్లు ఫించను పెంపు.
- నెలనెలా 42,60,457 మందికి ఫించన్ల పంపిణీ.
- బీసీలకు సబ్ ప్లాన్ కింద రూ. 8,832 కోట్లు కేటాయింపు.
- రెండేళ్లలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.9,081.43 కోట్లు ఖర్చు.
- 63 శాతం అధికంగా ఈ సారి బడ్జెట్లో ఎస్టీ సబ్ ప్లాన్ కు రూ.3,100 కోట్లు.
- ఆర్ధికంగా వెనుకబడిన కాపులకు, బ్రాహ్మణులకు కార్పొరేషన్లు ఏర్పాటు. ఏడాదికి వెయ్యి కోట్లు కాపులకు, అలాగే బ్రాహ్మణులకు రూ.65కోట్లు కేటాయింపు.
- ఉపాధి హామీ పథకం అమలులో దేశంలో ప్రథమ స్థానం.
- ఉపాధి హామీ,ఇతర శాఖల నిధులను కూర్చి ఫామ్ పాండ్స్,సీసీ రోడ్లు, అంగణవాడీ భవనాల నిర్మాణం.
- కోటిన్నర మంది కార్మికులకు రూ. 5 లక్షల బీమా సదుపాయం.
- ప్రభుత్వ ఉద్యోగులకు 43 శాతం ఫిట్ మెంట్,పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళకు పెంపు.
- ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైరైన ప్రభుత్వ ఉద్యోగులకు,జర్నలిస్టులకు హెల్త్ కార్డులు.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య పరీక్షలు.
- పల్లెలకు చంద్రన్న సంచార చికిత్సతో వైద్య సేవలు.
- గర్భిణీలు,బాలింతల కోసం తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్.
- 'ఎన్టీఆర్ వైద్య సేవ ' కింద 2015-16 లో 4,49,279 మందికి చికిత్స.
- ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణ.
- హూద్ హూద్ తో ఛిద్రమైన విశాఖను వారంలోనే పునర్నిర్మాణం.
- పంటకుంటలు,రెయిన్ గన్స్,ఫిజో మీటర్లతో కరువు రహిత రాష్ట్రం దిశగా తొలి అడుగు.
- ఫైబర్ గ్రిడ్ తో రూ.149 కే ఇంటింటికి త్వరలో ఇంటర్నెట్,కేబుల్, టెలిఫోన్.
- దేశ వృద్ధిరేటు(7.6శాతం) కన్నా రాష్ట్ర వృద్ధి రేటు(10.99 శాతం) అధికం.
- విభజన సమయంలో 47.2 శాతంగా వున్న ఆదాయాన్ని రెండేళ్లలో 51.6 శాతానికి తీసుకురాగలిగాం.
- పథకాల అమలులో పంచాయితీ రాజ్ శాఖకు జాతీయ ఉత్తమ అవార్డు.
- ప్రతిష్టాత్మక ఎయిమ్స్ కు మంగళగిరిలో శంకుస్థాపన.
- ఆర్డినెన్స్ తో పోలవరం ముంపు మండలాల విలీనం.
- ఈ-పోస్ విధానంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు ముగింపు.
- బయోమెట్రిక్‌తో విద్య వ్యవస్థలో అనూహ్య మార్పు.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో రెండో స్థానం.
- విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలో మూడో స్థానం.
- సీఐఐ సదస్సులో రూ. 4.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు.
- 10వేల ఉపాధ్యాయ ఖాళీలు, గిరిజన, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.
- త్వరలో 10వేల ప్రభుత్వ ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్.
- ఉచిత ఇసుక విధానంతో గృహ నిర్మాణ రంగానికి ఊతం.

నవ్యాంధ్ర నిర్మాణానికి కృషి చేద్దాం
స్వర్ణాంధ్రప్రదేశ్ రూపొందిద్దాం.

మహా సంకల్పం - 2016



- మన రాష్ట్ర సర్వతోముఖ వికాస సాధనకు,13 జిల్లాల సమగ్ర అభివృద్ధికి నేను మహా సంకల్పం చేస్తున్నాను.
- ఈ ఏడాది 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలనే ప్రభుత్వ ధ్యేయానికి సహకరించి,ప్రస్తుత తలసరి ఆదాయం లక్షా 3 వేల రూపాయల నుంచి లక్షా 25 వేల రూపాయలు సాధించేందుకు నా వంతు కృషి చేస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- ప్రపంచానికే తలమానికంగా వుండేలా మన రాజధాని నగరం అమరావతిని నిర్మించుకోవాలని మహా సంకల్పం చేస్తున్నాను.
- రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును నిర్మించుకొని వృధాగా సముద్రంలోకి పోయే గోదావరి నీటిని బీడు భూముల్లోకి మళ్లించుకుంటానని మహా సంకల్పం చేస్తున్నాను.
- 10 లక్షల పంట సంజీవని పంటకుంటలను నిర్మించుకొని రాయలసీమను, ఉత్తరాంధ్రను ఉద్యానపంటల కేంద్రాలుగా మార్చుకుంటానని మహా సంకల్పం చేస్తున్నాను.
- వ్యవసాయ కుటుంబాల ఆదాయం పెంచడానికి అనుబంధ రంగాలైన మత్స్య, పాడి, కోళ్ళు, రొయ్యల పరిశ్రమ అభివృద్ధికి పాటు పడతానని, పండ్ల తోటల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టి, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కరువును తరిమికొట్టి పేదరికంపై గెలుపు సాధిస్తానని నేను మహా సంకల్పం చేస్తున్నాను.
- ఏడాదిలో నా వంతుగా కనీసం 10 మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేసి వారికి డిజిటల్, ఫిజికల్ లిటరసీలను కల్పించడానికి కృషి చేస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- మన యువతీ, యువకుల నైపుణ్యాలను పెంచి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడానికి, అపార సంపదను సృష్టించడానికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- గాఢాంధకారంలో వున్న మారుమూల ప్రాంతాలలోని గృహాలలో సైతం వెలుగులు నింపుతూ రాష్ట్రమంతటా 100 శాతం విద్యుత్ సౌకర్యం కల్పించడం గర్వకారణంగా భావిస్తూ,ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల వ్యవసాయ పంపుసెట్ల స్థానంలో విద్యుతును ఆదాచేసే మేలైన పంపుసెట్లను అమర్చుకునే క్రమంలో సహకరిస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- 30 లక్షల గ్యాస్ కనెక్షన్లతో మన ఆడపడుచులకు పొగచూరు బాధలేని వంటిళ్ల సాధనకు కృషి చేస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- డ్వాక్రా మహిళలకు, పేద కుటుంబాలకు చేయూతనిచ్చి వారికి నెలకు 10 వేల రూపాయలు తక్కువ కాకుండా ఆదాయాన్ని సమకూర్చేందుకు దోహద పడతానని మహా సంకల్పం చేస్తున్నాను.
- రాష్ట్రంలో 5 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టి,స్మార్ట్ గ్రామాలు,స్మార్ట్ వార్డుల రూపకల్పనకు దోహదపడతానని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ ఉద్యమానికి సహకరిస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.
- ప్రతి ఒక్కరం 10 మొక్కలు నాటి మొత్తం 50 కోట్ల మొక్కలతో పర్యావరణ హితమైన హరితాంధ్రప్రదేశ్ కోసం శ్రమిస్తానని నేను మహా సంకల్పం చేస్తున్నాను.
- తెలుగు భాష, సంస్కృతిని కాపాడుకుంటూ, కూచిపూడి వంటి వారసత్వ కళా రూపాల ఔన్నత్యాన్ని నిలబెడతానని మహా సంకల్పం చేస్తున్నాను.
- సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉత్తమ విధానాలు అమలు చేస్తూ, పారదర్శకమైన పాలనకు దోహదపడుతూ, అవినీతి రహిత సమాజాన్ని సాధించేందుకు త్రికరణశుద్ధిగా శ్రమిస్తానని నేను మహా సంకల్పం చేస్తున్నాను.
- పేదరికం, నిరక్ష్యరాస్యత, అనారోగ్యం, అశుభ్రతలపై రాజీలేని పోరాటం చేస్తానని మహా సంకల్పం చేస్తున్నాను.

మరో సారి

మనకు జరిగిన అన్యాయం గురించి...



నవ నిర్మాణ దీక్ష మళ్లీ పూనుతున్నాం. అశాస్త్రీయ విభజన జరిగిన రెండో ఏడున మళ్లీ మనకు, మన రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని మరొక్కసారి తలచుకుందాం. ఆ కసిలోంచి, కష్టపడదాం.

అశాస్త్రీయ విభజన ప్రభావం-విభజన తరువాత రాష్ట్ర ఇబ్బందులు

కలలో ఊహించని విభజన ఇది. ఇంత దుర్మార్గానికి ఒడి కడతారని,స్వార్ధ రాజకీయానికి,కుట్రలు,కుతంత్రాలకు రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేస్తారనుకోలేదు. విభజనతో ఆంధ్రప్రదేశ్ అడుగడుగునా దగా పడింది. అరవై ఏళ్ల మన శ్రమ బూడిదపాలైంది. రాజధాని లేకుండా కట్టుబట్టలతో వెళ్లగొట్టి అప్పుల భారం మోపారు. భాగ్యనగరాన్ని కోల్పోయి అభాగ్యులమయ్యాం.

- రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి, అన్యాయంగా, అశాస్త్రీయంగా ఆస్తులు-అప్పులు పంపకం చేశారు.
- విభజన బిల్లులోని ఎన్నో లోపాలు రాష్ట్రానికి శాపంగా మారాయి.
- అప్పుల భారంతో వడ్డీ చెల్లింపులకే రూ.9000 కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తోంది.
- విభజన నాటికి ఆంధ్రప్రదేశ్ జనాభా 58 శాతం వుంటే,ఆదాయం 48 శాతం మాత్రమే వుంది. తెలంగాణ జనాభా 42శాతం ఆదాయం మాత్రం 53 శాతం వుంది.
- విభజన అనంతరం తలసరి ఆదాయం ఏపీకి రూ.1,03,000 వుంటే తెలంగాణకు రూ.1,38,000 వుంది. కర్నాటకలో రూ.1,40,000 వుంది.
- పొరుగు రాష్ట్రాలతో సమ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందేలా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే.
- ఆర్థిక లోటు వున్నా రాష్ట్రానికి రుణం విషయంలో మినహాయింపు లేదు.
- తొలి ఏడాదిలోనే రూ. 16,200 కోట్ల రెవెన్యూ లోటు వచ్చింది. కాగ్ కూడా దాన్ని నిర్ధారించింది. కేంద్రం మాత్రం కేవలం రూ.2,303 కోట్లు లోటు భర్తీకి ఇచ్చింది..
- రాజధాని నిర్మాణానికి గత ఏడాది రూ. 20,953 కోట్లు సహాయం అడిగితే రూ.1,050 కోట్లు మాత్రమే కేంద్రం మంజూరు చేసింది.
- పోలవరం ప్రాజెక్టుకు ఏటా కనీసం రూ. 5 వేల కోట్లు ఇవ్వాలని అడిగితే కేంద్రం రూ. 845 కోట్లతో సరిపెట్టింది.
- రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం 12 కేంద్ర వైద్య, వైజ్ఞానిక సంస్థలు రావాల్సి వుంటే ఇప్పటివరకు తొమ్మిదే వచ్చాయి.
- రాష్ట్రం భూ కేటాయింపులు జరిపినా కేంద్రం నుంచి విద్యా,వైజ్ఞానిక సంస్థల నిర్మాణానికి నిధులు రాలేదు.
- 9,10 షెడ్యూల్ లో చేర్చిన ఉమ్మడి సంస్థలు, కంపెనీల విభజన ఇంకా పరిష్కారం కాలేదు.
- తెలంగాణతో జల వివాదాలు తలెత్తుతున్నాయి. శ్రీశైలం బ్యాక్ వాటర్ ను అడ్డదారిలో తరలించేందుకు కుట్రలు చేస్తోంది.
- న్యాయంగా రాష్ట్రానికి రావాల్సిన నీటిని అక్రమ ప్రాజెక్టులతో అడ్డుకోవాలని ఎగువ రాష్ట్రం చూస్తుంది.
- తాగునీటికి సైతం కృష్ణా బోర్డు జోక్యం చేసుకోవాల్సి వుంది.
- 14వ ఫైనాన్స్ కమిషన్ 2019-20 నాటికి ఈశాన్య రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ లోటు బడ్జెట్ వుంటుందని చెప్పింది.
- ఆంధ్రప్రదేశ్ పట్టణ జనాభా 29 శాతం వుంటే,తెలంగాణలో అది 39 శాతంగా వుంది.
- తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ లో నగరీకరణ తక్కువగా వుండటంతో గ్రామాల నుంచి వచ్చే అత్యల్ప ఆదాయమే గత్యంతరం అవుతోంది.
- ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి రెండేళ్లు అవుతున్నా ఆ గాయాలు మానిపోలేదు.

కడప ప్రగతికి కంకణం



హార్టికల్చర్‌హబ్‌గా మార్చి ప్రపంచపటంలో కడప జిల్లాకు ఒక ప్రత్యేకస్థానం కల్పించడానికి, పారిశ్రామికాఅభివృద్ధికి రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతోధికంగా కృషి చేస్తున్నారు. ఆ జిల్లాలో 13 సార్లు పర్యటించిన చంద్రబాబు పలు బృహత్తర ప్రణాళికల అమలుకు ఆమోదముద్ర వేసి, కడప జిల్లాపై ఆయనకున్న మక్కువను చెప్పకనే చెప్పారు.

కడప జిల్లాలో రెండేళ్ల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 13 సార్లు పర్యటించారు. వచ్చినప్పుడల్లా ఇచ్చిన వరాలలో చాలామటుకు అమలయ్యాయి. మరికొన్ని అమలు దశలో వున్నాయి. కడప జిల్లా సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రద్ధ వహిస్తున్నారనడానికి అనేక ఉదాహరణలున్నాయి. నియోజకవర్గాల వారీగా నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు పరిశ్రమల ఏర్పాటుతో కడప గతిని మార్చడానికి, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఆయన నడుం బిగించారు. జిల్లాను పర్యాటక చిత్రపటంలో, హార్టికల్చర్‌హబ్‌గానూ అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేవిధంగా అభివృద్ధి చేయనున్నారు. రైల్వేకోడూరులో మెగా ఫుడ్‌పార్కు ఏర్పాటుకు స్థలాన్ని ఇటీవలే కేటాయించారు. పండ్ల తోటల రైతులకు ఎకరాకు రూ. 10వేల రుణ ఉపశమన పత్రాలను కడపలోనే అందజేయడం విశేషం.

కడప చెడ్డపేరును తొలగిస్తా

"మహాసంకల్పసభను వెంకటేశ్వరుని దేవుని గడప అయిన కడపలో నిర్వహించడం ఆనందంగా ఉంది. కడప ప్రగతికి కంకణం కట్టుకున్నాను. క అంటే కాకి కాదని, కడప అనే విధంగా అభివృద్ధి చేస్తానని సీఎం చంద్రబాబు మహాసంకల్పం పూనిన సందర్భంగా స్పష్టం చేశారు. కడప జిల్లాకు ఉన్న చెడ్డపేరును తొలగించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. కడపలో స్టీల్‌ప్లాంటు చేయాలని విభజన చట్టంలో ఉందని, కేంద్రం మంజూరు చేసే వరకు వదిలిపెట్టబోమన్నారు. జిల్లాను పరిశ్రమల ప్రాంతంగా తీర్చిదిద్దుతా. ఒంటిమిట్ట, గండికోటలను పర్యాటక ప్రాంతాలుగా రూపొందిస్తాం. రిమ్స్‌ను మరింత అభివృద్ధి చేస్తాం.. ఇప్పటివరకు భూమిపైనే జలాశయాలు ఏర్పాటయ్యే పరిస్థితి ఉండేది.. ఇప్పుడు కడప వంటి కరవు జిల్లాలో భూగర్భాన్నే జలాశయంగా మార్చుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందని" చంద్రబాబు పేర్కొన్నారు.

దేశంలోనే మహాక్షేత్రంగా ఒంటిమిట్ట

ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దేశంలోనే ఒక మహాక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఆలయం అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి, ఆలయం రూపురేఖలు మారుస్తున్నారు. కోదండరామునికి ఆయన పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు రెండు సార్లు సమర్పించారు. టీటీడీ వందకోట్లతో ఒంటిమిట్ట అభివృద్ధికి ప్రణాళిక రూపొందించింది. ఒంటిమిట్ట చెరువుకు నీరందించే శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని ఇటీవలే ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కోదండరామ కాలనీని కూడా ప్రారంభించారు. పర్యాటకంగా గండికోట అనువైన ప్రదేశం. కడప దర్గాను మరింత అభివృద్ధి చేస్తున్నారు. కడపలో 12.56 ఎకరాల్లో హజ్‌హౌస్ ఏర్పాటుకు కడప సమీపంలో శంకుస్థాపన చేశారు. గాలివీడు, జమ్మలమడుగు వద్ద భారీ సౌర విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు పూనుకొన్నారు. రిమ్స్ అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారు.

కుందూ - పెన్నా అనుసంధానానికి నిధులు

కుందూ- పెన్నా అనుసంధానం రూ. 183 కోట్లతో చేపట్టారు. గాలేరు-నగరిలో అంతర్భాగమైన గండికోట ప్రాజెక్టు పూర్తి చేసి ఆగస్టు నాటికి గండికోటకు నీరందించనున్నారు. కేసీ కెనాల్ ఆధునికీకరణ, వెలిగొండ, తోటపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

భూగర్భజలం పెరిగింది

కడప జిల్లాలో విరివిగా పంటకుంటల నిర్మాణం, ఇంకుడుగుంతల తవ్వకం చేపట్టడం ద్వారా భూగర్భజలాలను పెంచడానికి అవకాశం ఉంది. నీటి పొదుపు చర్యల కారణంగా సీమ జిల్లాల్లో 6 మీటర్ల మేర భూగర్భజల మట్టం పెరిగింది. కడప, చిత్తూరు, అనంతపురంలో నీటిఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. పాపఘ్నిలో సబ్‌సర్ఫేస్ చెక్‌డ్యాంల ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. పులివెందులలో గతేడాది చీనీతోటలు ఎండిపోతుంటే ఒక టీఎంసీ నీరిచ్చి 8 వేల ఎకరాల పంట ఎండిపోకుండా కాపాడారు. ప్రస్తుతం పట్టిసీమ ద్వారా ఈ ఏడాది సీమ జిల్లాలకు నీరు అందించనున్నారు. గాలేరు-నగరి, హంద్రీ నీవా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి కడప జిల్లాను సస్యశ్యామలం చేయనున్నారు.

జిల్లా తలసరి ఆదాయం పెంపునకు కృషి

కడప జిల్లా సమగ్రాభివృద్ధికి జిల్లా యంత్రాంగం మండల స్థాయి నుంచి కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. తలసరి ఆదాయంలో రాష్ట్రంలోనే టాప్ మండలాల జాబితాలో కడప జిల్లాకు చెందిన లింగాలకు చోటుదక్కింది. నదుల అనుసంధానం, చెరువులకు నీరు, గండికోటలో 26 టీఎంసీల నీటిని నిలువ చేసి లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న ధ్యేయంతో పని చేస్తున్నారు. ప్రస్తుతం కడప జిల్లా తలసరి ఆదాయం రూ. 94 వేలు ఉంది. దాన్ని లక్ష రూపాయలకు పైగా తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ❖

నౌకాశ్రయాలతో నవ్యాంధ్రకు నవశకం



- ఆగ్నేయా ఆసియాకు ముఖద్వారంగా వ్యాపార వాణిజ్య అభివృద్ధిలో కీలంకం కానున్న పోర్టులు

దేశం యావత్తూ ఇప్పుడు ఏపీ వైపు చూస్తోంది. విభజన దరిమిలా ఈ రాష్ట్రం పడి లేచిన కెరటంలా అభివృద్ధికి ఎలా బాటలు పడతాయోనని ఆసక్తిగా గమనిస్తోంది. విభజన తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు, సంక్షోభాన్ని అవకాశంగా తీసుకుని ఆర్థికంగా పరిపుష్ఠం కావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీలైనన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. సుదీర్ఘ తీర ప్రాంతం, డీప్ పోర్టులు కలిగివున్న ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మలచాలన్న ఆశయంతో చంద్రబాబు శతవిధాలా కృషి చేస్తున్నారు. ఆగ్నేయాసియాకు ముఖద్వారంగా వున్న ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు వున్నాయి. విభజనానంతరం సన్‌రైజ్ స్టేట్ భావనతో ముందుకెళుతున్న ఏపీ వ్యాపార వాణిజ్య అభివృద్ధిలోనూ తూర్పుతీర ముఖద్వారంగా ఆవిర్భవిస్తుందని చంద్రబాబు ఆశాభావంతో ఉన్నారు. చైనాకు ధీటుగా భారత్ ఎగుమతులు పెంచుకునేలా ముఖ్యమంత్రి ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో ఓడరేవుల అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. నవ్యాంధ్రకు 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం అత్యంతా ప్రాధాన్యతాంశంగా మారింది. దానికితోడు ముఖ్యంగా మౌలిక వసతులు, 24 X7 నిరంతర విద్యుత్, ప్రభుత్వం సింగిల్ డెస్క్ పాలసీ కింద 3 వారాల్లో అన్ని అనుమతులు, ఆరు ఎయిర్ పోర్టులు, పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్న ఆరు నౌకాశ్రయాలు న్నాయి. చెన్నయ్-విశాఖ కారిడార్, చెన్నయ్ బెంగళూరు కారిడార్‌లు ఉన్నాయి. విశాఖపట్టణం-చెన్నై పారిశ్రామిక కారిడార్ మరింత వేగంగా పూర్తి కానుంది. ఈ పారిశ్రామిక కారిడార్‌కోసం రూ. 3,500 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఏడీబీ) అంగీకరించింది. రెండు మెగా పారిశ్రామిక కారిడార్లు, నైపుణ్యం కలిగిన యువత, పుష్కలమైన నీటి-ఖనిజ వనరులు, వ్యవసాయ రంగ ఉత్పత్తులు ఏపీ బలం. ఓడరేవుల అభివృద్ధిలో వంద శాతం ఎఫ్‌డిఐలకు అనుమతి వున్నందున పెట్టుబడులు ఆకర్షించడం సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం.

నవ్యాంధ్రలో ప్రధాన ఓడరేవులు

రాష్ట్రంలో విశాఖపట్నం ప్రధాన ఓడరేవుకాగా,

దేశంలో రూ.2,45,238 కోట్ల విలువైన నౌకాశ్రయ ఆధారిత అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కేంద్ర ఉపరితలరవాణా, నౌకాయాన శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ.46,745 కోట్ల విలువైన పనులు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ మొత్తం 8 రాష్ట్రాల్లో మూడోస్థానంలో నిలిచింది.

కాకినాడ, మచిలీపట్నం మధ్యతరహావి. కృష్ణపట్నం, గంగవరం, రవ్వ ఓడరేవులు ద్వారా ఎగుమతులు, దిగుమతులు సాగుతున్నాయి. ఫిషింగ్ హార్బర్లుగా భావనపాడు, కళింగపట్నం ఓడరేవులను లను సిద్ధం చేస్తున్నారు. భీమునిపట్నం ఓడరేవును ఓడల నిర్మాణాన్ని ఉద్దేశించి తీర్చిదిద్దుతున్నారు. నరసపూర్, నిజాంపట్నం, ప్రకాశంలోని ఓడరేవు, విశాఖలోని ముత్యాలమ్మపాలెం ఓడరేవుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ప్రైవేట్ సెక్టార్‌లో అతిపెద్ద పోర్టు కృష్ణపట్నం కూడా ఏపీలోనే వుంది. కృష్ణపట్నం పోర్ట్ నుంచి కంటైనర్‌లు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. చెన్నయ్ పోర్టుకంటే కృష్ణపట్నం పోర్టు ఎగుమతులు, దిగుమతులకు అనువుగా ఉండటంతో శ్రీసిటీలో ఎగుమతుల సంస్థలు ప్రారంభం కావడానికి దారితీస్తోంది. ఫలితంగా శ్రీసిటీలో వందల సంఖ్యలో పరిశ్రమలు నెలకొని వేలల్లో ఉద్యోగాలు కల్పిస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. భవిష్యత్తులో కాలువలతో పోర్టులను అనుసంధానించడం వలన జల రవాణాకు ఊతం ఇవ్వనున్నారు. తద్వారా రవాణా చార్జీలలో మిగులు సాధ్యమవుతుంది.

అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్

తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో డ్రెడ్జింగ్‌హార్బర్ ఏర్పాటుపై సాగరమాల సదస్సులో మరో కీలక ఒప్పందం జరిగింది. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కుదుర్చుకున్న ఈ ఒప్పందం ప్రకారం డ్రెడ్జింగ్ హార్బర్ ఏర్పాటు చేయనున్నారు. డ్రెడ్జర్స్ రిపేరింగ్ వర్కుషాప్ కమ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా నిర్మాణమయ్యే ఈ హార్బర్ ఆసియా దేశాలకు ఎంతగానో ఉపకరిస్తుంది. అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్ ఏర్పాటు రాష్ట్ర అభివృద్ధిలో కీలకమలుపు కానుంది. కృష్ణపట్నం నుంచి బంగ్లాదేశ్‌కు కొత్తగా అనుసంధానం ఏర్పడటం, ప్రస్తుత సాగరమాల సదస్సులో కాకినాడ-పుదుచ్చేరి జల రవాణాకు కేంద్రంతో ఒప్పందం చేసుకోవడం, డ్రెడ్జింగ్ హార్బర్ ఏర్పాటుకు కేంద్రం ముందుకు రావడం వంటి పరిణామాలు రాష్ట్ర జలరవాణా రంగంలో మేలిమలుపుగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిపై చొరవచూపి ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి దక్కేలా చేశారు. నౌకాశ్రయ ఆధారిత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. సాగరమాల ప్రాజెక్టు కింద రూ.4 వేల కోట్ల మొత్తానికి ఇప్పటికే ప్రభుత్వం ప్రతిపాదనలను సమర్పించింది. కేంద్ర జాతీయ జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగంగా 888 కిలోమీటర్ల మేర వున్న కాకినాడ-పుదుచ్చేరి జలరవాణా మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా జాతీయ జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటైన ముంబయిలో జరిగిన సాగరమాల సదస్సులో ముందుకొచ్చి ఐడబ్ల్యుఏఐతో ఒప్పందం చేసుకున్న తొలిరాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. రాష్ట్ర జలరవాణా రంగాన్ని మేలి మలుపు తిప్పే రెండు కీలక పరిణామాలకు ఏపీలో శ్రీకారం చుట్టారు. రాష్ట్ర జలరవాణా అభివృద్ధికి సంబంధించిన రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీల సమక్షంలో రెండు కీలక ఒప్పందాలు జరిగాయి. ఒప్పందాల్లో భాగంగా ఆసియా దేశాలలోనే తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్‌ను ఏర్పాటు కానున్నది. అలాగే, రాష్ట్రం నుంచి వెళుతున్న కేంద్ర జాతీయ జలరవాణా మార్గం నెంబర్ 4ను అభివృద్ధి చేస్తారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యుఏఐ) సహకారంతో ఈ రెండు కీలక ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి.

నౌకా ప్రాజెక్టుల్లో 3వ స్థానంలో ఏపీ

దేశంలో రూ.2,45,238 కోట్ల విలువైన నౌకాశ్రయ ఆధారిత అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కేంద్ర ఉపరితలరవాణా, నౌకాయాన శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మొత్తం 8 రాష్ట్రాల్లో రూ.46,745 కోట్ల విలువైన పనులు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో నిలిచింది. తమిళనాడులో రూ.89 వేల కోట్లు, గుజరాత్‌లో రూ.54 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 36 ప్రాజెక్టుల్లో రూ.46,745 కోట్ల విలువైన పనులు జరుగుతుండటం విశేషం. తయారీ రంగంలో తీర ప్రాంతం పురోగతిని, సుస్థిరతను సాధించడంతో పాటు అందుకనుగుణంగా పోర్టులను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.

ఖండాంతరాలకు విశాఖ ఖ్యాతి

అంతర్జాతీయ స్థాయి నావికాదళ సమీక్ష విన్యాస కార్యక్రమాలతో విశాఖ ప్రతిష్ఠ మరింత పెరిగింది. 'నావికాదళ సమీక్ష' సందర్భంగా సాగరతీర సౌందర్యరేఖ విశాఖ మినీ భారతదేశంలా కనపడింది. ప్రపంచ స్థాయి నావికాదళ అద్భుత విన్యాసాలతో వర్ణమయంగా, శోభాయమానంగా మారింది. భారతీయ సంప్రదాయ కళలు, సమున్నత సంస్కృతీ వారసత్వాన్ని చాటిచెప్పే వేదికగా ఐఎఫ్‌ఆర్ విలేజిని తీర్చిదిద్దారు.

రానున్న కాలంలో మన దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించేశక్తిగా మారటం ఖాయమన్న భావన వ్యక్తమవుతోంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ శిగలో మరో కలికితురాయి ఐఎన్ఎస్. విరాట్. యుద్ధనౌక 'విరాట్'ను రాష్ట్రానికి అప్పగించేందుకు భారత నావికాదళం అంగీకరించినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలోనే చెప్పారు. 'విరాట్' రాకతో మరింతగా పర్యాటకులను రాష్ట్రానికి మరింతగా ఆకట్టుకోవచ్చని భావిస్తున్నారు. యుద్ధనౌకగా నావికరంగానికి ఇన్నాళ్లూ సేవలందించిన 'విరాట్' ఇక ఏపీ పర్యాటకరంగానికి ప్రధాన ఆకర్షణగా మారనున్నది.

విదేశీ సహకారం

ఏపీలో పోర్టుల అభివృద్ధికి కలిసి రమ్మంటూ బెల్జియంకు చెందిన యాంట్వెర్ప్ పోర్ట్ అథారిటి సీఈఓ బ్రూనిక్స్‌కు దావోస్ పర్యటనలో ప్రపంచ ఆర్థిక వేదిక 46వ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. పోర్టులను కేవలం సరుకు రవాణాకే పరిమితం చేయకుండా అంతకుమించి లాభదాయకంగా వుండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని బ్రూనిక్స్ సమాధానం ఇవ్వడం గమనార్హం.

ఆక్వా రంగంలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. ఆక్వారంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు చైనాకు చెందిన గోలియన్ కంపెనీ ముందుకొచ్చింది. గోలియన్ కంపెనీ చైనాలో ఆక్వా ఉత్పత్తుల్లో ప్రథమ స్థానంలో వుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు ఇక్కడ నుంచే ఆక్వా ఉత్పత్తులను భారీఎత్తున ఎగుమతులు చేయడంలో నౌకాశ్రమాలు మరింత కీలకంగా మారి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాడునందిస్తాయని ఆశిద్దాం.

ఈ-విధానం పక్కా పారదర్శకం

పకడ్బందీగా పథకాల అమలు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో ఈ-విధానం ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ-విధానం అందరినీ ఆకర్షిస్తుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యన్ వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అట్లాగే తాజాగా రాష్ట్రంలో ఈ-విధానం తీరుని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం జిల్లాల్లో పర్యటించింది.

జిల్లాల్లో కొన్నిచోట్ల మాత్రమే ప్రయోగాత్మకంగా ప్రస్తుతం ఈ-విధానం అమలవుతుంది. దీని ఫలితాలు బాగుండటంతో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా, ఆపై దేశ వ్యాప్తంగానూ అమలు చేసేందుకు అవకాశముంది. పూర్తిగా ఆధార్ అనుసంధానంతో అమలవుతున్న ఈ-విధానం తీరుతెన్నులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కృష్ణా జిల్లాలో బాపులపాడు, గన్నవరం మండలాల్లో ప్రపంచబ్యాంకు బృందం పలు పథకాల అమలు తీరును పర్యవేక్షించింది.

ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల్లో అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు. కార్యాలయాల్లో ఉన్న కంప్యూటర్‌లో ఆన్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి ఒక ఐడీ కేటాయించారు. దీనికి లాగిన్ అయ్యి తమ వేలిముద్ర లేకుంటే కంటిపాప ద్వారా ప్రతి రోజూ హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. గతంలో కార్యాలయాలకు ఏ సమయానికి వచ్చినా ఉదయం 10 గంటలకే వచ్చినట్లుగా హాజరు వేసుకునే వెసులుబాటు ఉండేది. ఈ పద్ధతిలో అధికారులు, సిబ్బంది కచ్చితంగా ఏ సమయానికి హాజరవుతారో ఆ సమయం మాత్రమే నమోదవుతుంది. కార్యాలయం నుంచి తిరిగి వెళ్లేటప్పుడు కూడా విధిగా హాజరు నమోదు చేయాలి. ఏ జిల్లాలో ఏ కార్యాలయంలో సిబ్బంది హాజరు ఎలా ఉందనేది ముఖ్యమంత్రి నేరుగా తన కార్యాలయం నుంచి తనిఖీ చేయవచ్చు. తరచూ ఆలస్యంగా వస్తుంటే సాధారణ సెలవుల్లో కోత పడుతుంది. ఈ విధానం అమల్లోకి వచ్చాక కృష్ణా జిల్లాలో అయిదుగురు వైద్యుల్ని విధుల్నుంచి తొలగించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

గ్రామంలోనే బ్యాంకు

సామాజిక పింఛన్లు, గ్యాస్ రాయితీ పొందుతున్న లబ్ధిదారులకు ఈ-విధానం ద్వారా నగదు పంపిణీ చేసేలా మైక్రో ఏటీఎంల వ్యవస్థ ప్రవేశ పెట్టనున్నారు. బిజినెస్ కరస్పాండెంట్ల పేరుతో బ్యాంకు అనుసంధాన ప్రతినిధుల్ని నియమించి, ప్రతి నెలా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మైక్రో ఏటీఎంల ద్వారా నగదు పంపిణీ చేయనున్నారు. గ్రామీణ ప్రాంత వాసులు, ముఖ్యంగా మహిళలు వివిధ పథకాల రూపేణా వచ్చే నగదు తీసుకోవడంతో పాటు, ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు దాచుకోవడం, తీసుకోవడం చేయవచ్చు.

బోగస్ మస్టర్లు కుదరవిక..

పేదలకు కనీస జీవన భద్రత కల్పిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు నివారించేలా కూలీలకు బయోమెట్రిక్ హాజరు ప్రక్రియను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. పనికి హాజరైన కూలీలు స్వయంగా ఈ-యంత్రంపై వేలిముద్ర వేస్తేనే హాజరు నమోదవుతుంది. వీరికి వేతనాలు కూడా మైక్రో ఏటీఎంల ద్వారా చెల్లిస్తారు. ఇప్పటి వరకు మాన్యువల్ విధానంలో పని చేయడానికి రాని వారికి కూడా మస్టర్లు వేసి వేతనాలు స్వాహా చేస్తున్నారనే అభియోగాలున్నాయి. ఈ-హాజరుతో వీటికి అడ్డుకట్ట పడనుంది.

నగదు రహితం..

తెల్లకార్డుదారులకు ప్రతి నెలా చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకుల్ని పది నెలలుగా ఈ-పోస్ విధానంలో అందజేస్తున్నారు. ఆధార్‌తో

లబ్ధిదారుల వివరాలను అనుసంధానం చేసి కచ్చితంగా వారికే చేరేలా సరకులు సరఫరా చేయడం, రేషన్ వివరాలను సంక్షిప్త సందేశాల ద్వారా వారి చరవాణిలకు చేరవేయడం, ఎలక్ట్రానిక్ తూకంవేయడం వంటివి ఇప్పటికే సమర్థంగా అమలవుతున్నాయి. వీటి వల్ల నిత్యావసర వస్తువులు నల్ల బజారుకు వెళ్లకుండా దాదాపుగా కట్టడి చేస్తున్నారు. తాజాగా నగదు రహిత రేషన్ పంపిణీని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. లబ్ధిదారు బ్యాంకు ఖాతా నుంచి డీలర్ ఖాతాలోకి తీసుకున్న రేషన్‌కు సరిపడా నగదు బదిలీ అయ్యేలా రూపకల్పన చేశారు. కార్డుదార్ల నుంచి అధిక మొత్తం వసూలు చేయడం, చిల్లర ఇవ్వకపోవడం వంటి వాటిని దీని ద్వారా నివారించబడుతుంది.

ఎరువులు తరలకుండా

ఈ-క్రాప్ ద్వారా ఇప్పటికే సర్వే సంఖ్యల ప్రకారం పంటల నమోదు ప్రక్రియ చేపట్టి, వివరాలను ఆధార్, వెబ్‌ల్యాండ్‌కి అనుసంధానం చేస్తున్నారు. ఈ వివరాల ఆధారంగానే రైతులకు ఎరువులు సరఫరా చేసేలా ఆధార్ రహిత ఎరువుల పంపిణీ వ్యవస్థ(ఎఈఎఫ్‌డీఎస్)కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే జిల్లాల్లో పలుచోట్ల దీనిని అమలు చేస్తున్నారు. రైతుల ఆధార్ సంఖ్యను ట్యాబ్‌లో నమోదు చేస్తే వారి భూమి విస్తీర్ణం, మట్టి నమూనా ఫలితాల విశ్లేషణ, ఏయే ఎరువులు ఎంత మోతాదు మేరకు వాడొచ్చు అనేది చూపిస్తుంది. దీని ప్రకారమే ఎరువుల సరఫరా చేస్తారు. ఫలితంగా పంపిణీలో పారదర్శకత, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుంది.

వివిధ పథకాలకు సంబంధించి ఈ-విధానం ద్వారా నేరుగా లబ్ధిదారునికి మేలు జరిగేలా దళారులు,సిబ్బంది అవకతవకలకు పాల్పడే వీలు లేకుండా రూపకల్పన చేసిన తీరును ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం కూడా మెచ్చుకున్నారు. కీలకమైన రేషన్, ఫించన్లు, ఉపాధిహామీ వేతనాలు, ఎరువులు, గ్యాస్ రాయితీ తదితరాల పంపిణీకి అమలుచేస్తుంది. ఈ-విధానం దేశానికే ఆదర్శంగా నిలవబోతుంది.

❖

బాబు వస్తే జాబు వస్తుంది

త్వరలో పదివేల ప్రభుత్వోద్యోగాల భర్తీ



నవ్యాంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు రాష్ట్రప్రభుత్వం తీపికబురు అందించింది. అతిత్వరలో దాదాపు పదివేల ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చొరవతో ఆ శాఖ చకచకా తన ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీచేయడంతో ఇక... ఉద్యోగాల భర్తీ ప్రక్రియను సునాయాసంంగా చేపట్టేందుకు అధికారులకు అవకాశం లభించింది. ప్రభుత్వ అనుమతితో సంబంధిత అధికారులు ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్లు జారీ చేయడానికి కసరత్తు మొదలుపెట్టారు. మొత్తం పదివేలలో సగానికి పైచిలుకు పోలీసుశాఖలోనే ఉండటం విశేషం.

2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ తరఫున 'బాబు వస్తే జాబు వస్తుంది' అన్న నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నేతలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. గత ఎన్నికల్లో యు-వతకు ఇచ్చిన మాటకు చంద్రబాబు నేడు కట్టుబడటం అభినందనీయం.

నవ్యాంధ్ర కొత్త రాష్ట్రం కావడం, నిధుల లేమితో అనేక ఇబ్బందులు పడుతున్నా...రాష్ట్రంలో భారీ ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూనే, మరోపక్క నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత .... ముఖ్యమంత్రి నిర్ణయంతో నిరుద్యోగయువతలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ

టెక్నీషియన్ నుంచి గ్రూప్-1 స్థాయి వరకు అన్ని కేటగిరీల పోస్టులనూ భర్తీ చేయడానికి ప్రభుత్వం సమాయత్తమైంది. ఏపీ సర్వీస్ కమిషన్ ద్వారా 4,009పోస్టులు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 5,991పోస్టులు, గ్రూప్-1 ద్వారా 94, గ్రూప్-2ద్వారా 750పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించారు. అలాగే గ్రూప్-3ద్వారా మరో వెయ్యి రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిర్ణయించారు. వైద్యఆరోగ్యశాఖలో 422ఉద్యోగాలు ఖాళీగా ఉండగా, పలు ఇతర శాఖల్లో కూడ దాదాపు వెయ్యి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ విభాగంలో 287సబ్ ఇన్స్‌పెక్టర్లు, 110మహిళా సబ్ఇన్స్‌పెక్టర్లు, 1,103కానిస్టేబుళ్లు, 60మహిళా కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేయనున్నారు.

అలాగే రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు సబ్‌డివిజన్‌తో పాటు గుంటూరు గ్రామీణ ఎస్పీ పరిధిలో గల పోస్టులన్నీ భర్తీ చేయనున్నారు. విజయవాడ సివిల్ ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు విభాగంలో గల ఖాళీలు కూడ భర్తీ కానున్నాయి.

ఇదిలావుండగా, ఈ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నియామక బోర్డులు జోన్, జిల్లాల వారీగా ఉద్యోగ ఖాళీలను గుర్తించనున్నారు. రోస్టర్ పాయింట్లు, అర్హతలు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగ నియామకాలకు సంబంధించిన ప్రకటనలు జారీచేయాలని నిర్ణయించారు.

❖

లాహిరి లాహిరి లాహిరిలో...
అమరావతిలో క్రూయిజ్ తో నదీవిహారం!



నవ్యాంధ్ర రాజధాని అమరావతికి పర్యాటక హంగులు సంతరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. తత్ఫలితంగా, అమరావతికి అన్ని హంగులు మెల్ల మెల్లగా వస్తున్నాయి. దేశంలోని పర్యాటక కేంద్రాల సరసన రాజధాని అమరావతిని చేర్చే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.

దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు కృష్ణానదికి పుష్కలంగా ఉన్నా ఇన్నాళ్లు అభివృద్ధికి నోచుకోలేదు. అద్భుతమైన నదీ తీరం ఉన్నా, దాన్ని సరైన రీతిలో ఉపయోగించుకోలేదు. గత రెండేళ్లుగా ప్రభుత్వం పర్యాటక రంగంపై ఎక్కువగా దృష్టి సారించటంతో ప్రైవేటు సంస్థలు వివిధ రకాల పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీనిలో భాగంగా కృష్ణానదిలో క్రూయిజ్‌లను తిప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది ఒక ప్రైవేటు సంస్థ. ఇప్పటి వరకు దేశంలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే క్రూయిజ్‌లు పరిమితమై ఉన్నాయి. పర్యాటకంగా పెద్దస్థాయిలో ఉన్న ప్రాంతాల్లో వీటిని చూసేవారు. ఇప్పుడు అమరావతి వాసులకు ఇవి అందుబాటులోకి రానుండటం వల్ల పర్యాటకానికి కొత్తరూపు రానుంది. పుష్కరాల నాటికి ఈ క్రూయిజ్ నదిలో విహారం చేయనుంది.

క్రూయిజ్ అంటే ఏమిటి?

సాధారణంగా ఉండే బోటులో సందర్శకులు నదిలో విహారం మాత్రమే చేస్తారు. క్రూయిజ్ దీనికి భిన్నంగా ఉంటుంది. దీనిలోనే బెడ్‌రూంలు, కిచెన్, బాత్‌రూంలు, రెయిన్‌డ్యాన్స్ చేసే సౌకర్యాలు ఉంటాయి.

కృష్ణానదిలో తిప్పే క్రూయిజ్ రెండు అంతస్థుల్లో ఉంటుంది. క్రింది అంతస్థులో కిచెన్, రెండు బెడ్‌రూంలు, బాత్‌రూంలు ఉన్నాయి. పైన భాగంలో 200 మంది కూర్చుని పార్టీని చేసుకునేలా సిట్టింగ్ ఉంటుంది. పైన మరో చిన్నపాటి గది కూడా ఉండనుంది. క్రూయిజ్‌ని రూ. 2కోట్ల వ్యయంతో రూపొందించారు. కృష్ణానదిలో నాలుగు గంటల పాటు విహారం చేస్తూ పార్టీ చేసుకునే అవకాశం ఉంది.

సిద్ధమైన క్రూయిజ్

'క్రూయిజ్'లు ఎక్కువగా మన దేశంలోని గోవా, కేరళ, పాండిచ్చేరి ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. గోవాలోనే చిన్నా, పెద్ద క్రూయిజ్‌లు అనేకం ఉన్నాయి. ఇప్పుడు ఈ క్రూయిజ్‌ను మన అమరావతి నగరానికి కొన్ని రోజుల్లో రానుంది. ఇప్పటికే నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు సంస్థ దీన్ని నిర్మిస్తోంది. కృష్ణానది తీరంలో రెండు క్రూయిజ్‌లను ఏర్పాటు చేయాలని భావించినా మొదట ఒకదాన్ని సిద్ధం చేశారు. ప్రస్తుతం 200 మంది కూర్చునే సామర్థ్యం వున్న క్రూయిజ్‌ను నిర్మించారు. ప్రకాశం బ్యారేజీ సమీపంలోని ఉండవల్లి వద్ద దీన్ని సిద్ధం చేసి ఉంచారు. నదిలో నీటిమట్టం తక్కువగా ఉండటంతో దింపటం లేదు. నీటి మట్టం పెరిగిన వెంటనే నదిలోకి దింపనున్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

❖



మచిలీపట్నంలో ఆయిల్ రిఫైనరీ యూనిట్!

ఓఎన్‌జీసీ – గెయిల్ ప్రతినిధులను కోరిన ముఖ్యమంత్రి

రాబోయే రోజుల్లో రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకుని కృష్ణా జిల్లాలో చమురు– సహజవాయు నిక్షేపాల వెలికితీత ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మచిలీపట్నం కేంద్రంగా మరో ఆయిల్ రిఫైనరీ యూనిట్‌ను కొత్తగా నెలకొల్పాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇందుకోసం ఈ రిఫైనరీ యూనిట్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించాలని ఓఎన్‌జీసీ. గెయిల్ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా నాగాయలంక ప్రాంతంలో ఎల్‌పీజీ ప్లాంటు ప్రతిపాదన వున్నట్టు గెయిల్– ఓఎన్‌జీసీ. అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు.

రాష్ట్రంలో ఏఏ ప్రాంతాలలో ఎంతమేరకు చమురు నిక్షేపాలు వున్నాయో రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని చంద్రబాబు వారిని కోరారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందుకే రహదారి రవాణా, జల రవాణా, విమాన రవాణా అభివృద్ధిపై దృష్టి సారించింది. పోర్టు ఆధారిత అభివృద్ధికి విస్తృత ప్రాధాన్యం ఇస్తున్నారు. రానున్న కాలంలో ఇక్కడి నుంచి ప్రపంచంలో ఎక్కడికైనా సునాయాసంగా సరకు రవాణా చేసుకునే అవకాశాలు ఉండొచ్చని ప్రభుత్వం కల్పించాలని భావిస్తోంది.

కేజీ బేసిన్ పరిధిలో 933 కిలోమీటర్ల పొడవున గ్యాస్ పైపులైను నిర్మాణం చేపట్టగా అందులో 617 కిలోమీటర్ల మేర పనులు పురోగతిలో వున్నాయి. మరో 316 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు ప్రారంభించాల్సి వున్నదని గెయిల్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని పాశర్లపూడి, మోరి, నరసాపురం, మండపేట, గోపవరం ప్రాంతాలలో ఓఎన్‌జీసీ నిర్వహణలో సహజవాయు నిర్జలీకరణ కేంద్రాలు (గ్యాస్ డీహైడ్రేషన్ యూనిట్స్) వున్నాయని కేశనపల్లి, యండమూరు.

తాటిపాక కేపీడీఏ ప్రాంతాలలో మరో 4 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు.

అలాగే గ్యాస్ పైప్‌లైన్ల విషయంలో చేపట్టే సురక్షిత చర్యల గురించి అధికారులు వివరించారు. మెయిన్ పైప్‌లైన్ వాల్వులను రిమోట్ సహాయంతో నియంత్రించే వ్యవస్థను ప్రవేశ పెడుతున్నట్టు వారు చెప్పారు. లీక్ డిటెక్షన్ సిస్టమ్ ఏర్పాటుచేశామని తెలిపారు. ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాలో ఓఎన్‌జీసీ 67 చమురు బావులు, 196 సహజవాయు బావులలో వెలికితీత పనులను చేపట్టినట్టు ఓఎన్జీసీ– గెయిల్ అధికారులు వివరించారు.

గోదావరి జిల్లాలలో వరి పండించే భూములను చేపల చెరువులుగా మార్చే ప్రక్రియ జోరుగా సాగుతున్నందున క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ఓఎన్జీసీ అధికారులు సీయం దృష్టికి తీసుకువచ్చారు. విశాఖనగరంలో నెలకొల్పనున్న పెట్రోలియం విశ్వవిద్యాలయానికి సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గెయిల్– ఓఎన్‌జీసీ ప్రతినిధులను కోరారు. ఇంకా ఎనర్జీ వాటర్, లాజిస్టిక్, హాస్పిటాలిటీ, స్పోర్ట్స్ వర్శిటీలను ఏర్పాటు చేస్తున్నామని వాటన్నింటిలో భాగస్వామ్యం తీసుకోవాలని చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లాలలో తరచూ గ్యాస్ లీకేజ్ ఉదంతాలు జరుగుతున్నందున సరైన రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. నగరం వంటి దుర్ఘటలను మళ్లీ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ముఖ్యంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ముందే ప్రమాదాలను పసిగట్టే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను కోరారు.

వర్షపాతం, కాలుష్యం, ఉష్ణోగ్రత, వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుంటోందని ఓఎన్‌జీసీ వంటి పేరొందిన సంస్థలు మరింతగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చంద్రబాబు వారికి సూచించారు.



ప్రతిష్ట పెంచేలా కృష్ణా పుష్కరాల నిర్వహణ

ఆగస్టు 12 సాయంత్రం నుంచి నదీ హారతి
జులై 19న ట్రయల్ రన్

రాష్ట్ర నూతన రాజధాని ప్రతిష్టను ద్విగుణీకృతం చేసే విధంగా రానున్న కృష్ణాపుష్కరాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు చేపట్టింది. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో వున్న 3 జిల్లాల్లోని 16 మండలాల్లో గల 81ఘాట్లలో యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించడమే కాకుండా సుందరీకరణ, అలంకరణలతో అద్భుతమైన శోభను తీసుకురావాలని నిర్దేశించారు. 3 జిల్లాలలో పుష్కర పనులను చేపట్టిన ప్రభుత్వ శాఖలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరచూ సమీక్షలు నిర్వహించి భక్తుల, యాత్రీకుల సౌకర్యాలకు పెద్దపీట వేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలిస్తున్నారు. కృష్ణాపుష్కరాల లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

భవిష్యత్తు ప్రణాళిక

పుష్కరాలు ప్రారంభమయ్యే తొలి రోజు ఆగస్టు 12వ తేదీ సాయంత్రం నుంచి కృష్ణానదికి హారతినిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభం. జులై19వ, తేదీన ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ట్రయల్ రన్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొని హారతినిస్తారు. హారతి కార్యక్రమం మొత్తం సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. హారతినిచ్చే వేదపండితుల డ్రెస్ కోడ్ నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పండితులు ధరించే దుస్తులు, హారతి బ్యాక్ డ్రాప్ ఎలా వుండాలనే అంశంపై నిఫ్ట్‌తో డిజైన్ చేయిస్తున్నారు. హారతి కార్యక్రమం ముగిసిన వెంటనే కళ్లు చెదిరే లేజర్ షో వుంటుంది. ఈ కార్యక్రమాలను పుష్కరాలకే పరిమితం చేయకుండా పర్యాటకుల్ని ఆకర్షించేలా శాశ్వతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫంట్ మీద ఈ హారతి కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. హారతి కార్యక్రమం నిర్వహించే ప్రాంతాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దతలిచారు. పుష్కరఘాట్లలోనూ, భవానీ ఐల్యాండ్ ప్రాంతంలోనూ వెంటనే డ్రెడ్జింగ్ చేపట్టి మరింత ఎక్కువ నీరు నదిలో వుండేలా జాగ్రత్తలు తీసుకోవడానికి జల వనరులశాఖకు ఆదేశాలందాయి. ప్రకాశంబ్యారేజ్‌కు ఇరువైపులా అమర్చే విద్యుద్దీప కాంతులు ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దనున్నారు. విజయవాడ నగరంలో రైల్వేట్రాక్ రెండు పక్కలా రెయిలింగ్ ఏర్పాటుచేసి, ప్లాంటేషన్ చేయించడానికి రైల్వే, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కేంద్రమంత్రి ఆదేశాలు

నెల రోజుల వ్యవధిలో స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటుతో 30 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్ర రైల్వే మంత్రి స్పష్టంగా ఆదేశాలను గుర్తు చేస్తూ పుష్కర పనులలో రైల్వే అధికారులు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. విజయవాడ నగరంలో 60 అడుగుల రహదారి మార్గం ఏర్పాటులో స్థానికులు సహకరించి 30ఎకరాల మేర స్థలాన్ని ఇవ్వడం విశేషం. రైల్వేశాఖ అధికారులు సహకరించి వారి ఆధీనంలో వున్న భూమిని ఇస్తే అంతకు అంత స్థలాలను వేరే ప్రాంతంలో ఇస్తామని ముఖ్యమంత్రి సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతున్న రైల్వేకట్టడాలను తొలగించదలిచారు.

పుష్కర పనులలో జాప్యాన్ని సహించబోనని ముఖ్యమంత్రి అధికారులకు విస్పష్టంగా చెప్పారు. పనులు జరుగుతున్న తీరును ఆకస్మికంగా పర్యవేక్షించనున్నారు. పుష్కరాలు

ఆరంభమయ్యేలోగా మరో 5 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించదలిచారు. ఒక సమావేశం శ్రీశైలంలో నిర్వహించాలన్న అధికారుల ప్రతిపాదనకు సీయం అంగీకరించారు.

'పుష్కర పనులకు ఇంకా మరో కొద్ది రోజులు మాత్రమే మిగిలివుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం పనులు వేగవంతం చేయాలని అధికారులను హెచ్చరించినట్లయింది.

బ్యారికేడింగ్ ఎక్కడ చేయాలన్నది ఆర్అండ్బీ, పోలీస్ శాఖల అధికారులు కలిసి సమన్వయంతో నిర్ణయించనున్నారు. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమిస్తారు. ఎక్కడాఎటువంటి గందరగోళానికి తావివ్వరాదని ఆయా శాఖల అధికారులకు సూచనలందాయి. ట్రాఫిక్ నిర్వహణ కోసం ఈసారి గూగుల్తో కలిసి పనిచేయనున్నారు. సర్వేలెన్స్ కెమరాలే కాకుండా సెల్ ఫోన్లు సహాయంతో ట్రాఫిక్ మేనేజ్మెంట్ టెక్నాలజీ ప్రవేశపెడుతున్నారు.

పుష్కర యాత్రికులు ఎక్కువగా వచ్చే కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఈసారి పుష్కర నగర్లు నిర్మిస్తున్నారు. విజయవాడలో24 పుష్కరనగర్లు, గుంటూరు జిల్లాలో 10 పుష్కర నగర్లు ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు నగరం అమరావతిరోడ్డులో లాంఫామ్ దగ్గరలోని 33ఎకరాల విస్తీర్ణంలో భారీ పుష్కర నగర్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పుష్కర నగర్లలో యాత్రికులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క పుష్కర నగర్కు 24లక్షలనుంచి కోటిమంది వరకు వస్తారని అంచనా. ఇక్కడే బస్ స్టేషన్, వసతి, టాయిలెట్ వగైరా ఏర్పాట్లు వుంటాయి.

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు నేరుగా నగరంలోకి ప్రవేశించకుండా నగరం బయటే బస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడికక్కడే శాటిలైట్ బస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. దేవాదాయశాఖ చేపట్టిన మొత్తం 567 పనులలో రూ.154కోట్లకు గాను రూ.61కోట్ల పనులు పూర్తిచేశారు. జులై15కి మొత్తం పనులు పూర్తవుతాయి. ముఖ్యమంత్రి సూచనల మేరకు శ్రీశైలం మాస్టర్ ప్లాన్ పనులను, విజయవాడ దుర్గగుడి అభివృద్ధి పనులను పుష్కర పనుల్లోభాగంగా చేస్తున్నారు. లక్షన్నరమంది యాత్రికులు వస్తారన్న అంచనాతో హంసలదీవి దగ్గర ఏర్పాట్లు పూర్తిచేయదలిచారు.

❖

నవ్యాంధ్రలో రెండేళ్లలో 200 అంకుర పరిశ్రమలు

- ఐటీశాఖ-జెడ్టీఈ ప్రతినిధుల ఒప్పందం
- ఐటి మంత్రి పల్లె రఘునాధరెడ్డి



ఆకర్షణీయ నగరం, సాంకేతిక పరిజ్ఞానం కోసం కాకినాడ నగరంలో షెంజెన్ సంస్థతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర సమాచార, సాంకేతిక పరిజ్ఞానశాఖ మంత్రి డా.పల్లె రఘునాధరెడ్డి వెల్లడించారు. జెడ్టీఈ టెక్నాలజీస్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ భాగస్వామ్యంతో నెలకొల్పబోతున్న ఈ ఆవిష్కరణల కేంద్రంలో రాబోయే రెండేళ్లలో రెండొందల స్టార్టప్లు పనిచేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు మంత్రి డా. పల్లె తెలిపారు.

రూ.16కోట్ల ప్రాథమిక పెట్టుబడిలో ఏపీ ఐటీశాఖ 85శాతం, జెడ్టీ ఈ15శాతం వంతున పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జెడ్టీఈ చైనా దేశంలో అతిపెద్ద సంస్థన్నారు. జెడ్టీఈ ప్రతినిధులు, ఏపీ ఇన్నోవేషన్ ప్రతినిధులు, ఏపీ ప్రభుత్వ ఐటీశాఖ మంత్రి డా.పల్లె రఘునాధరెడ్డి, ఆ శాఖ సలహాదారు జెఏ చౌదరి, సమక్షంలో ఇటీవల అవగాహనా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

మూడునెలల్లో కార్యకలాపాలు మొదలు

ఈ సందర్భంగా డా.పల్లె మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల కేంద్రం కార్యకలాపాలను రాబోయే మూడెనెలల్లో ప్రారంభంకానున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టుల వల్ల సమీపభవిష్యత్లో 670మందికి ప్రత్యక్షంగా, 2500మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు మంత్రి తెలిపారు.

జెడ్టీఈ సంస్థకు టెలీకాం, సౌరశక్తి తదితర ఉత్పత్తుల్లో అపారమైన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన సెటాఫ్బాక్స్లను ఉత్పత్తి చేయాలని ఆ సంస్థను కోరినట్లు ఆయన వెల్లడించారు.

అలాగే సౌరశక్తి రంగంలో కూడ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ఉండే అవకాశాలను ఆ సంస్థకు వివరించామని డా.పల్లె తెలియజేశారు.

ఇందుకు అవసరమైన భూములు కూడా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. టెలికాం, సౌరశక్తి రంగాలలో పెట్టుబడులు పెట్టడంపట్ల ఆ సంస్థ ఆసక్తి చూపిందన్నారు. జెడ్టీఈ పరిధిలో చైనా దేశంలో దాదాపు వెయ్యి కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు.

క్వినాయిలో ఏపీ ఇన్నోవేషన్

జెడ్టీఈతో కుదిరిన ఒప్పందం మేరకు చైనాలోని క్వినాయిలో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ విస్తరణ కార్యకలాపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి డా.పల్లె వెల్లడించారు.

❖

పట్టణ, గ్రామీణ రహదారుల అనుసంధానంతో...

రాష్ట్ర రహదారుల పురోగతి



నవ్యాంధ్రప్రదేశ్ లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర రహదారుల సమగ్రాభివృద్ధికోసం ప్రభుత్వం గత రెండేళ్లుగా అనేక కార్యాచరణ ప్రణాళికలతో ముందడుగు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారు. రోడ్ల అభివృద్ధికి ఏకీకృత వ్యవస్థను అమలుచేస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామిక, సామాజిక రంగాలను ఈ రహదారుల ఏకీకృత వ్యవస్థ అనుసంధానం చేస్తున్నది.

నవ్యాంధ్రలో రాష్ట్ర రహదారి వ్యవస్థను ఒకసారి పరిశీలిస్తే... 4,913కి.మీ పొడవు జాతీయ రహదారులు ఉన్నాయి. 14,722కి.మీ దూరంలో రాష్ట్ర రహదారులు ఉన్నాయి. 26,196కి.మీ పొడవులో జిల్లా ప్రధాన రహదారులు ఉన్నాయి. మొత్తం ఈ మూడు రకాల రహదారులు కలిపి 45,831కి.మీ పొడవులో రహదారుల వ్యవస్థ మనకు అందుబాటులో ఉన్నది.

రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత రెండేళ్ల పాలనలో రోడ్లు, భవనాలశాఖలో అనేక మార్పులు, సంస్కరణలు ప్రవేశపెట్టారు.

జాతీయ రహదారుల వ్యవస్థ, అభివృద్ధి ప్రాజెక్టు కింద ఎన్‌హెచ్‌డిపి నాల్గవ దశ పథకం కింద 261.69కి.మీ పొడవున రూ.713కోట్ల ఖర్చుతో రహదారులు అభివృద్ధి చేసారు.

జాతీయరహదారుల పథకం కింద రూ.306.52 కోట్ల వ్యయంతో 197.37కి.మీ పొడవున రోడ్లను అభివృద్ధి చేశారు. నాన్ ప్లాను పథకం కింద రూ.242.30కోట్ల ఖర్చుతో 501.80కి.మీ పొడవున రోడ్ల నిర్వహణ, పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టారు. 2016-17లో 891కి.మీ పొడవు గల రహదారుల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అటవీ అనుమతులు కూడ పొందగలిగారు. జాతీయ రహదారులు, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్‌ఓబిలు నిర్మించేందుకు అలైన్‌మెంట్, డిజైన్ ఖరారు చేయడానికి కన్స ల్టెంట్‌ను నియమించారు.

నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతి, వెనుకబడిన రాయలసీమ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ నాలుగు లేన్ల జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు ఖరారు చేసేందుకు ప్రాజెక్టు కన్సల్టెంట్‌లను నియమించారు. రాష్ట్రంలో సుమారు 1205 కి.మీ పొడవు గల పది రోడ్లు & స్ట్రెచ్‌లను జాతీయ రహదారులుగా మార్పిడి చేసేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతించింది.

రాష్ట్ర రహదారుల వ్యవస్థను అభివృద్ధి చేయడంలో భాగంగా ....ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో ఏపి రోడ్డు సెక్టార్ ప్రాజెక్టు ద్వారా సుమారు 641కి.మీ పొడవున రహదారులను అభివృద్ధి చేయడానికి రూ.2245కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించారు.

బిఓటి పథకం కింద దాదాపు 1778కి.మీ పొడవుగల రహదారులను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పథకం కింద అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడిబి) సహాయంతో సుమారు 372కి.మీ పొడవున విసిఐసి (విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి) ప్రాజెక్టుకింద రూ.3800కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించారు. ఎండిఆర్ ప్లాన్ పథకం కింద 16693 కి.మీ పొడవున రోడ్ల అభివృద్ధికోసం రూ.5906కోట్లు

ఖర్చుచేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముందడుగు వేస్తున్నారు. ఎండిఆర్ ప్లాన్ పథకం కింద 16వంతెనల నిర్మాణానికి రూ. 331కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించారు.

గ్రామీణాభివృద్ధి కింద నాన్ బిటి రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నాబార్డ్, ఆర్‌డిఎఫ్ పథకాల కింద బ్రిడ్జీల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. పంచాయతీరాజ్‌శాఖకు చెందిన నాన్ బిటి రోడ్లను ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాల కింద తారురోడ్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. 2015-16లో ఆర్ఐడిఎఫ్ 21వ, పథకం కింద రూ. 152.20కోట్లతో 25రకాల పనులు చేపట్టారు. ఎంజిఎన్ఆర్ఇంఎస్ పథకం కింద రూ. 112.82 కోట్లతో 27పనులు చేపట్టారు.

జాతీయ తుపాను ప్రమాద ఉపశమన ప్రాజెక్టు కింద మొదటి దశకింద 9 వంతెన పనులు, రెండు రోడ్డు పనులకు రూ. 27.29కోట్లతో అంచనాలు రూపొందించారు. ఈ నిధులను ప్రపంచబ్యాంకు నుంచి సమీకరించాలని నిర్ణయించారు. రెండవ దశ కింద రూ. 143.55కోట్ల అంచనా వ్యయంతో 12 వంతెన పనులు కూడ ప్రపంచబ్యాంకు ఆర్థిక సాయంతో చేపట్టారు. అలాగే ప్రపంచబ్యాంకు అదనపు ఆర్థిక సాయంతో రూ. 141.8కోట్ల అంచనాతో తొమ్మిది వంతెన పనులు, మూడు రోడ్డు పనులు చేపట్టారు.

గిరిజనుల ఉపప్రణాళిక (టిఎస్‌పి) కింద రూ. 118.14 కోట్ల తాత్కాలిక అంచనాలతో 195.663 కి.మీ పొడవు గల 23రహదారి పనులు చేపట్టారు. టిఎస్‌పి పథకం కింద రూ. 21.77 కోట్ల తాత్కాలిక అంచనాలతో ఐదు వంతెన పనులు చేపట్టారు.

ఆర్‌ఓబి, ఆర్‌యుబి పథకాలకింద ఏడు రైలు వంతెన పనులు పూర్తిచేశారు. మరో పది వంతెన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి.

గోదావరి పుష్కరాల కోసం స్టేట్ ప్లాను పథకం కింద తూర్పుగోదావరి జిల్లాలో రూ. 365.63కోట్ల అంచనాలతో 79రకాల పనులు పూర్తిచేశారు. స్టేట్ ప్లాను పథకం కింద పశ్చిమ గోదావరి జిల్లాలో రూ. 310.20కోట్ల వ్యయంతో 105 రకాల పనులు పూర్తి చేశారు.

బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు

రవాణా, పోలీస్‌శాఖల సమన్వయంతో రహదారుల మీద ప్రమాదాలకు కారణమవుతున్న 1037 బ్లాకు స్పాట్‌లను గుర్తించారు. తాత్కాలిక చర్యలుగా ప్రమాద హెచ్చరిక సంకేతాలు, తెర్మో ప్లాస్టిక్ పేవ్‌మెంట్ మార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. శాశ్వత రోడ్డు ప్రమాదాల నిర్వహణకు జంక్షన్ల అభివృద్ధి, మలుపులు తొలగించడం, ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేయడం వంటి పనులు చేపడుతున్నారు.

హుద్‌హుద్ సైక్లోన్ ప్రభావిత జిల్లాలైన విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో 300కి.మీ పొడవుతో కూడిన రోడ్డు ప్రాజెక్టులు అభివృద్ధి చేపట్టడం జరిగింది.

రహదారులతో మండలాలు అనుసంధానం

జిల్లా కేంద్రంతో అన్ని మండలాలను అనుసంధానం చేసేందుకు రహదారులు నిర్మించడం, అలాగే మండల కేంద్రాలకు వాటి పరిధిలో గల అన్ని గ్రామాలకు రోడ్లతో అనుసంధానం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, పర్యాటక ప్రాంతాలు, సమీపంలోని జాతీయ రహదారులతో అనుసంధానం చేయనున్నారు.

పిఆర్ రోడ్లు ఆర్ అండ్ బికి మార్పిడి

నాబార్డ్ ఆర్థిక సాయంతో పంచాయతీరాజ్‌శాఖకు చెందిన ఐదువేల కి.మీ పొడవున రహదారులను ఆర్ అండ్ బి రహదారులుగా మార్పిడి చేసి, గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నవ్యాంధ్ర రోడ్డు అభివృద్ధి సంస్థ ద్వారా రోడ్డు మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, రోడ్లకు చెందిన నాణ్యతా సమాచారం, నిర్వహణ, వనరుల ప్రణాళికలను చేపట్టాలని నిర్ణయించారు.

ప్రపంచబ్యాంకు నిధులతో రాష్ట్రంలో విస్తరించి ఉన్న 45వేల కి.మీ రోడ్ల స్థితిగతులను తెలుసుకోవడానికి ఆస్ట్రేలియాకు చెందిన అడ్వాన్స్ టెక్నాలజీ డేటా కలెక్షన్ పరికరాలను అమర్చిన వాహనంతో రోడ్లను సర్వే చేయాలని నిర్ణయించి, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది ఆగస్టులో జరుగనున్న కృష్ణా పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని విజయవాడ జాతీయ రహదారి వద్ద ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు కనకదుర్గప్లై ఓవర్ నిర్మాణం, జాతీయ రహదారిని నాలుగు లేన్ల రహదారిగా విస్తరణ చేపట్టడం వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నారు.

అమరావతి చుట్టూ ఔటర్‌రింగ్‌రోడ్డు

రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ రూ. 20వేల కోట్ల వ్యయంతో 210కి.మీ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ సంస్థకు చెందిన ప్రాంతీయ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేశారు. రూ. 70వేల కోట్ల వ్యయంతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా రాష్ట్రంలో భవిష్యత్ ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా రాష్ట్ర రోడ్లను రెండు, నాలుగు, ఆరు లేన్లుగా విస్తరించేందుకు కృషి జరుగుతోంది.

1205 కి.మీ. పొడువున ఉండే రహదారులు జాతీయ రహదారులుగా మార్చేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందించి, కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం సిద్ధం చేస్తున్నారు. అనంతపురం మీదుగా అమరావతి-బెంగళూరు, కర్నూలు, కడపలను అనుసంధానం చేస్తూ స్ట్రైట్ అలైన్‌మెంట్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించేందుకు ప్రణాళికను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకు సమర్పించారు. ఈ ప్రణాళిక వల్ల రాయలసీమ రీజియన్ నుంచి రాజధాని అమరావతి వరకు అతి తక్కువ సమయంలో అంటే కేవలం ఐదు గంటల వ్యవధిలోనే చేరుకోవచ్చు.

కొత్త పథకాలు, ఆవిష్కరణలు

రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా రహదారుల మీద ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాకు స్పాట్‌లను తొలగించడం వల్ల ప్రమాదరహిత జోన్లుగా జాతీయ రహదారులను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. జాతీయ రహదారులపై కొత్తగా చేపట్టే ప్రాజెక్టుతో పాటు రహదారుల మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం కోసం ప్రాజెక్ట్ ఖర్చులో ఒక్క శాతం మొత్తాన్ని కేటాయించాలని నిర్ణయించారు.

విజయవాడ విమానాశ్రయం కొత్త టెర్మినల్ పనుల వేగవంతం

నిర్మాణ పురోగతిని స్వయంగా పరిశీలించిన సియం చంద్రబాబు



రాష్ట్ర రాజధానిని జాతీయ, అంతర్జాతీయ నగరాలకు అనుసంధానం చేసే విజయవాడ విమానాశ్రయం కొత్త టెర్మినల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్‌పోర్టు అథారిటీని ఆదేశించారు.

నిర్మాణంలో కాలయాపన ఇక ఎంతమాత్రం సహించబోనని ఆయన స్పష్టంచేశారు.

విజయవాడ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన అనంతరం ఆయన ఎయిర్‌పోర్టు అథారిటీతో సమావేశమై సమీక్షించారు.

రెండు నదుల అనుసంధానం చేసే పట్టిసీమ ప్రాజెక్టును 14 నెలల రికార్డు సమయంలో పూర్తిచేశామని, వెలగపూడి సచివాలయాన్ని నాలుగైదు మాసాల్లో పూర్తిచేయబోతున్నామని గుర్తుచేస్తూ, విజయవాడ విమానాశ్రయం నూతన టెర్మినల్ నిర్మాణాన్ని అనుకున్న సమయానికి అటూఇటుగా పూర్తి చేసి తీరాలని ఆదేశించారు.

పుష్కరాలలోపు కొత్త టెర్మినల్ నిర్మాణం పూర్తి అవుతుందని భావించామని, దేశ విదేశాల నుంచి పెద్దసంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్నందున వీలైనంత వేగవంతంగా టెర్మినల్, రన్‌వే, అంతర్గత రహదారుల పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.

మరో నాలుగైదు ఏళ్లలో ఏపీలో ఎయిర్ ట్రాఫిక్ అనూహ్యంగా పెరగబోతోందని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త రాజధాని అమరావతిలో హెల్త్ టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి 200లకు పైగా దేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయని, సుమారు 10 లక్షల మంది విద్యార్థులకు ముఖ్య కేంద్రంగా వున్న అమరావతి రానున్న కాలంలో ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్నదని అన్నారు.

ప్రస్తుతం విజయవాడ నుంచి ఢిల్లీకి మూడు విమాన సర్వీసులు, విశాఖ నుంచి నాలుగు విమాన సర్వీసులు నడుస్తున్నట్టు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కంభంపాటి రామ్మోహనరావు చెప్పారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు అధికారులు కొత్త టెర్మినల్ డిజైన్లపై ముఖ్యమంత్రికి ప్రెజెంటేషన్ ఇచ్చారు.

కొత్త టెర్మినల్ నిర్మాణం అడుగడుగునా అంతర్జాతీయ ప్రమాణాలతో వుండాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు అథారిటీకి విస్పష్టంగా చెప్పారు. నాణ్యత, రూపత అంశాలలో రాజీపడబోమని అన్నారు. ఇటు ఏలూరు, అటు విజయవాడ నుంచి జాతీయ రహదారి మీదుగా విమానాశ్రయానికి దారి తీసే అంతర్గత రహదారుల నిర్మాణం అత్యద్భుతంగా వుండాలని నిర్దేశించారు. అంతర్గత రహదారుల నిర్మాణం చూడచక్కని ఆకృతితో అటుఇటూ పచ్చని చెట్లతో ఆహ్లాదంగా వుండాలని చెప్పారు. జాతీయ రహదారికి అనుసంధానం చేసే కూడళ్లలో ట్రాఫిక్ జామ్స్‌కు ఆస్కారం లేకుండా అంతర్గత రహదారుల నిర్మాణం వుండాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

టెర్మినల్ లాంజ్ యావత్తూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేదిలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యంగా బుద్ధిజాన్ని ప్రమోట్ చేస్తూ, అటు మన శాతవాహన కాలం నాటి నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా నిర్మాణం వుండాలని చెప్పారు. విజయవాడ ఉష్ణోగ్రతల్ని తట్టుకునే వృక్షజాతుల్ని తీసుకొచ్చి గ్రీనరీ అభివృద్ధి చేయాలని, గోల్ఫ్ కోర్సు తరహాలో ల్యాండ్ స్కేప్ వుండాలని అన్నారు. విమానాశ్రయం అభివృద్ధి పనులన్నీ పూర్తిచేశాక నిర్వహణ మొత్తం అవుట్

2016-17 వార్షిక రుణ ప్రణాళిక రూ.1.65 లక్షల కోట్లు నిర్దేశించుకోగా ఒక్క వ్యవసాయానికే రూ. 83 వేల కోట్లు రుణ మంజూరు చేసి సహకరించాలని 194వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్.ఎల్.బి.సి.) సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లను కోరారు.



రుణ మంజూరులో వ్యవసాయానికి సింహభాగం

బ్యాంకర్లను కోరిన సిఎం

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) 2016-17 ఆర్థిక సంవత్సరానికి తయారు చేసిన రూ. 1,65,538 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. విజయవాడలో జరిగిన 194వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్.ఎల్.బి.సి.) సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రుణ ప్రణాళికను ప్రకటించారు. 2015-16 బాంకర్ల వార్షిక రుణప్రణాళిక రూ 1,25,748 కోట్లు కాగా, 2016-17 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,65,538 కోట్లుగా నిర్ణయించారు. గతఏడాదికంటే ఈ ఏడాది వార్షిక రుణ ప్రణాళిక రూ. 40,000 కోట్ల మేరకు పెరగడం గమనార్హం. సంప్రదాయ విధానాలకు స్వస్తిపలికి వాస్తవాల ఆధారంగా శాస్త్రీయ రుణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఇందుకోసం వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రాధాన్యతా రంగాలకు రుణాలిచ్చి అభివృద్ధికి తోడ్పడండని బ్యాంకర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరడం విశేషం. బ్యాంకర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించే దిశలో అనుసరించాల్సిన పలు సూచనలు ఆయన చేశారు.

రుణాల మంజూరులో ప్రభుత్వ ఆలోచన ఒక విధంగా ఉంటే, బ్యాంకులు మరో విధంగా ఆలోచిస్తున్నాయి. వైద్య, సామాజిక, ఆర్థికరంగాలకు సంబంధించిన వృద్ధి సూచీల ఆధారంగా రుణ ప్రణాళిక ఉండాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన, ఫుడ్‌ప్రాసెస్ పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. ఈ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేలా రుణ ప్రణాళికల్లో మార్పులు జరగాలి'అని ముఖ్యమంత్రి సూచించారు. ప్రణాళికకు ఆమోదముద్ర వేయించుకోవటమే ప్రధానం కాదు. అమలులో కూడా ఇదే వేగాన్ని, ఉత్సాహాన్ని బ్యాంకులు చూపాలి. రుణ ప్రణాళికలో చెప్పినట్లు ప్రాధాన్య రంగాలకు తగినట్లుగా రుణాలిచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడానికి తోడ్పాటు అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి తగిన ప్రాధాన్యాన్నిస్తోంది. కులరహిత సమాజం ఏర్పడటమే అంతిమ లక్ష్యం. ప్రస్తుతం ఉన్న కాపు సామాజిక వర్గంలో, బ్రాహ్మణ సామాజికవర్గంలో ఎందరో దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. వీరి సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేశారు. ఎస్.టి, ఎస్సీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి వివిధ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రజలకు సామాజిక పెన్షన్లు సామాజిక భద్రతలో భాగం. వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ గ్యాస్ కనెక్షన్ ఇవ్వనున్నాము. 'ప్రతి ఇంటికీ తాగునీరు-ప్రతి పొలానికి సాగునీరు' లక్ష్యం. ఈ ఆర్థిక సంవత్సరంలో 5,000 కి.మీ సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రభుత్వ ధ్యేయం. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలన్న సంకల్పంతో విద్యుత్ భద్రత, నీటి భద్రత, గ్యాస్ భద్రత, ఆహార భద్రత, పశువులకు పశుగ్రాస భద్రత కల్పిస్తున్నారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత మౌలిక వసతులు, సామాజిక మౌలిక వసతులు పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. టెక్నాలజీతో మేలైన పద్ధతులు (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించి ప్రజలకు వేగంగా సేవలందించవచ్చు.

బ్యాంకింగ్ కరస్పాండెంట్లుగా మహిళలు

గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలే ఇకపై బ్యాంకింగ్ కరస్పాండెంట్లుగా పనిచేస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జూలై 1 నుంచి కృష్ణా జిల్లాలో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టనున్నారు. వ్యవసాయదారులు తక్కువ ఖర్చుతో సేద్యం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వలక్ష్యం. 'లాభసాటి వ్యవసాయం', 'కరవు రహిత రాష్ట్రం' ఈ రెండు మహోన్నత లక్ష్యాల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పంటసంజీవని పథకం కింద రాష్ట్రంలో 10 లక్షల పంటకుంటలను తవ్వే పథకం అమలవుతోంది. జలసంరక్షణ పద్ధతుల ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చే పద్ధతులను అమలు పరుస్తున్నారు. రాయలసీమలో 3 టీఎంసీల భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'నీరు-చెట్టు' పథకంతో భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రంలో 63% మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వారి సంక్షేమానికి, మనుగడకు, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు వివరించారు.

❖

రాష్ట్రంలో కరవు నివారణకు రూ. 1,200 కోట్లు

దేశంలోనే తొలిసారి ఇ-క్రాప్ బుకింగ్



ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం కరవు నివారణకు రూ. 1,200 కోట్లతో దీర్ఘకాలిక సమగ్ర ప్రణాళికను అమలు చేయనుంది. ఐదు జిల్లాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. దీనికితోడు గ్రామస్థాయి కార్య ప్రణాళికలను వ్యవసాయశాఖ తొలిసారి సిద్ధం చేసింది. అలాగే దేశంలోనే మొదటిసారి ఇ-క్రాప్ బుకింగ్ ప్రవేశపెట్టింది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లలో కలిపి రాష్ట్రాన్ని వరి దిగుబడిలో దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.. ఈ సీజన్ నుంచి తొలిసారి గ్రామ కార్యప్రణాళికలను అమలు చేస్తున్నామని విజయవాడలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడించారు.

2016-17 సంవత్సరానికి వ్యవసాయ దిగుబడుల పెంపు, సాగు వ్యయం తగ్గింపుపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈ ఏడాది మొత్తం 9.86 లక్షల హెక్టార్ల భూమిని అదనంగా సాగులోకి తీసుకురావాలని లక్ష్యాన్ని నిర్ధేశించారు. "ఎట్టిపరిస్థితుల్లో ఈసారి వ్యవసాయ సీజన్ కోల్పోకుండా పంటల సాగు ప్రారంభించాలి. సకాలంలో వర్షాలు లేకపోయినా రెయిన్‌గన్స్ వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో వాణిజ్య పంటల సాగును మొదలుపెట్టా"లని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన మేలైన సాగు విధానాలు, వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులు చూసిన ప్రధానమంత్రి ఏపీని ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని బ్యాంకర్లు, బీమా కంపెనీల నుంచి పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేశంలోకెల్లా రాష్ట్రంలో రికార్డ్ స్థాయిలో 87 శాతం భూసార పరీక్షలు జరపడం విశేషం. వ్యవసాయ యాంత్రీకరణకు 2016-17 సంవత్సరానికి గాను రూ. 286.27 కోట్లు కేటాయించారు. వ్యవసాయ పనిముట్ల తయారీదారులతో త్వరలో సమావేశం నిర్వహించి ఎక్విప్‌మెంట్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించేందుకు చర్యలు చేపట్టదలిచారు. సూక్ష్మ పోషక పదార్థాల పంపిణీలో ఎలాంటి పరిమితి లేదు. భూమి అవసరాల దృష్ట్యా పోషకాల పంపిణీ విస్తృతంగా చేపట్టాల్సి ఉంది. పాల సేకరణ కేంద్రాల తరహాలో పండ్ల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, నగరాలు, పట్టణాల్లో విక్రయ కేంద్రాలు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

వరి దిగుబడిలో నెల్లూరుకు ప్రథమస్థానం

వరి దిగుబడిలో నెల్లూరు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. నెల్లూరు జిల్లాలో హెక్టారుకు వరి దిగుబడి 6,146 కిలోలుగా వుంది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో వరుసగా 5903, 5566 కిలోల దిగుబడి రాగా, విశాఖ జిల్లా చిట్టచివరి స్థానంలో వుంది. రబీ సీజన్‌లో వరిలో అధిక దిగుబడి సాధించి రాష్ట్రం దేశంలోనే రెండోస్థానం పొందినట్టు అధికారులు వివరిస్తున్నారు. వరి ఉత్పత్తిలో దేశంలో పంజాబ్, తమిళనాడులకు మొదటి రెండు స్థానాలు రాగా, ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఖరీఫ్, రబీ కలిపి రాష్ట్రం మొత్తంమీద సరాసరిగా హెక్టార్‌కు 5,056 కిలోల వరి దిగుబడి వచ్చింది. పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానం, కందుల ఉత్పత్తిలో 17వ స్థానం, మినుముల ఉత్పత్తిలో రెండో స్థానం, వేరుశనగ ఉత్పత్తిలో 15వ స్థానంలో నిలిచినట్టు అధికారులు తెలిపారు. ఫసల్ బీమా యోజనలో డ్వాక్రా సంఘాలను భాగస్వాములను చేస్తున్నారు. దీంతో వారికి 4 శాతం కమిషన్ దక్కుతుంది. "ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లలో కలిపి రాష్ట్రాన్ని వరి దిగుబడిలో దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు వారంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించా"లని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏడు ముఖ్య పంటల దిగుబడి పెంచేందుకు ఏడు బృందాలను ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, ఆయిల్ పామ్, మిరప ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో మొదటిస్థానం రావడంపై సంతృప్తి వ్యక్తమవుతోంది. ఉల్లి, జీడిమామిడి వంటి పంటల దిగుబడి పెంచేందుకు కృషి జరగాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లక్షన్నర హెక్టార్లలో సూక్ష్మ సేద్యాన్ని అమలు చేయాల్సిందిగా లక్ష్యం నిర్ధేశించారు. దేశంలో దిగుబడిలో ఏడో స్థానంలో వున్న చెరకు పంటకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరందించి రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం వుందన్న భావ వ్యక్తమవుతోంది. ఇందుకోసం చక్కెర కర్మాగారాల యజమానులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచనను ఆచరణలో పెట్టల్సిన బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది.

❖

బ్యాంకు ఖాతాల్లోకి సామాజిక పింఛన్లు



సామాజిక భద్రతా పింఛన్లలను ఇప్పటికే 5 రెట్లు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం వీటి పంపిణీ విషయంలోనూ వినూత్న చర్యలు తీసుకోబోతుంది. ప్రతినెలా 1 నుంచి 10వ తేదీ వరకు 'ఎన్టీఆర్ భరోసా ' పథకం ద్వారా పెన్షన్లు కోసం ఎదురుచూసే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇక ఆ ఇబ్బందులను తొలగించనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఆగస్టు నుంచి నెలనెలా పదో తేదీలోపు పింఛను డబ్బులు ఇక నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమచేయాలని నిర్ణయించారు. బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకునేందుకు కూడా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయనున్నది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలోనూ, తమ రాయబారుల(బ్యాంకు కరస్పాండెంట్)ను ఏర్పాటు చేసుకొని లావాదేవీలు నిర్వహించేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. రూ. 50వేలలోపు లావాదేవీలన్నీ ఈ రాయబారుల ద్వారా జరుగనున్నాయి.

ఇక ఎదురు చూపులకు చెక్

ఇప్పుడున్న పంపిణీ విధానంలో బట్వాడా సమయంలో పింఛను దారులు ఊర్లో లేకపోతే మళ్ళీ నెలవరకు వేచిచూడాల్సి వస్తుంది. వరుసగా మూడు నెలలు పెన్షన్లు తీసుకోకపోతే ఆ లబ్ధిదారుడికి పింఛను రద్దు అవుతోంది. సమయానికి ఊర్లో లేని వారు పింఛన్లు తీసుకోకపోతే ఆ లబ్ధిదారుడికి పెన్షన్ రద్దు అవుతుంది. సమయానికి ఊర్లో లేనివారు పెన్షన్లు కోల్పోతున్నారు. ప్రస్తుతం జూన్ నెలకు 20,93,201 మంది వృద్ధులకు పెన్షన్లు విడుదల చేస్తే 20,03,466 మంది మాత్రమే తీసుకున్నారు. మిగిలిన 90 వేల మంది వృద్ధులకు ఆధార్ నంబర్ సరిగా లేకపోవడం,బయోమెట్రిక్ మిషన్‌లో వివరాలు సరిగ్గా లేకపోవడం, పంపిణీ దారులు వచ్చినప్పుడు ఇంటి వద్ద లేకపోవడం తదితర కారణాలతో పెన్షన్లు తీసుకోలేకపోయారు. అందుకే పింఛను డబ్బులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ సమావేశంలోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని ప్రస్తావించారు. డ్వాక్రా మహిళలను బ్యాంకు కరస్పాండెంట్ గా నియమించుకొని ఫించన్లు, ఉపాధి వేతనాలను పంపిణీ చేసేలా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో, బ్యాంకులు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. ప్రతి ఫించనుదారుడికి 'జన్ ధన్' ఖాతాను ఏర్పాటు చేసి వారి ఆధార్ తో అనుసంధానం చేయనున్నారు. ఆగస్టు నుంచి బ్యాంకుల ద్వారా వారి ఖాతాల్లో నగదు డిపాజిట్ చేయనున్నది ప్రభుత్వం.

ఇక సకాలంలో ఉపాధి వేతనాలు

ఇప్పటికే నగదు బదిలీ పథకాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న 'ఉపాధి హామీ' పథకంలో కూడా ఇక నుంచి బ్యాంకు ఖాతాల ద్వారా వేతనాల పంపిణీ జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకంలో ప్రస్తుతం నగదు బదిలీ విధానంలో బయోమెట్రిక్ ద్వారా వేతనాలు అందిస్తున్నారు. నాలుగేళ్ల నుంచి పారదర్శకంగా ఉపాధి వేతనాలు అందుతున్నాయి కానీ సకాలంలో ఇవ్వడంలో మాత్రం వెనుకబడ్డారు. దీంతో,గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల ద్వారా ఏటీఎం లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచించి అప్పట్లో విశాఖపట్నం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. కానీ అక్షర జ్ఞానం లేని కూలీలు ఏటీఎంల ద్వారా వేతనాలు పొందలేరని ఆ ఆలోచనను విరమించుకున్నారు. కొంతకాలం బ్యాంకుల ద్వారా బట్వాడా కోసం ఏజెన్సీలను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. అప్పుడు కూడా వేతనాలు సకాలంలో అందకపోవడమే కాకుండా నిధులు దుర్వినియోగమయ్యాయి. దీంతో పోస్టాఫీసుల ద్వారా వేతనాలు పంపిణీ చేస్తున్నారు. ❖

విజయవాడ-సికింద్రాబాదు సూపర్ ఫాస్ట్ రైలు ప్రారంభం



రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో ప్రత్యేక విభాగం(ఎస్పీవీ) నెలలోపు ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. స్టేషన్లు, కొత్త లైన్లు, ఇతర పథకాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు ఎస్పీవీ దోహదం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ ఏర్పాటుచేసిన విజయవాడ-సికింద్రాబాద్ కొత్త రైలు(12795) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. హైదరాబాద్‌లో నివాసముంటూ అమరావతిలో పనిచేసే ఉద్యోగులను ఉద్దేశించి, వారి కార్యాలయాల పనివేళలకు అనుగుణంగా ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రవేశపెట్టింది. రాజధానికి తరలివచ్చే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ రైలు ఎంతో సౌలభ్యంగా వుండనుంది. ఆదివారం మినహా అన్ని పని దినాల్లో ఈ రైలు ప్రయాణిస్తుంది. హైదరాబాద్‌లో ఉదయం, విజయవాడలో సాయంత్రం బయలుదేరే విధంగా సమయాలను నిర్దేశిస్తూ నూతన రైలును ప్రారంభించారు. కేవలం ఐదున్నర గంటల్లో సికింద్రాబాద్ చేరుకోనుంది. అట్లాగే రాజధానికి ఉపయుక్తమైన గుంతకల్లు-కల్లూరు రైల్వేలైను డబ్లింగ్ పనులు, కృష్ణపట్నం పోర్టు వద్ద మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కుకు కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభుతో కలిసి రిమోట్ వీడియో లింకు ద్వారా శంకుస్థాపన చేశారు. విజయవాడలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో సీఎం మాట్లాడుతూ సరకు రవాణాపరంగా ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషించనుందన్నారు. పోర్టుల అనుసంధానంతో వ్యాపారం మరింత పెరుగుతుందని, విజయవాడ-సికింద్రాబాదు మధ్య ప్రవేశపెట్టిన ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మరింత త్వరగా చేరుకునేలా చూడాలని రైల్వేమంత్రిని కోరారు. ఐదారు గంటలు కూర్చునే ఓపిక ప్రయాణికులకు లేదని, గరిష్ఠంగా నాలుగు గంటల్లోపు గమ్యానికి చేరుకుంటే బాగుంటుందని చెన్నై, విశాఖ, హైదరాబాదు, బెంగళూరు నగరాలతో అమరావతిని కలిపేలా సూపర్ ఫాస్ట్ రైళ్లు రావాలని, రెండు గంటల్లో ఇక్కడికి చేరుకోవాలని అభిలషించారు. విశాఖ రైల్వే జోన్ అంశం పరిశీలనలో ఉందని సీఎం తెలిపారు.

సురేష్‌ప్రభు ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఇకపై రాష్ట్రంలో రెండు నెలలకొక కొత్త పథకం ప్రారంభం లేదా శంకుస్థాపన ఉంటుందన్నారు. ఇరవై రోజుల వ్యవధిలోనే మూడు కీలక ప్రాజెక్టులు సాధించి, ప్రారంభించడం రాష్ట్రానికి శుభ పరిణామం అన్నారు. నూతనంగా వృద్ధి చెందుతున్న, సుదీర్ఘ తీరం ఉన్న ఏపీకి రైల్వే ప్రాజెక్టులు చాలా అవసరమన్నారు. రాయపూర్ నుంచి

తక్షణ ప్రాధాన్యం రైల్వే జోన్

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

అమరావతిని కలుపుతూ రెండు బులెట్ రైళ్లతో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను పెద్ద రైల్వే సరకు రవాణా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు ప్రకటించారు. రాష్ట్రంలో దాదాపు 22 వేల కోట్ల రూపాయల విలువైన పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ అంశం కూడా పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికైన సందర్భంగా , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో విజయవాడలో సమావేశమైన సందర్భంగా ప్రభు ఈ విషయాలు వెల్లడించారు.

రాష్ట్ర విభజనతో అనేకవిధాల నష్టపోయామని, రైల్వే జోన్‌ను కోల్పోయామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తమ తక్షణ ప్రాధాన్యం రైల్వే జోను ఏర్పాటేనని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. రైల్వేజోను ఏర్పాటు వల్ల స్థానికులకు ఉద్యోగాలు లభించటంతో పాటు, రాష్ట్రానికి అనేక ప్రయోజనాలుంటాయన్నారు. రాజధాని అమరావతిని కలుపుతూ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని ఆయన విజ్ఞప్తిచేశారు. పుష్కరాల సందర్భంగా రైలు స్టేషన్ల సుందరీకరణకు, ప్రయాణీకులకు సదుపాయాల కల్పనకు బీఆర్టీఎస్ రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని, అందుకోసం రైల్వే భూమి అవసరమని, అడిగిన భూమిని తమకు కేటాయించాలని ముఖ్యమంత్రి రైల్వే మంత్రిని కోరారు. పుణ్యక్షేత్రాలున్న రైల్వేస్టేషన్లు పుష్కరాల సందర్భంగా ప్రయాణీకులతో కిటకిటలాడతాయని, అందువల్ల స్టేషన్లను ఆధునీకరించాలని, సుందరీకరణకు,సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

నవ్యాంధ్ర రాజధానికి అమరావతికి విజయవాడ, గుంటూరులతో కలుపుతూ రైల్వేలైను నిర్మించాలని విజ్ఞప్తిచేశారు. అనంతపురం, రాయలసీమ జిల్లాల నుంచి రాత్రివేళ బయలుదేరి ఉదయమే విజయవాడ చేరుకునేలా వీలయినంత త్వరలో ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని ముఖ్యమంత్రి కోరారు. రాజధానిలో పనిచేయనున్న ఉద్యోగులకు సదు-పాయంగా ఎంఎంటీఎస్ రైలు వ్యవస్థను రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు.

విజయవాడ-అనంతపురానికి మలుపులు లేకుండా నేరుగా నిర్మించ తలపెట్టిన రోడ్డు మార్గం పక్కనే అనంతపురానికి రైల్వే లైను నిర్మించాలని కోరారు. రాయలసీమలోని నాలుగుజిల్లాలకు ఈ రైలుతో అత్యంత ప్రయోజనం ఉంటుందని, అతి తక్కువ సమయంలో రాయలసీమవాసులు నూతన రాజధానికి రావటానికి వీలవుతుందని చెప్పారు.

హైస్పీడు రైళ్లు విశాఖ-చెన్నయ్, అమరావతి-బెంగళూరు మధ్య నడపాలని కోరారు. పనులను వేగవంతం చేయాలని కోరారు.

❖

> వేకువ జామునే సికింద్రాబాద్ నుంచి మొదలై గుంటూరు, విజయవాడ నగరాలకు కార్యాలయ పనివేళల సమయానికి చేరుకోగలిగే వెసులుబాటుతో పాటు సాయంత్రం విజయవాడ, గుంటూరు నుంచి బయల్దేరి రాత్రికి సికింద్రాబాద్‌కు చేరుకునే సదుపాయం కల్పిస్తుంది.

విశాఖను అనుసంధానిస్తే చక్కటి మార్గమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

ప్రత్యేక రైలు ప్రత్యేకతలు

సికింద్రాబాద్-గుంటూరు మధ్య తొలి నాన్ స్టాప్ రైలు. సికింద్రాబాద్-బెజవాడ మధ్య అతి వేగమైన సూపర్ ఫాస్ట్.

వేకువ జామునే సికింద్రాబాద్ నుంచి మొదలై గుంటూరు, విజయవాడ నగరాలకు కార్యాలయ పనివేళల సమయానికి చేరుకోగలిగే వెసులుబాటుతో పాటు సాయంత్రం విజయవాడ, గుంటూరు నుంచి బయల్దేరి రాత్రికి సికింద్రాబాద్‌కు చేరుకునే సదుపాయం కల్పిస్తుంది.

మరిన్ని రైళ్లు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రైల్వేశాఖ అన్ని విధాలా సహకరిస్తుందని కేంద్రరైల్వే మంత్రి సురేష్‌ప్రభు హామీ ఇచ్చారు. ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న తాను రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ ప్రాజెక్టులు వచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హైదరాబాదు నుంచి అన్నిరకాల కార్యకలాపాలు అమరావతికి తరలుతున్న నేపథ్యంలో అవసరానికి అనుగుణంగా మరిన్ని రైళ్లు ప్రవేశ పెడతామని చెప్పారు. ప్రస్తుతం ప్రారంభించిన కొత్త రైలు రెండు వారాల్లోనే కార్యరూపం దాల్చిందని గుర్తుచేశారు. మహబూబ్‌నగర్- డోన్(175 కి.మీ.), నేలపాడు-బీబీనగర్(243 కి.మీ.) డబ్లింగ్ పనులకు, విజయవాడ-గుంటూరు వయా అమరావతి(67 కి.మీ.) కొత్తలైనుకు సర్వే చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఢిల్లీ-చెన్నై మధ్య సరకు రవాణా మార్గం ఏర్పాటు కానుందని, ఖరగ్‌పూర్-విజయవాడ మార్గం ఇప్పటికే చేపట్టామన్నారు. రాష్ట్రంలో కృష్ణపట్నంతో పాటు కొత్తగా విశాఖ, కాకినాడల్లో ఒక్కోచోట రూ.300 కోట్లతో సరకు రవాణా కేంద్రాలు రానున్నాయని చెప్పారు. ఏపీలో రైల్వేల ప్రగతికి ప్రారంభించనున్న జాయింట్ వెంచర్ కంపెనీలు ప్రభుత్వ పర్యవేక్షణలో పని చేస్తాయన్నారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న ఏపీకి లాజిస్టిక్ ప్రాజెక్టులు చాలా అవసరమని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అన్నారు.

కృష్ణా పుష్కరాలకు 600 ప్రత్యేక రైళ్లు

కృష్ణా పుష్కరాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు 600 ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. అలాగే రద్దీకి అనుగుణంగా మరో రెండు ప్రత్యేక రైళ్లను అందుబాటులో ఉంచనున్నారు. యాత్రికులు రైల్వే టిక్కెట్లను కౌంటర్ల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా పుష్కర్ నగర్లోనే వాటిని ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా పుష్కరాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు, రైల్వే మంత్రి సురేష్ ప్రభు సమీక్షించారు. రైల్వే, ఏపీ ప్రభుత్వం పరస్పరం సమన్వయంతో సంయుక్త నియంత్రణ వ్యవస్థను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ప్రత్యామ్నాయాలతో ప్రణాళిక వ్యవస్థలు ఏర్పడనున్నాయి. రైల్వే అధికారులు ఏపీ పోలీసులతో సమన్వయంగా వ్యవహరించాలని మంత్రి సురేష్ ప్రభు ఆదేశించారు. భద్రతా ఏర్పాట్ల కోసం రెండు వేల కెమెరాలను ఏర్పాటుచేయనున్నారు. జులై 15 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని రైల్వే అధికారుల్ని ఆదేశించారు. విడతల వారీగా భక్తులు స్నానాలకు వెళ్లేలా చూడాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. 20 వేల మంది సిబ్బంది పారిశుద్ధ్య విధుల్లో పాల్గొననున్నారు. ఏపీ ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రతి వారం సమావేశం కావాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. భక్తులు సేద తీరేందుకు 26 వేల చదరపు మీటర్ల మేరకు టెంట్లు వేయాలని నిర్ణయించారు. రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికైన సురేష్ ప్రభు రైల్వే మంత్రిగా వుండటంతో రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి మహర్దశ పట్టనుందని చెప్పవచ్చు.

❖

రాష్ట్రం ఆదాయం ఆశాజనకం

2016-17లో రూ.55,477 కోట్ల ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అన్ని ఆదాయ సమ-ుపార్జిత శాఖలు కలిపి ఏప్రిల్, మే మాసాలకు గాను మొత్తం రూ.7050.80 కోట్ల ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాదికంటే ఇది 12.98 శాతం అధికం. అన్ని శాఖలు కలిపి 2016-17లో రూ.55,477 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యం. ఆదాయ సముపార్జిత ప్రభుత్వ శాఖలు మూస ధోరణిలో కాకుండా సాంకేతికతను జోడించి శాస్త్రీయ పద్ధతిలో మరింత విశ్లేషణాత్మకంగా నివేదికలను రూపొందించాలి.ఆరోగ్యకర సమాజమే లక్ష్యంగా ఆర్జన ఉండాలి.

- ముఖ్యమంత్రి చంద్రబాబు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమకూరుతున్న ఆదాయం ఆశాజనకంగా ఉంది. రెండేళ్ళలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అనుసరిస్తున్న జాగ్రత్తలు, సాంకేతిక వినియోగంతో ఆదాయంలో వృద్ధి కనిపిస్తోంది. రాష్ట్రానికి ఎక్కువగా సేవల రంగం నుంచే ఆదాయం వస్తోంది. . అందుకే "ఆదాయ సముపార్జిత ప్రభుత్వ శాఖలు మూస ధోరణిలో కాకుండా సాంకేతికతను జోడించి శాస్త్రీయ పద్ధతిలో మరింత విశ్లేషణాత్మకంగా నివేదికలను రూపొందించాలి. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వానికి సమకూరే ఆదాయంలో గతంతో పోల్చినప్పుడు ఎందుకు వ్యత్యాసాలు వుంటున్నాయో మరింత లోతుగా అధ్యయనం జరిపి సమగ్ర విశ్లేషణలతో కూడిన నివేదికలు తయారుచేయాలి. దానికోసం అవసరమైతే మైక్రోసాఫ్ట్ అనలిటిక్స్ వంటి ఆధునిక విధానాలను అనుసరించాలని," అని ఆర్థిక, రెవిన్యూ, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయా శాఖల అధికారులకు నిర్దేశించారు.

"ఎక్సైజ్ వంటి ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలు నిర్దేశించడం లేదు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని కోరుకుంటున్నందున ప్రజలలో క్రమంగా ఆ అలవాటును మాన్పించడం కోసం బాధ్యతయుతంగా నడుచుకోవాల్సివుంది. మద్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశమే లేనందున ఎట్టి పరిస్థితుల్లోనూ దిగువ స్థాయి అధికారులకు, వ్యాపారులకు లక్ష్యాలు ఇవ్వవద్దు. డిస్టిలరీల నుంచి స్టోరేజ్, విక్రయ కేంద్రాల వరకు మద్యం అమ్మకాల ప్రక్రియ మొత్తాన్ని ఆన్‌లైన్ చేశారు. ప్రతి వ్యక్తి తన ఆదాయంలో తాగుడుకు పెట్టే ఖర్చు పెరగడం ఎంతమాత్రం క్షేమదాయకం కాదు. అది అంతటితో ఆగకుండా ఆరోగ్య సంరక్షణకు పెట్టే ఖర్చును కూడా పెంచుతుందని," ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విశ్లేషించడం ఆయన సామాజిక స్పృహకి తార్కాణం.

ఆదాయ సముపార్జనలో 12.98 శాతం వృద్ధి

వాణిజ్య పన్నుల శాఖ ఆదాయం 2016-17లో మొదటి రెండు మాసాలకు గాను గత ఏడాది కంటే 10.10 శాతం వృద్ధితో రూ.5,256.58 కోట్లుగా వుంది. ఎక్సైజ్ శాఖ ఆదాయం గత ఏడాదితో పోల్చితే 48.50 శాతం వృద్ధితో రూ.432.40 కోట్లుగా వుంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.25 శాతం వృద్ధితో రూ.656.79 కోట్లు వుంది. రవాణాశాఖ 24.51 శాతం వృద్ధితో రూ.473.85 కోట్లు సముపార్జించింది. ల్యాండ్ రెవిన్యూశాఖ ఈ రెండు మాసాలకు 12.42శాతం వృద్ధితో రూ.52.40 కోట్ల ఆదాయాన్ని పొందింది.

అటవీశాఖ, భూగర్భ గనులశాఖలు ఈ రెండు నెలలలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడ్డాయి. అటవీశాఖకు రూ.7.42 కోట్లు ఆదాయం రాగా, భూగర్భ గనులశాఖకు రూ.171.37 కోట్లు వచ్చింది. అన్ని ఆదాయ సముపార్జిత శాఖలు కలిపి ఏప్రిల్, మే మాసాలకు గాను మొత్తం రూ.7050.80 కోట్ల ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాదికంటే ఇది 12.98 శాతం అధికం.

ల్యాండ్ రెవిన్యూశాఖలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యం రూ.831 కోట్లు కాగా, భూగర్భ గనుల శాఖ లక్ష్యం రూ.1705 కోట్లుగా వుంది. రవాణాశాఖ లక్ష్యం రూ.2554 కోట్లు కాగా, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యం రూ.5180 కోట్లుగా ఉంది. వాణిజ్యపన్నుల శాఖ రూ.38528 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఎక్సైజ్ శాఖ రూ.5756 కోట్లు, అటవీశాఖ రూ.922 కోట్లు సముపార్జించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాయి. అన్ని శాఖలు కలిపి రూ.55,477 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది.

❖

- ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి
- 2017జూన్ 2లోపు స్థానికత అమలుకు గడువు
- అమరావతి నుంచి పరిపాలనకు తొలగిన అడ్డంకి
- ఉద్యోగవర్గాల్లో వెల్లువెత్తిన ఆనందోత్సాహం

ఉద్యోగులు, ప్రజలకు అనుకూలంగా....

స్థానికతపై ఎట్టకేలకు రాష్ట్రపతి ఆమోదం

నవ్యాంధ్ర ప్రదేశ్‌లో గత రెండేళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న స్థానికత సమస్యకు ఎట్టకేలకు పరిష్కా రం లభించింది. ఉద్యోగులు, ప్రజల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టుదల, అంకితభావంతో చేసిన కృషి ఫలించింది. దీంతో ఉద్యోగ వర్గాల్లో ఆనందోత్సాహం వెల్లువెత్తుతోంది. ఏపీలో నెలకొన్న స్థానికత సమస్యకు చెందిన దస్త్రంపై భారత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, ప్రభుత్వ నిర్ణయానికి సానుకూలంగా సంతకం చేశారు. తదనంతరం కేంద్ర హోం మంత్రిత్వశాఖ జూన్10న గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది.

రాష్ట్ర విభజన జరిగిన తేదీ జూన్2, 2014 నుంచి మూడేళ్ల కాలపరిమితిలో అంటే 2017 జూన్ 2వ, తేదీ నాటికి ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి నవ్యాంధ్రకు తరలి వచ్చి స్థిరపడే వారికి ఈ స్థానికత ఉత్తర్వులు వర్తించనున్నాయి.

తెలంగాణ నుంచి నవ్యాంధ్రకు నిర్ణీత గడువులోపు తరలి వచ్చే ప్రభుత్వోద్యోగులు, ప్రజలంతా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఎక్కడ స్థిర పడాలనుకుంటే అక్కడ స్థానికత వెసులుబాటు వర్తిస్తుంది.

పిల్లల విద్య, ఉద్యోగాలలో స్థానికత ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తారు.

371(డి), క్లాజ్ 1,2లోని తనకు దఖలుపడిన అధికారాలకు లోబడి ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్రపతి ముఖర్జీ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. అంతేగాక ఏపీ విద్యాసంస్థల ఉత్తర్వులు, ఏపీ ప్రభుత్వ ఉపాధి ఉత్తర్వులను రాష్ట్రపతి సవరించి, కొత్తగా మరికొన్ని నిబంధనలు పొందుపరిచారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ గెజిట్‌నోటిఫికేషన్ జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల ప్రవేశాలలో నియంత్రణకు సంబంధించి, 1974లో జారీచేసిన ఉత్తర్వులు, అలాగే ఏపీ ఉద్యోగాలకు సంబంధించి 1974లో జారీచేసిన ఏపీ ప్రభుత్వ ఉపాధి (స్థానిక కేడర్ల వ్యవస్థ, ప్రత్యక్ష నియామక నియంత్రణ) ఉత్తర్వులలో మొదటి రెండు పేరాలతోపాటు అదనంగా మూడవ పేరాను చేర్చారు. తొలి రెండు పేరాలలో పొందుపరిచిన అంశాలతో సంబంధం లేకుండా 2014 జూన్ 2వ, తేదీ నుంచి మూడేళ్ల లోపు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏపీకి తరలివెళ్లిన వారు అక్కడ ఏ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకోవాలనుకుంటారో, ఆ ప్రాంత స్థానికునిగా వారిని గుర్తిస్తారు. వారంతా స్థానికులతో సరిసమానంగా గుర్తింపు పొందుతారు. అలాగే విద్య, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శకాలకు లోబడి రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు కానున్నాయి.

ఇదిలావుండగా, రాష్ట్రపతి ఉత్తర్వుల్లో విద్య, ఉపాధికి చెందిన ఉత్తర్వులను గతంలో పలుమార్లు సవరించిన దాఖలాలు ఉన్నాయి. ఈ ఉత్తర్వులను 1976 జూలై 19న ఒకసారి, మళ్లీ అదే ఏడు నవంబరు 25న మరోసారి సవరించారు. తాజాగా మూడో పర్యాయం మరొక సవరణ చేస్తూ స్థానికతపై ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం. కాగా ఉపాధి అవకాశాలకు చెందిన ఉత్తర్వులైతే ఇప్పటివరకు 16సార్లు సవరించారు. దీన్ని 1975 అక్టోబరు 18న తొలిసారి సవరించారు.

ఇదిలావుండగా, సమైక్యాంధ్రప్రదేశ్ విభజన తర్వాత హైదరాబాద్‌లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ఏపీ ప్రజలు, ఉద్యోగులు నవ్యాంధ్రప్రదేశ్ తరలి వెళ్లడంపై పెదవి విరుస్తూ వచ్చారు. వారంతా కేవలం స్థానికత సమస్యను దృష్టిలో పెట్టుకుని తీవ్ర కలవరం చెందుతూ వచ్చారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్(తెలంగాణ)నగరం నుంచి అమరావతికి(ఏపీ) తరలివెళ్తే తమ స్థానికత పరిస్థితి ఏంటి, తమ పిల్లల చదువులు, ఉద్యోగాల సంగతేంటని ప్రభుత్వోద్యోగులు, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి స్థానికతపై ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ముందస్తు భరోసా ఇచ్చారు. 2017 జూన్2వ, తేదీ నాటికి హైదరాబాద్ నుంచి ఎవరైతే నవ్యాంధ్రకు తరలి వస్తారో వారందరినీ నవ్యాంధ్ర రాష్ట్రం స్థానికులుగా గుర్తించబడతారని ప్రకటించారు. స్థానికత ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రిమండలి కూడ ఆమోదం తెలిపింది. తదనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపారు.

ఉద్యోగులకు అండగా నిలిచిన చంద్రన్న

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వోద్యోగుల కోరిన సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తూ వారికి అండగా నిలవడం అభినందనీయం. వారానికి ఐదురోజుల పనిదినాల కల్పన, హైదరాబాద్ నగరంలో ఇస్తున్నట్టే అమరావతికి తరలివెళ్లే ఉద్యోగులకు కూడ 30శాతం ఇంటి అద్దె అలవెన్స్ ఇవ్వడం, అరవై ఏళ్ల పదవీవిరమణ వెసులుబాటు కల్పించారు. అమరావతికి తరలి వెళ్లే ఉద్యోగులు వసతి సదుపాయం వెతుక్కోవడానికి వీలుగా మూడు పనిదినాలు ప్రభుత్వ సెలవుగా ప్రకటించారు.

అంతేగాక ఇపుడు తాజాగా ఉద్యోగులు, ప్రజల భవిష్యత్‌కు సంబంధించిన స్థానికత అంశాన్ని పరిష్కరించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక పాత్ర పోషించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు కేంద్రంపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చి, స్థానికత సమస్యకు పరిష్కారం చూపడంలో కృతకృత్యులయ్యారు. వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇక జూన్ 27 నుంచి అమరావతి నుంచి పరిపాలన సాగించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం నెరవేరినట్టే. స్థానికత అంశంపై ఉద్యోగులకు, ప్రజలకు అనుకూలంగా రాష్ట్రపతి ఉత్తర్వులు జారీకావడంపట్ల ఉద్యోగ, ప్రజాసంఘాలన్నీ తమ హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

❖

రాష్ట్ర పండుగగా రంజాన్

మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి



- మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి
- అన్ని జిల్లా కేంద్రాల్లో ఇఫ్తార్ విందు ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు
- రాష్ట్రంలోని 11 లక్షల పేద ముస్లింలకు చంద్రన్న రంజాన్ తోఫా
- మసీదుల మరమ్మతులు, వసతుల కల్పనకు రూ.3.5 (మూడున్నర) కోట్ల నిధులు

పేద మైనార్టీ ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర సమాచార, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 11 లక్షల తెల్లకార్డుదారులైన పేద మైనార్టీ కుటుంబాలకు చంద్రన్న రంజాన్ తోఫా కింద ఒక్కో కార్డుదారుకు 5 కిలోల గోధుమ పిండి, 2 కిలోల సేమియా, కిలో పంచదార, వంద గ్రాముల నెయ్యితో కూడిన బ్యాగును జూలై ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్నట్లు మంత్రి డా. పల్లె తెలిపారు. ఒకవేళ అర్హులై ఉండి.. చంద్రన్న రంజాన్ కానుక జాబితాలో పేరు లేకపోతే... అలాంటి వారు డీలర్ల వద్ద పేర్లు నమోదు చేసుకుంటే, వారికి కూడా పంపిణీ చేయనున్నట్లు మంత్రి పల్లె చెప్పారు. చంద్రన్న రంజాన్ తోఫాకు ముస్లింలు, దూదేకుల కులస్తులు కూడా అర్హులుగానే పరిగణిస్తామన్నారు. రంజాన్‌తోపాటు, సంక్రాంతి పండుగకు పేదలందరికీ వర్తించే సంక్రాంతి కానుక కూడా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంటే ఏడాదిలో రెండుసార్లు మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం కానుక ఇస్తోందన్నారు. వెనుకబడిన ముస్లిం మైనార్టీలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ఉద్దేశమని మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి తెలిపారు.

రంజాన్ మాసం సందర్భంగా ఇప్పటికే ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకు కార్యాలయాలనుంచి ఇంటికి వెళ్లే వెసులుబాటు కల్పించామని, అలాగే రాష్ట్రంలోని మసీదుల మ-రమ్మతులు, తాగునీటి సౌకర్యం, టాయ్ లెట్లు, సున్నం వేయడం, ఇతర అవసరాల కోసం ఈ ఏడాది రెండున్నర కోట్లు, గత ఏడాది మిగిలిన రూ.75 లక్షలతో కలిపి మూడున్నర కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. అంతేగాక ముస్లిం మైనార్టీల విద్య, ఉపాధి కోసం, స్కిల్ డెవలప్ మెంట్ కోసం బీసీ స్టడీ సర్కిళ్లలాగే మైనార్టీ లకు రాష్ట్రంలో 6 స్టడీ సెంటర్లుఏర్పాటు చేశామన్నారు. ఇటీవలే మైనార్టీ నిరుద్యోగుల కోసం విజయవాడలో జాబ్ మేళా నిర్వహించి, ఒకే రోజు 600 మందికి పోస్టింగులు ఇప్పించామన్నారు. కేంద్ర నిధులతోపాటు రాష్ట్ర నిధులతో మైనార్టీల కోసం పలు చోట్ల ఇప్పటికే హాస్టళ్లు, స్కూళ్లు, ఐటిఐలు, షాదిఖానాలు విరివిగా కట్టించామని, ..ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నవ్యాంధ్రలో ఉమ్మడి ఏపీ బడ్జెట్ కంటే మైనార్టీల సంక్షేమానికి ఈ ఏడాది 85 శాతం అధికంగా రూ. 710 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో ముస్లిం మైనార్టీల రిజర్వేషన్ పరిరక్షణకు కృషి చేస్తున్నామని, వీటికి తోడు మైనార్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, పేద ముస్లిం యువతుల వివాహానికి దుల్హన్ కింద 50 వేలు.. కడప , విజయవాడల్లో హజ్ హౌజ్ లు నిర్మిస్తున్నామన్నారు. కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

❖

కృష్ణవేణీ పుష్కరాలు

కృష్ణా పుష్కరాలు కావు

ఇది 'కృష్ణవేణీ' నది గాని కృష్ణానది కాదు. ఈ విషయము తెలుసుకునే ముందు కొంత పూర్వచరిత్ర తెలుసుకోవలసి ఉంది. మన దేశ పశ్చిమ కనుమలలో సహ్యాద్రిలో మహాబలేశ్వరంలో 'కృష్ణ అంశతో జన్మించింది 'కృష్ణానది'. అదే సహ్యాద్రిలో పరమేశ్వర అంశతో వేణీనది అవతరించింది. ఎప్పుడైతే కృష్ణ, వేణీ అన్న రెండు నదులు కలిసి 'కృష్ణవేణి' నదిగా అవతరించిందో అప్పుడే ఆ రెండు నదులు వాటి ఆరంభ స్థానం నుంచి అవి సంగమించు వరకు మాత్రమే పరిమితమై వాటి వాటి పేర్లతో ఆయా స్థానాలలో మాత్రమే వ్యవహరించ బడతాయి. ఆ రెండు కలిసిన 'కృష్ణవేణీ' నది మాత్రం తూర్పున సాగర సంగమం చేయు వరకు 'కృష్ణవేణీ' మహానదిగా వ్యవహరించబడుతుంది. ఆవిధంగా ఆవిర్భవించిన 'కృష్ణవేణీ' మహానది మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రయాణించి చివరకు మన ఆంధ్రప్రదేశములో ప్రవేశించి పలు జిల్లాలను పావనం చేస్తూ చివరకు దివిసీమలో వైష్ణవ క్షేత్రమగు 'హంసలదీవి'లో సాగర సంగమం చేస్తున్నది. ఇది అతి ప్రాచీనమైన మహానది ఎంత ప్రాచీ-నమైనదంటే 'రామాయణకాలం' కంటే అత్యంత ప్రాచీన కాలము నుండి ఉంది.


వాల్మీకి రామాయణంలో సుగ్రీవుడు సీతాన్వేషణ నిమిత్తం, హనుమదాదులకు దక్షిణ దిక్కున వెతకవలసిన తావులను సూచిస్తూ కిష్కింధకాండలో 39వ సర్గలో 9వ శ్లోకములో

తతోగోదావరీ రమ్యాం కృష్ణవేణీ మహానదీమ్।
వరదాంచ మహాభాగం మహోరగ నిషేవితామ్॥

అని గోదావరి, కృష్ణవేణీ నదులను మహానదులుగా పేర్కొన్నారు. రామాయణంలో పేర్కొన్నందున కృష్ణవేణీ నది రామాయణ కాలముకంటే అత్యంత ప్రాచీన కాలమునందుండి యున్నట్లు స్పష్టపడుతోంది.

ఆనాటి నుండి నేటి వరకు మన శాస్త్ర, పురాణేతిహాసములలో, కవుల కావ్యములలో, పుష్కర ఆగమన, ఆచరణ, సస్నాన విధి విధానములలో దేవతార్చనలో 'కృష్ణవేణీ' నదిగానే నేటికినీ వ్యవహరించబడుతుంది.

కానీ నేడు మన రాష్ట్రంలో వాడుకలో ప్రజలు, ప్రభుత్వం, పత్రికలు, ప్రచార సాధనాలు కూడా సర్వే సర్వత్ర వాడుకలో 'కృష్ణా పుష్కరాలు' అని వ్యవహరిస్తున్నారు. అదేమీ తప్పుకాదు కానీ దాని ప్రాచీన నామము 'కృష్ణవేణీ' నది అన్న దాని పుట్టుక పేరు మరచిపోతున్నారు. అందువలన 'కృష్ణవేణీ నది అన్న పేరును వాడుకలోనికి తేవలసిన ఆవశ్యకత మన ప్రభుత్వంపైనే కాకుండా 'కృష్ణవేణీ' పరివాహక ప్రాంత రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలపైన కూడా ఎంతైనా ఉన్నది. పాశ్చాత్యుల పరిపాలనా కాలములో ఆనాటి ప్రభుత్వ రికార్డులలో పట్టణ, నగర, నదుల పేర్లు వారికి తెలిసో, తెలియకో బుద్ధిపూర్వకముగానో మన దేశ చరిత్రను వక్రీకరించినట్లుగానే వాటి పేర్లు కూడా మార్చి ఉండవచ్చు. ఆవిధంగా కృష్ణవేణీ నది పేరు వ్రాయడంలో 'కృష్ణానది' అని రాసి యుండవచ్చు. అందువలననే వారి ఆలోచనలకు అనుగుణంగా తయారైన



దేశ పటములలో 'కృష్ణానది' అని ఉన్నదే కానీ 'కృష్ణవేణీ' నది అని ఎక్కడా కనిపించదు. కృష్ణవేణీ అన్నదాని ప్రాచీన పుట్టుక పేరును చట్టబద్ధంగా మనదేశ ప్రజలలో తిరిగి ప్రచారంలో తేవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

కృష్ణవేణీ అన్నదాని ప్రాచీన పుట్టుక పేరును తిరిగి అధికారికంగా దేశంలోను, దేశ పటముల్లోనూ నిలుపుకోవలసిన బాధ్యత, మన దేశ ప్రజలలో ప్రచారమొనరించ వలసిన ఆవశ్యకత మన కేంద్ర ప్రభుత్వం పైన కృష్ణానది పరివాహక రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వారిపైన ఎంతైనా ఉన్నది. అందుకు ఈ పుష్కర సంవత్సరం నుండి ఆ పనికి శుభారంభం చేయగలందులకు వారిని కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది 'కృష్ణవేణీ' నది గాని కృష్ణానది కాదు. 'కృష్ణా' అనునది దాని పర్యాయపదమే. పర్యాయ పదము ఎప్పుడూ 'అధికార నామము' కాబోదు.

కనుక ఇకపై 'కృష్ణవేణీ నది' పుష్కరాలని సర్వేసర్వత్రా వ్యవహరించవలసిందిగా అందరికీ వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

– డాక్టర్ కోట నిత్యానంద శాస్త్రి

నైజీరియా హైకమిషనర్‌గా నాగభూషణంరెడ్డి

- కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి నాగభూషణంరెడ్డిని నైజీరియా దేశంలో భారత ప్రభుత్వం తరఫున హైకమిషనర్‌గా కేంద్రం నియమించింది. నాగభూషణంరెడ్డి ప్రస్తుతం స్విడ్జర్లాండ్‌లోని జెనీవాలో పనిచేస్తున్నారు. ఈయనకు అరుదైన అవకాశం దక్కినందుకు తెలుగుజాతి గర్వపడుతోంది. నాగభూషణంరెడ్డి బిట్స్ పిలానీలో ఇంజనీరింగ్ చదువుకుని, ముంబై ఐఐటీలో ఎంటెక్ పూర్తిచేశారు. అఖిలభారత సర్వీసు పరీక్షలకు హాజరై, ఇండియన్ ఫారన్ సర్వీసుకు ఎంపికయ్యారు. శిక్షణ పూర్తికాగానే భారత విదేశాంగశాఖలో ఢిల్లీలో ఉద్యోగం వచ్చింది. అనంతరం ఇండోనేషియా, లావోస్, అమెరికా, మలేషియా, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలలో భారత ప్రభుత్వం తరఫున విధులు నిర్వహించారు.

పీపీపీ పద్ధతిలోనే పర్యాటక ప్రాజెక్టులు

- నవ్యాంధ్రలోని పర్యాటకాభివృద్ధిలో పెట్టుబడులు ఆకర్షించేందుకు పర్యాటక అభివృద్ధికోసం లీజు రూపంలో నూతన భూకేటాయింపుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై పర్యాటక ప్రాజెక్టులలన్నింటికీ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపి) విధానంలోనే భూములు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే బిడ్డింగ్‌లో ఏ గుత్తేదారు ఎక్కువ విలువ కేటాయిస్తే వారికే ఆ భూమి దఖలు పరచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహించి, పెద్దఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు రాబట్టాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం భూకేటాయింపుల్లో కొంత వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ప్రాజెక్టు దక్కించుకునే గుత్తేదారు ప్రాజెక్టు విలువలో 2.5 శాతం బ్యాంకు గ్యారంటీగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే భూమి లీజును ప్రతీ ఏటా ఐదు శాతం వంతున పెంచనున్నారు. భూమి లీజు కాలపరిమితి గరిష్ఠంగా 33 ఏళ్ల వరకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏకగ్రీవంగా ఎన్నికైన సురేష్ ప్రభు

- తెలుగుదేశంపార్టీ మద్దతుతో రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభు, జూన్3న ఏపీ అసెంబ్లీ కార్యదర్శి సత్యనారాయణ నుంచి ఎన్నిక ధ్రువీకరణ పత్రం స్వీకరించారు. ఈయనతోపాటు టిడిపి అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర మంత్రి సుజనాచౌదరి, మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ కూడ ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సురేష్ ప్రభు మాట్లాడుతూ నవ్యాంధ్రలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సలహాలు, సూచనలు తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతానన్నారు.

విశాఖలో అంతర్జాతీయ సదస్సులు

- విశాఖపట్నం నగరంలో త్వరలో రెండు అంతర్జాతీయ సదస్సులు జరగబోతున్నాయి. వచ్చే సెప్టెంబర్ నెలలో బ్రిక్స్(బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సదస్సు విశాఖపట్నంలో జరగనున్నది. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఎం వెంకయ్యనాయుడు సూచనల మేరకు ఈ సదస్సును విశాఖలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సదస్సులో పట్టణాభివృద్ధిపై రెండు రోజులపాటు చర్చ జరుగనున్నది. అయితే సదస్సును ఏ తేదీలో నిర్వహించాలన్నది ఇంకా నిర్ణయించాల్సి ఉంది. అలాగే భారతీయ సముద్ర ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ(ఎంపెడా), కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో వచ్చే సెప్టెంబరు 23 నుంచి విశాఖపట్నంలో మూడు రోజులపాటు అంతర్జాతీయ సముద్ర ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించనున్నారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ చొరవతోనే ఈ సదస్సు విశాఖపట్నంలో జరుగబోతోంది.

జూలై నెలాఖరుకు ఫైబర్ గ్రిడ్‌కు శ్రీకారం

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫైబర్‌గ్రిడ్ కార్పొరేషన్ ప్రాజెక్టును వచ్చే జూలై నెలాఖారు నాటికి కార్యరూపంలో పెట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 32,500 కి.మీ. పొడవులో కేబుల్ లైను వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇంతవరకు 16వేల కి.మీ దూరంలో కేబుల్ లైన్లు ఏర్పాటు చేయగలిగారు. రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలన్నింటికీ నెలకు రూ.149లకే టీవి, ఇంటర్నెట్, టెలీఫోన్ సౌకర్యాలు కల్పించాలన్నది ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం.

ఉద్యోగులకు 30శాతం హెచ్ఆర్ఏ

- హైదరాబాద్ నుంచి నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతి ప్రాంతానికి తరలివెళ్లే ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) కింద వారి మూల వేతనంలో 30శాతం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఆయన ఆదేశాలకు లోబడి ఆర్థికశాఖ అధికారులు ఉత్తర్వులు కూడ జారీ చేశారు. అయితే ఈ అద్దె అలవెన్స్ గరిష్ఠంగా రూ.20వేలకు మించకుండా, ఒక ఏడాదిపాటు ఈ సదుపాయం ఉద్యోగులకు వర్తింపజేస్తారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధి నుంచి అమరావతికి తరలి వెళ్లే సచివాలయం, వివిధ శాఖాధిపతుల కార్యాలయాల ఉద్యోగులకు మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుంది.

టీటీడి సభ్యునిగా అరికెల ప్రమాణం

- తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి) ధర్మకర్తల మండలి సభ్యునిగా నియమితులైన తెలంగాణ టిడిపి నేత అరికెల నర్సారెడ్డి శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రమాణస్వీకారం చేశారు.

అమరావతి బస్సులో నచ్చిన సినిమా

- ఏపీఎస్సార్టీసీ ఆధ్వర్యంలో అమరావతి పేరుతో నడుస్తున్న లగ్జరీ బస్సుల్లో ప్రయాణీకులు తమకు నచ్చిన సినిమాలు వీక్షించవచ్చు. లైవ్ టీవీ ఛానెళ్లను కూడ చూడొచ్చు. ఈ వినోద సేవలు వినియోగించుకున్నందుకు ప్రయాణీకులపై అదనపు ఛార్జీలేవీ ఉండవు. విజయవాడ - హైదరాబాద్ నగరాల మధ్య ప్రయోగాత్మకంగా నాలుగు లగ్జరీ బస్సులను నడపాలని ఆర్టీసీ సంస్థ నిర్ణయించింది. ఈ నాలుగు బస్సులు ట్రిప్పుల ప్రకారమైతే పది సర్వీసులు అవుతాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అమరావతి పేరుతో మొత్తం 40 బస్సులు నడుస్తున్నాయి. వీటిలో విజయవాడ-తిరుపతి, విజయవాడ-విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, విజయవాడ-బెంగళూరు, తిరుపతి-హైదరాబాద్, నెల్లూరు-హైదరాబాద్ మార్గాల్లో ఈ తరహా బస్సులు నడుస్తున్నాయి. ఈ మార్గాల బస్సుల్లో కూడ దశలవారీగా లైవ్ టీవి ఛానల్ సౌకర్యం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్ల సమయంలోనే మ్యుటేషన్లు

- నవ్యాంధ్రలోని మున్సిపాలిటీల పరిధిలో గల ఆస్తుల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల సందర్భంలోనే ఆటోమేటెడ్ మ్యుటేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మ్యుటేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందుల నుంచి వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. రిజిస్ట్రేషన్ల సమయంలోనే మ్యుటేషన్ ఫీజును సబ్ రిజిస్ట్రార్లు వసూలు చేసి, ఆ నగదును సంబంధిత మున్సిపాలిటీలకు బదలాయిస్తారు. ఈ మేరకు మున్సి పల్ పరిపాలనాశాఖ ముఖ్యకార్యదర్శి కరికల్ వలవన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏపీ భవన్ ఉద్యోగులకూ ఐదే పనిదినాలు

- దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో పనిచేస్తున్న నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూడ వారానికి ఐదు పనిదినాలే వర్తింపజేశారు. ఉద్యోగుల పని దినాలను వారానికి

ఐదు రోజులకు కుదిస్తూ ఏపీ భవన్ రెసిడెన్షియల్ కమిషనర్ అనీల్‌కుమార్ సింఘాల్ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉద్యోగులు పనిచేయాల్సిఉంటుంది.

ఆర్టీసీ ఉద్యోగులకూ ఐదు దినాలే....

◆ నవ్యాంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సరిసమానంగా హైదరాబాద్ నుంచి విజయవాడ (అమరావతి)కి తరలి వచ్చే ఆర్టీసీ కార్పొరేట్ ఉద్యోగులకు సైతం వారానికి ఐదురోజులే పనిదినాలుగా నిర్ణయిస్తూ ఆర్టీసీ ఎండి ఎన్ సాంబశివరావు ఉత్తర్వులు జారీచేశారు. ఐదు రోజుల పనిదినాల వర్తింపు పట్ల ఆర్టీసీ ఉద్యోగ సంఘాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

పుర పాఠశాలల్లో ఐఐటీ ఫౌండేషన్ కోర్సు

◆ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల పరిధిలోని పాఠశాలల్లో జులై 15వ తేదీ నుంచి ఐఐటీ ఫౌండేషన్ కోర్సును ప్రారంభించనున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఐఐటీ ఫౌండేషన్ కోర్సుకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఈ ఏడాది వేసవిలో 18,800 మంది విద్యార్థులు ఈ కోర్సులో శిక్షణ పొందారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు, చురుకైన విద్యార్థులు ఉన్నప్పటికీ వారికి ర్యాంకులు రావడం లేదని.. వ్యవస్థలో స్వల్ప మార్పులు చేస్తే ఈ సమస్యను అధిగమించవచ్చన్నది తన భావనని చెప్పారు. ఈ నేపథ్యంలోనే అన్ని పురపాలక పాఠశాలల్లో ఐఐటీ ఫౌండేషన్ కోర్సును ప్రవేశపెడుతున్నామన్నారు.

గన్నవరంలో ఆర్టీసీ శిక్షణ అకాడమీ

◆ గన్నవరంలో శిక్షణ అకాడమీని ఏర్పాటుచేయాలని ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించే భవనాలకు త్వరలో శంకుస్థాపన చేసారు. ఉమ్మడి ఏపీఎస్ ఆర్టీసీకి హైదరాబాద్ హకీంపేటలో అకాడమీ ఉంది. విభజన నేపథ్యంలో.. ఏపీలో సొంత అకాడమీ ఏర్పాటు చేసుకోవాలని సంస్థ నిర్ణయించింది. గన్నవరంలో జోనల్ ట్రైనింగ్ కళాశాల ఇప్పటికే ఉంది. ఇందులో డ్రైవర్లకు శిక్షణ ఇస్తుంటారు. దాన్నే శిక్షణ అకాడమీగా అభివృద్ధి చేయాలని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ సాంబశివరావు నిర్ణయించారు. నూతనంగా ఏర్పాటుచేసే అకాడమీకి 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్‌సేఫ్టీ'గా ఆర్టీసీ నామకరణ చేసింది.

గుత్తేదారులుగా గిరిజన యువత

◆ గిరిజన ప్రాంతాల్లో చిన్నచిన్న నిర్మాణ పనులను.. గిరిజన యువత చేపట్టేందుకు వీలుగా త్వరలో మార్గదర్శకాలు రానున్నాయని మంత్రి రావెల కిషోర్‌బాబు ప్రకటించారు. బీటీ రోడ్ల నిర్మాణం, చెరువుల్లో పూడికతీత, పైపులైన్ల ఏర్పాటు, భూమి సర్వే తదితర పనులను సొంతంగా చేపట్టడానికి వీలుగా 29 మంది గిరిజన యువతీయువకులకు హైదరాబాద్‌లోని జాతీయ నిర్మాణ అకాడమీ(న్యాక్)లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శిక్షణ ఇప్పించింది. వీరు అర్హత గుత్తేదారులు (ఎఫ్-గ్రేడు) గా ప్రభుత్వం వద్ద నమోదయ్యారని, వీరికి ఈ మేరకు లైసెన్సు వచ్చిందని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమశాఖ (ఇంజినీరింగ్ విభాగం), రహదారులు-భవనాలు, ప్రజాపనులు, నీటిపారుదల, ప్రజారోగ్యం, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి వీరు పనులు చేపడతారని తెలిపారు. ఒక్కో అభ్యర్థి శిక్షణకు ప్రభుత్వం రూ.1.25 లక్షలు ఖర్చు పెట్టిందని చెప్పారు. వీరిలో 19 మంది ఇంజినీరింగ్ పట్టభద్రులు ఉన్నట్లు తెలిపారు.

అసైన్డ్ భూములకీ పూర్తి పరిహారం

◆ సాగునీటి ప్రాజెక్టుల కోసమో, రహదారుల విస్తరణకో మరే ప్రజా అవసరాలకో భూములు సేకరించినప్పుడు అసైన్డ్ భూములకు పరిహారం అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంది. ఇక నుంచి వాటికీ పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి జె.సి.శర్మ ఉత్తర్వులు విడుదల చేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం భూసేకరణ సమయంలో అసైన్డ్ భూములకీ 2013 భూసేకరణ చట్టానికి లోబడి పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సమీక్షలో అసైన్డ్ భూములకు పరిహారం చెల్లింపుపై చర్చ జరిగింది. సేకరణ ద్వారా భూములు కోల్పోయిన డి-పట్టా కలిగిన వాళ్లకీ తగిన పరిహారం ఇవ్వడంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా రెవెన్యూ శాఖ కసరత్తు తయారుచేసి 2013 భూసేకరణ చట్టం పరిధిలోకి అసైన్డ్ భూములన్నవారినీ చేర్చింది. తద్వారా వీరినీ భూయజమానులుగా గుర్తిస్తూ పూర్తి పరిహారం ఇచ్చే వెసులుబాటుని తీసుకొచ్చింది.

గొల్లపూడిలో పరిశ్రమల శాఖ

◆ పరిశ్రమలశాఖ రాష్ట్ర కార్యాలయాన్ని విజయవాడకు సమీపంలోని గొల్లపూడిలో ఓ ప్రైవేటు భవనంలో ప్రారంభించారు. ఇక ఇక్కడి నుంచే పరిశ్రమలశాఖ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు ఆ శాఖ రాష్ట్ర సంచాలకులు బాలకిశోర్ తెలిపారు.

నూతన విద్యాసంవత్సరంలో కొత్తకోర్సులు

◆ 2016-17 విద్యాసంవత్సరం నుంచి విశ్వవిద్యాలయంలో ఆక్వాకల్చర్, వాటర్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి నూతన కోర్సులు ప్రవేశపెడుతున్నామని కృష్ణావిశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రామకృష్ణారావు అన్నారు. అధ్యాపకులకు, విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరువిధానాన్ని ప్రవేశపెడుతున్నామని, దీనికి ఆధార్‌ను కూడా లింక్ చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీలో మీడియాహౌస్‌ను ఈ విద్యాసంవత్సరం నుంచి ఏర్పాటుచేస్తామని చెప్పారు. కృష్ణా నూతన విశ్వవిద్యాలయం అయినప్పటికీ దాని పరిధిలోని 161 కళాశాలలను సమన్వయపరచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ నూతన భవన నిర్మాణపనులు రూ.70 కోట్లతో చేపడుతున్నామనీ, అకడమిక్‌బ్లాక్, అడ్మిస్ట్రేటివ్ బ్లాక్‌లను నిర్మించడంతో పాటు మౌలికవసతులు సమకూర్చుకునేందుకు కృషిచేస్తున్నామని వివరించారు.

పాస్‌పోర్టు లఘు కేంద్రం ప్రారంభం

◆ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో పాస్‌పోర్టు లఘు కేంద్రాన్ని విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్నారని, వారితో పాటు విద్యార్థులు, ఆక్వా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇన్నాళ్లూ విజయవాడ, విశాఖ, తిరుపతి వెళ్లి పాస్‌పోర్టు పొందాల్సి వచ్చేదని, ఇకపై ఆ పని లేకుండా భీమవరంలో సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలియజేశారు.

ఐదు నెలల్లో ఈఎస్ఐ ఆసుపత్రి పూర్తి

◆ ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల కోసం విజయవాడలో ఏర్పాటుచేస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణాన్ని 5 నెలల్లో పూర్తి చేస్తామని సంస్థ ఎండీ సాంబశివరావు తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి శివారు దుర్గాపురంలో ఆర్టీసీ అకాడమి భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి సంస్థలో పని చేస్తున్న ప్రతి కార్మికుడి నుంచి రూ.100 చొప్పున సేకరిస్తున్నామని తద్వారా ఏడాదికి రూ.7 కోట్లు పోగవుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్లు అవుతుందన్నారు. ❖

తొలగిపోతున్న తెలుగు పదాలు

(గత మాసం తరువాయి)

అంకె వన్నియ

'అంకె వన్నియ' (అంకెము+ వన్నియ) లేక 'అంక వన్నె' అనే పదాలు సమానార్థకాలే. ఒక గుర్రం మీద స్వారీ కోసం దాని వీపు మీద జీను (saddle) అనే ఒక సీటు



వేస్తారు. ఆ జీను మీదికి ఎక్కి కూర్చొనడానికి జీనుకు రెండువైపులా కాలు ఉంచి ఎక్కే లోహపు రికాబులు ఉంటాయి. ఈ రికాబు లేక రకాబు(stirrup) నే తెలుగులో అంకె వన్నియ అంటాం. గుర్రానికి రెండు ప్రక్కలా జీను నుంచి రెండు అంకె వన్నియలు వేళ్ళాడుతుంటాయి. ఈ జీనులనూ, అంకె వన్నియలనూ కొందరు రాజులు విలాసంగా వాటిలో మణులు పొదిగి కూడా చేయించుకునేవారు. కంకంటి పాపరాజు తన 'ఉత్తర రామాయణము' లోని ఓ పద్యంలో 'గోమేధికంబుల కొమరొందు కళ్ళెంబు వజ్రాల మేలంకె వన్నియలును' అని పేర్కొన్నాడు.

అంకోలము

ఇది ఊడుగు లేక ఊడగ చెట్టుకు మరో పేరు. దీని శాస్త్రీయ నామం ఎలాంజియం సాల్విఫోలియం (Alangium salvifolium). ఇది ఎలాంజియేసీ (Alangiaceae) కుటుంబానికి చెందినది. ఈ చెట్టు పళ్ళు తింటే కళ్ళకు మంచిది. ఇవి విరేచనం కలిస్తాయి. విషాలను హరిస్తాయి. వీటి గింజలను అరగదీసి కొబ్బరినూనెతో కలిపి రాస్తే చర్మరోగాలు, సెగగడ్డలు నయమౌతాయి. ఈ చెట్టు ఆకులను కీళ్ళ సవాయిలో మలాం పట్టీగా వేస్తారు. అలాగే కొంచెం కారంగా, చేదుగా ఉండే ఊడుగు వేరు రసం విషాలను హరిస్తుంది. విరేచనకారి కూడా.

అంగ బిల్ల

దీనినే 'అంగ బిళ్ళ' లేక 'సిగ్గు బిళ్ళ' లేక 'లజ్జ బిళ్ళ' అని కూడా అంటారు. ఆడపిల్లలకి చిన్నప్పుడు మర్మాంగం కనుపించకుండా మొలతాడుకు వేళ్ళాడగట్టే బంగారు లేక వెండి బిళ్ళ ఇది.

అంచయాన

హంసను 'అంచ' అనికూడా అంటాం. రాజ హంసను 'రాయంచ' అంటాం. హంస వంటి నడక కలిగిన స్త్రీని 'అంచయాన' అంటాం. ఒక స్త్రీ అందమైన నడకను కవులు తరచు హంస నడకతో పోలుస్తారు. 'నిలువవే వాలు కనులదానా.. వయారి హంస నడకదానా..' అంటూ సాగే 'ఇల్లరికం' చిత్రంలోని ఘంటసాల పాట అందరం విన్నదే. అలాగే 'మాయాబజార్' చిత్రంలో విదూషకులు ఉత్తరకుమారుడికి శశిరేఖ నడకను 'చకచక్కని నడక' అని వర్ణిస్తూ 'హంసవారణ గామ్యాం' (హంస మరియు ఏనుగు నడకలవలె ఠీవీగా ఉండే నడక కలిగినది) అంటారు. మదించిన ఏనుగు



నడకలాగా ఠీవిగా నడిచే స్త్రీని 'మదేభ యాన' (మద+ ఇభ– మదేభ అంటే మదించిన ఏనుగులా నడిచేది) అంటారు.

అంచ రౌతు

అంచ రౌతు లేక అంచ రవుతు అంటే బ్రహ్మ. ఈ పదానికి హంసను వాహనంగా కలిగినవాడు అని అర్థం. హంసను వాహనంగా కలవాడు కనుకనే బ్రహ్మను ఇంకా అంచగుర్రపు జోదు(హంస వాహనంగా కలిగిన యోధుడు), అంచబాబా, అంచ ఏనుగు మావంతు(హంస అనే ఏనుగుకు మావటి) వంటి పలు పేర్లతో పిలుస్తారు. పద్మం నుంచి పుట్టిన కారణంగా బ్రహ్మను అంభోజయోని, అబ్జయోని, తమ్మిచూలి (తామరపూవునుంచి పుట్టినవాడు), పద్మభవుడు వంటి పేర్లతోనూ, నాలుగు ముఖాలు కలిగివున్న కారణంగా చతురాననుడు, చతురాస్యుడు, నలుమోము దేవర, నలువ వంటి పలు పేర్లతోనూ పిలుస్తారు.

అంజిక

అంజిక అంటే వెరపు, భయము. 'అంజు' అంటే 'భయపడు' అని అర్థం. 'అంజాయించు' అన్నా, 'అంజు' అన్నా 'భయపడడం' అనే అర్థంతోపాటు, 'సందేహించు', 'తటపటాయించు' అనే అర్థమూ ఉంది. గౌరన రాసిన 'హరిశ్చంద్రోపాఖ్యానము'



ద్విపదకావ్యంలో 'గంజాయి తినేనేమి, కలుద్రావేనేమి, అంజక ధనమిచ్చు అతడె నా మెచ్చు' అనే ప్రయోగం చేశాడు.(గంజాయి తినేవాడయినా, కల్లు తాగేవాడయినా – ఎలాంటి తటపటాయింపు లేకుండా నాకు ధనం ఎవడు ఇస్తాడో అతడినే నేను ఇష్టపడతాను అని దీని భావం)

అంట్రింత

'అంట్రింత' అన్నా 'అంటిస' అన్నా అదోరకం గడ్డి. ఆంగ్లంలో దీనిని Bur - grass అంటారు. దీని కంకిలో ఉండే గింజల పై భాగం గరుకుగా ఉండి, అవి ఏదైనా వస్త్రాలకు తగిలితే వాటికి పట్టుకుంటాయి. ఇలా అతుక్కునే గింజలుగల గడ్డి మొక్కలకు Stick tight (దీనినే Cleavers, Bed Straw లేక Goose Grass అని పలు పేర్లతో పిలుస్తారు) ఒక ఉదాహరణ కాగా Cocklebur (మరుల మాతంగి– Xanthium strumarium) అనే మరో మొక్క మెత్తటి ముళ్ళున్న కాయలు జంతువుల శరీరం మీద గుచ్చుకోవడం ద్వారా ఒకచోటి నుంచి మరొక చోటికి విత్తనవ్యాప్తి చేసుకుంటాయి. ఈ ముళ్ళకాయలు జుట్టులో చిక్కుకుపోవడం కారణంగా వీటిని 'జుట్టుచిక్కు కాయలు' అని కూడా అంటారు. ఇంకా ఇలాగే కాయలు మెత్తటి ముళ్ళు కలిగి తగిలితే అతుక్కునే అంట్రింత స్వభావం కలిగిన మొక్కలకు టిలియేసీ (Tiliaceae) కుటుంబానికి చెందిన Bur bush లేక Bur weed ఓ ఉదాహరణ. తెలుగులో ' చిరు సితోరిక' అని పిలువబడే ఈ మొక్క శాస్త్రీయ నామం Triumfetta rhomboidea ఇదే కుటుంబానికి చెందిన 'బంక తుత్తురు' మొక్క (Triumfetta rotundifolia) మరో ఉదాహరణ.

అంతరీపము

సముద్ర జలాలలోకి చొచ్చుకొని ఉన్న ఓ ఎత్తైన భూభాగం (promontory), అన్ని ప్రక్కలా సముద్ర జలాలు ఆవరించి ఉన్న ఒక దీవి (an island in the sea) అని కూడా ఈ పదానికి అర్థం.

– ముత్తేవి రవీంద్రనాథ్

సైన్సు సంగతులు

శత్రుమిత్ర బ్యాక్టీరియా



దైనందిన జీవితంలో మనకు బ్యాక్టీరియా ఎన్నోరకాలుగా ఉపయోగపడుతున్నాయి. ఒక్కొక్కప్పుడు వాటి విశేషాలు వింటూ ఉంటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. రాగిని శుద్ధిచేసే ప్రక్రియలో 25 శాతం బ్యాక్టీరియా సాయంతోనే జరుగుతుంది. బయోలీచింగ్ ద్వారానూ, బ్యాక్టీరియా కలిగిన నీటిని స్ప్రే చేయడం ద్వారానూ ఇది సాధ్యమవుతోంది.

అదేవిధంగా బంగారాన్ని శుద్ధి చేయడంలోనూ, బొగ్గులో అధికంగా ఉండే గంధకాన్ని తొలగించడంలోనూ బ్యాక్టీరియా ఉంది. 1972లో శాస్త్రవేత్తలు క్రూడాయిల్‌ని తినే బ్యాక్టీరియాను గుర్తించారు.

నూనెను సేవించి దానిని జీర్ణం చేసుకోగల బ్యాక్టీరియా సహాయంతో ఈ క్రూడాయిల్‌ని తినే బ్యాక్టీరియా తయారైంది. సముద్రపు నీటిలో వున్న క్రూడాయిల్‌ను ఆరగించి, అరిగించుకున్న తరువాత ఈ బ్యాక్టీరియా మరణిస్తుంది. ఆ తరువాత ఈ మృత బ్యాక్టీరియా మిగిలిన జలజీవాలకు ఆహారంగా ఉపయోగపడతాయి.

సముద్రాల్లో జరిగే ఓడల ప్రమాదాల్లో అందులో రవాణా అవుతున్న క్రూడాయిల్ సముద్ర జలాల్లో కలిసిపోయి ఆ జలాలను కలుషితం చేస్తూ ఉంటాయి. ఈ కాలుష్యం బారినుండి సముద్ర జలాలను కాపాడేందుకు ఈ బ్యాక్టీరియా బాగా ఉపయోగపడుతుంది.

మిణుగురు బ్యాక్టీరియా

రాత్రి సమయంలో మిలమిల మెరిసే మిణుగురు పురుగులను మనం చూస్తూ ఉంటాం. ఈవిధంగా మిలమిల మెరిసే మిణుగురులు ఒకరకం బ్యాక్టీరియాలో ఉండడం ఇటీవల శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా శరీరంలో ఉండే 'ఫ్లోరసిన్' అనే ఒక ఎంజైమ్ వలన వాటికి ఆ శక్తి వస్తుంది. ఈ బ్యాక్టీరియా తాము తినే ఆహారంలోని కొన్నిరకాల రసాయనాలను జీర్ణించుకుని 'ఫ్లోరోసిస్'ను ఉత్పత్తి చేసుకుంటాయి.

ఈ బ్యాక్టీరియా కాంతిని ఫోటాన్‌ల రూపంలో విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా విడుదల చేసే ఈ ఫోటాన్‌ల సంఖ్య అవి గ్రహించిన రసాయన పదార్థాల సాంద్రతకు అనుగుణంగా ఉంటుంది.

డిటెక్టివ్ బ్యాక్టీరియా

శాస్త్రవేత్తలు చేసే పరిశోధనల లోను, రోగ నిర్ధారణ లోనూ బ్యాక్టీరియా బాగా ఉపయోగపడుతోంది. పేలుడు పదార్థాలు, రసాయన ఆయుధాలు పసిగట్టడంలో ఇవి డిటెక్టివ్‌లా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇటువంటి ప్రయోజనాల కోసం ఉపయోగించే పరికరాల తయారీ ఖర్చుతో కూడుకున్నది. వీటిని వాడే సమయంలో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుంది.

బ్యాక్టీరియాతో ఈ పనులు చేయించడం వలన ఖర్చు బాగా కలసి వస్తుంది. పైగా పని సులువుగా అవుతుంది. అంతేకాదు ప్రమాదరహితమైనవి.

దక్షిణ ధ్రువంలో

భూమ్మీద దక్షిణ ధ్రువ ప్రాంతంలో అంగారక గ్రహ వాతావరణం లాంటి పరిస్థితులు ఉన్నాయి. అణు ధార్మికత, శీతలీకరణ, చీకటి వాతావరణం ఉంటుంది. దక్షిణ ధ్రువ ప్రాంతంలో ఇలాంటి వాతావరణంలోనే శాస్త్రవేత్తలు బ్యాక్టీరియాను గుర్తించారు. ఇది నిర్ధారణ అయితే సూక్ష్మస్థాయి-ిలోనైనా అంగారక గ్రహంపై ప్రాణులుంటాయని నిరూపితమవుతుంది.

లభించిన ఆధారాలనుబట్టి దక్షిణ ధ్రువంలోని క్లిష్టమైన వాతావరణంలోనూ బ్యాక్టీరియా క్రియాశీలంగా ఉన్నాయని తేలింది. ఉత్తర ధ్రువ ప్రాంతంపైన ఇలాంటి బ్యాక్టీరియా ఉందని భావిస్తున్నా అచట అతి నీలలోహిత కిరణాలు ఎక్కువగా ప్రసరించడం, నీటి లభ్యత లేకపోవడం వల్ల వాటి మనుగడ కష్టసాధ్యమవుతోంది.

రేడియేషన్‌కు లొంగని బ్యాక్టీరియా

మాంసాహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచితే అది విషపూరితం కావచ్చు. ఎక్కువ కాలం నిల్వ ఉన్న మాంసాహారంలో పలురకాల బ్యాక్టీరియా పెరగడమే దీనికి కారణం. ఇటువంటి విష బ్యాక్టీరియా పెరగకుండా ఉండేందుకు మాంసాన్ని రేడియేషన్‌కు గురి చేస్తారు. ఈ ప్రక్రియను 'ఇర్రేడియేషన్' అంటారు. అయితే ఎక్కువ డోసులో రేడియేషన్‌కు గురిచేస్తే కొన్నిరకాల బ్యాక్టీరియా నశించడం లేదనే విషయం శాస్త్రవేత్తలు గుర్తించారు.

రేడియేషన్‌ను గ్రే యూనిట్లలో చెప్తారు. మూడు నాలుగు గ్రేల రేడియేషన్‌తో ఒక గుంపులో సగం మందిని చంపేయవచ్చు. కానీ బ్యాక్టీరియాకు ఈ రేడియేషన్‌ను బాగా తట్టుకోగల శక్తి ఉంది. అందులోనూ మాంసంలో ఉండే బ్యాక్టీరియాకు ఈ శక్తి మరీ ఎక్కువ.

మాంసంలోని ప్రొటీన్లు చాలావరకు రేడియేషన్‌ను తమలోకి హరించుకుంటాయి. ఆ తరువాత బ్యాక్టీరియాపై రేడియేషన్ ప్రభావం మొదలవుతుంది. సాధారణంగా ఆహార పదార్థాలు విషపూరితం కావడానికి 'స్టాఫీలోకకస్ ఆరెస్' అనే జాతికి చెందిన విష బ్యాక్టీరియా కారణమవుతూ ఉంటాయి. వీటికన్నా తక్కువ ప్రభావం గల బ్యాక్టీరియా కూడా ఉంది. వాటిని 'సుడోమొనస్ ఫ్లోరోసెన్స్' అంటారు. ఇళ్లలో ఉండే రిఫ్రిజిరేటర్లలో 'మాంసాన్ని నిల్వ ఉంచితే ఈ 'సూడోమొనస్ ఫ్లోరోసెన్స్' బ్యాక్టీరియా పెరుగుతుంది.

ఈ బ్యాక్టీరియాను 130 గ్రేల రేడియేషన్‌తో నాశనం చేయవచ్చు. కానీ అదే మాంసంలో కనుక 'స్టాఫీలోకకస్ ఆరెస్' ఉంటే వాటిని చంపడానికి 500 గ్రేల రేడియేషన్ అవసరం కావచ్చు.

ఎలా బతుకుతోంది?

వేలకొద్ది అడుగులు లోతు ఉండే సముద్రాలలో ఎండ, వేడి, ఆక్సిజన్ లేకుండా కొన్నిరకాల బ్యాక్టీరియా అతి సునాయాసంగా బ్రతికేస్తున్నాయి. ఇదెలా సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు ఆశ్చర్యపడుతున్నారు. ఈ బ్యాక్టీరియా తమ ఉచ్ఛ్వాస నిశ్వాసలకు సల్ఫర్ మిశ్రమాలను ఆధారం చేసుకుంటున్నాయని పరిశోధకులు భావించేవారు.

కానీ సముద్రంలో 6500 అడుగుల లోతున వున్న బ్యాక్టీరియాపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. ఈ బ్యాక్టీరియా 194 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రత లోపులో ఉండే ఉష్ణోగ్రతలో బతకగలవని గతంలో భావించే వారు. కానీ ఇవి 217 నుండి 230 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రతలో కూడా హాయిగా బతుకుతున్నాయి.

కొన్నిచోట్ల అగ్నిపర్వతాల పేలుళ్లలో ఏర్పడిన సెడిమెంటరీ శిలలు ఉన్నాయి. అందులో బ్యాక్టీరియా సల్ఫేటులను సల్ఫైడులుగా మార్చుకుని జీవిస్తున్నాయి.

బ్యాక్టీరియా నుండి బంగారం

కాలువల్లో ప్రవహించే నీటిని జల్లెడపట్టి బంగారాన్ని వెలికి తీయడం మనకు తెలుసు. ఈవిధంగా లభించే బంగారాన్ని 'ప్లేసర్ గోల్డ్' అంటారు. అతి సూక్ష్మమైన రేణువుల రూపంలో ఉండే ప్లేసర్ గోల్డు పాక్షికంగా బ్యాక్టీరియా రసాయనిక ప్రక్రియ ద్వారా రూపొందిందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ కింద ఈ ప్లేసర్ గోల్డ్ రేణువులను పరిశీలించగా అవి 'పెడో మైక్రోబియమ్' అనే అతి సాధారణ బ్యాక్టీరియా రూపంలో ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా ఉపరితలంపైకి బంగారం ఎలా చేరింది అనేది ఈ పరిశోధకుల ఊహకు అందడం లేదు.


నశించిపోయిన బ్యాక్టీరియా శేషంగా మిగిలిన రసాయన పదార్థాలు కొన్ని ఆమ్లాలుగా మారి ఉండవచ్చునని అనుకుంటున్నారు. అటువంటి ఆమ్లాలలో బంగారం ఉండి ఉండవచ్చునని వీరి ఆలోచన. బ్యాక్టీరియా కణాల వెలుపల జరిగే ఎంజైమ్‌ల చర్యల వల్ల కూడా బంగారం తయారై ఉండవచ్చునని అనుకుంటున్నారు.

వెల్లుల్లి

యాంటీ బయాటిక్స్‌ను సైతం తట్టుకుని బతికే బ్యాక్టీరియాను వెల్లుల్లి రసంతో నిరోధించవచ్చని కొత్తగా పరిశోధకులు తెలుసుకున్నారు. వెల్లుల్లిలో 'ఎల్లిసిన్' అనే అతి సాధారణమైన ఆర్గానిక్ డై సల్ఫైడ్ ఉందని, దానివల్లనే వెల్లుల్లికి వాసన, బ్యాక్టీరియాను నిరోధించే గుణం లభిస్తోందని ఈ పరిశోధకులు ప్రకటిస్తున్నారు.

– సి.వి సర్వేశ్వర శర్మ

తెలుగు అక్షర మాల – మార్పులు అనివార్యం



భాష పవిత్రమైనది కాదు. అపవిత్రమైనదీ కాదు. మానవ సహజాతాల్లో భాష ఒకటి. సహజరూపం. లిపి దాని వ్యక్తీకరణ రూపం. భాషకు లిఖిత పూర్వక వ్యక్తీకరణే అక్షరాలు. అక్షరాలు భాషకాదు. అక్షరాలు భాషను వ్యక్తీకరించే ఒక మార్గం మాత్రమే. భాషలో మార్పు సహజం. అంతేకాదు నిరంతరం భాష వాడుకలో ఉన్నప్పుడు అక్షరాల ఉచ్చారణలోనూ, లిపి నిర్మాణంలోనూ మార్పులు చోటు చేసుకోవడం ఒక సాధారణ పరిణామం. చారిత్రక భాషాశాస్త్రం ఈ మార్పుల్ని గుర్తిస్తుంది. వివరిస్తుంది. భాషా పరిణామం మీద అవగాహన లేనపుడు అక్షరాలు లోపించడాన్ని లిపిలో నుండి తొలగిపోవడాన్ని అపవిత్రంగా భావించడం, భాషకు చేటు కలిగినట్లుగా భావించడం జరుగుతూ ఉంటుంది.

తెలుగు లిపి చరిత్రను గమనించినపుడు ఒకప్పుడు రాతలో ఉండి మూల ద్రావిడ – అక్షరం, వలపలగిలక, నకారపు పొల్లు, అరసున్న ఈ రోజు లిపిలో కనుమరుగై పోయాయి. ం, ఁ అనుస్వారం అంటే– సున్న, అరసున్నలు తెలుగు లిపిలో ప్రారంభంలో లేవు మధ్యలో వచ్చి చేరాయి.

తెలుగులో అనే అక్షరం తెలుగు భాషలో

శాసనాలు ప్రారంభమైన దగ్గర నుండి క్రీ.శ 12 వ శతాబ్ది శాసనాల వరకూ ఉంది. క్రీశ 11వ శతాబ్దికి చెందిన నన్నయ ఈ అక్షరాన్ని తన కావ్యంలో ప్రయోగించలేదు. నన్నయ సమకాలీన శాసనాల్లోనూ, నన్నయ తరువాత శాసనాల్లోనూ – అక్షరం ఉంది. 'నన్నయ ఎంత పనిచేశాడు, తెలుగు లిపిలో ఉన్న అక్షరాన్ని ప్రయోగించకుండా' అని అనగలమా? – అక్షరం రెండు అచ్చుల మధ్య డ గానూ పదాది వర్ణవ్యత్యయంగా రేఫగాను మారింది. మారిన అక్షరాల్నే నన్నయ ప్రయోగించాడు.

ఈ రోజున 'ఱ' – బండిరాకి మామూలు 'ర'కి భేదంతో ఉచ్ఛరించగలిగేవారు ఎంత మంది ఉన్నారు. ఱ/ర కి మధ్య అర్థ స్ఫురుణ భేదం కాని ఉచ్ఛారణ భేదం కాని సమసిపోయింది. నన్నయలా మనమూ సాహిసించవలసిందే.

ప్రాచీన తెలుగులో 'సున్నా 'అరసున్నా లేవు. నిండు సున్న క్రీ.శ 7 వ శతాబ్దికి కాని శాసనాల్లో స్థిరపడిలేదు. ఇది అనునాసికాక్షరాలకు బదులుగా ప్రయోగించడం ప్రారంభమై క్రమంగా విస్తృతమైంది. ఈ రోజు 'సున్నా' లేని తెలుగుని ఊహించలేం. వలపలగిలక, నకారపు పొల్లు లిపి నుండి కనుమరుగయ్యాయి.

పాతకాలపు పద్యం రాయాలంటే అరసున్న తప్పనిసరి. అరసున్న మీద బోలెడంత వ్యాకరణ చర్చ జరిగింది. ఈ రోజు ఆధునిక రచనల్లో అరసున్న లేదు. పదవ తరగతిలోపు చదువుకునే పిల్లలకు అరసున్న ఎక్కడ రాయాలో తెలియదు. అరసున్న లేకపోవడం వల్ల తెలుగు భాషను అర్థం చేసుకోవడంలో వచ్చిన నష్టం ఏమిలేదు. అర్థావగాహన భాషకు ప్రధానమైన అంశం. అరసున్న ప్రయోగం వల్ల ఈనాటి భాషకు అవసరం లేకపోవడంతో అది ప్రయోగం నుండి దూరమైయ్యింది.

తెలుగు భాషకు ప్రత్యేకమైన సామాజిక కోణం ఉంది. "తెలుగునకు వర్ణంబులు ముప్పదియారు" అని చిన్నయ్య సూరి చెప్పిన '36' అక్షరాలతోనే తెలుగును మాట్లాడే ప్రజలు 90 శాతం పైగా ఉన్నారు. సంస్కృతంలో ఉన్న మరో '20' అక్షరాల్ని కలుపుకుని '56' అక్షరాల ఆంధ్రాన్ని చిన్నతనం నుండి పిల్లలకు నేర్పిస్తున్నాం. ఋ, ౠ, ఌ, ౡ, :, ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ, ఞ, ఙ, శ, ష, హ అనే ఈ 20 అక్షరాలు తెలుగు అక్షరాలు కాదు. అయితే వీటిని సంస్కృత పదాలు తెలుగులోకి వచ్చినప్పుడు ఉపయోగిస్తున్నాం. సంస్కృత కావ్యాలతో పరిచయం ఉన్నవారు ఈ '56' అక్షరాలతో ఉన్న పదాల్ని సునాయాసంగా ఉచ్ఛరించగలరు. సంస్కృతం నుండి వచ్చిన 20 అక్షరాల్ని ఉచ్ఛరించడం చేతకాని తెలుగు వారు ఆ అక్షరాలున్న పదాల్ని తెలుగు ఉచ్ఛరణకు అనుగుణంగా మార్చుకుని ఉ పయోగించుకున్నారు. ఇల్లా మారిన పదాల్నే తద్భవాలు, వికృత పదాలు అని వ్యాకరణాలు చెప్పాయి. ప్రకృతులు అంటే స్థూలంగా సంస్కృత పదాలు, వికృతులు అంటే సంస్కృత పదాలు తెలుగు పద అక్షర నిర్మాణానికి అనుగుణంగా మారి రావడం. ఇలా మారి రావడం వల్ల అర్థావగాహనకు వచ్చిన చిక్కు ఏమి రాలేదు. పదాన్ని మార్చుకున్న తెలుగు వారికి ఆ పదాన్ని ఎందుకు మార్చుకున్నారో తెలుసు కాబట్టి. సంస్కృత పదాలలో ఉన్న సంస్కృత అక్షరాల్ని తొలగించుకొని వాటి స్థానంలో తెలుగు అక్షరాల్ని వాడడం వల్ల భాషా వ్యవహారానికి వచ్చిన నష్టం లేదు.

'ఋ' అనే సంస్కృత అక్షరాన్ని వికృతంగా చేసి రు/రి గా రాయడం 10వ శతాబ్ది శాసనాల్లోనే ప్రారంభమైయ్యింది. నన్నయ, తిక్కన కూడా ఋ ని రు/రిగా మార్చి ప్రయోగించారు. ఈ ఋని ఎల్లా పలకాలో తెలియక అఋ అని పిల్లలకి పాఠశాలలో నేర్పిస్తున్నారు. ఈ ఋకి బదులు 'రు' రాస్తే అర్థానికి హానిలేదు. ఋషి లాంటి ఒకటి రెండు పదాలు మినహాయిస్తే, 'ౠ'కి ఒక్క ప్రయోగమూ లేదు.

ఌ ౡ ల విషయంలో ఌ కి సంస్కృత మంత్ర శాస్త్రంలో మినహా లౌకిక సంస్కృతంలో ప్రయోగం లేదు. ఌ ని పింగళి సూరన 'లు'గా ప్రాసలో ప్రయోగించాడు. 'క్లుప్తం' అని. అంటే అప్పటికే ఌ ని 'లు'గా ఉచ్ఛరించడం ప్రారంభమైయ్యింది. శబ్దరత్నాకరం ఌ ౡ లకు ఒక్క ప్రయోగం కూడా తన నిఘంటువులో ఇవ్వలేదు. సంస్కృత నిఘంటువు మోనియర్ విలియమ్‌లో సయితం ఌ కి ఒక వివరణ ౡ కి ఒక వివరణ మాత్రమే ఉన్నాయి.

తెలుగు శాసన కావ్య భాషల్లో ఒక్క ప్రయోగం కూడా లేనిది, సంస్కృత సాహిత్యంలోనూ ప్రయోగంలో లేని ఌ ౡ ల బరువుని ఈ తెలుగు పిల్లలు ఎందుకు మొయ్యాలో తెలియదు. చిన్నయ సూరి ఈ అంశాన్ని గమనించే "పదాద్యంబులయిన ఋ ఌ వర్ణంబులు ర ల తుల్యంబులు" అన్నాడు. ఌ కి ప్రయోగమేలేదు. పదాదిలో కాకపోయినా 'ఋ'కి అంటే వట్రవసుడికి బదులు క్రావడి రాస్తే అర్థం మారిపోవడం లేదు. వడ్డెరచండీదాస్ ఆయన నవలల్లో వట్రవసుడిని ప్రయోగించలేదు. అర్థానికి ఇబ్బంది కలగలేదు. ఋ, ఌ లు లోపించడం వల్ల తెలుగు భాషకు వచ్చేముప్పు ఏమిలేదు.

కొన్ని అవసరం లేని అక్షరాల్ని విడిచి పెట్టుకోవడం వల్ల తెలుగు భాషకు వచ్చే హాని ఏమి ఉండదు. వాడుక నుండి అర్థస్ఫురణ సామర్థ్యం నుండి దూరమైన అక్షరాలు, ధ్వని మార్పులు. వచ్చిన అక్షరాలు క్రమంగా కనుమరుగౌతాయి. కొత్త అక్షరాలు వచ్చి చేరతాయి. 'సున్నా అటువంటిదే.

ఉచ్ఛారణ మారినంత వేగంగా లేఖనం మారదు. ఉచ్ఛారణలో అర్థస్ఫురణ కోల్పోయిన అక్షరాలు లేఖనంలో కొద్దికాలం కొనసాగుతాయి. క్రమంగా కనుమరుగవుతాయి.

ఈ రోజున ప్రయోగంలో లేని వాటిని తొలగించుకొని అవసరం ఉన్న వాటిని సృష్టించుకోవాలి. అలా చేసినప్పుడే భాషా జీవనం కొనసాగుతుంది. వివిధ సామాజిక పునాదుల నుండి వస్తున్న పిల్లలందరికి '36' అక్షరాల తెలుగుని పలకడం (ఱ ని మినహాయించి) వచ్చు. భాషని లిపిని నిర్ణయించేది మన అభిమాన దురభిమానాలో, పవిత్రతా అపవిత్రతా భావాలో కాదు. ప్రయోగం మాత్రమే. అర్థవంతమైన ప్రయోగానికి అనుగుణమైన లిపిని అమర్చుకోవడమే చెయ్యవలసిన పని.

– డా. చిలుకోటి కూర్మయ్య

చిత్రరూప శిల్పకావ్యం : అమర శిల్పి జక్కన

లలితకళలలో సంగీత, సాహిత్యాలకి చెందిన కళారాధకుల జీవితాలనే తెరకెక్కించడానికి పరిమితం అయిన తెలుగు చలన చిత్ర రంగం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం లాంటి ఇతర లలిత కళలను గురించి అంతగా పట్టించుకోలేదు. ఆయా కళల్ని నిరంతర సాధనచే స్వాయత్తం చేసుకున్న కళామూర్తుల్ని తెలుగు సినీరంగం విస్మరించింది. కానీ, నిర్మాత బి.ఎస్ రంగా తెలుగు సినీ రంగానికి అంటిన ఈ కళంకాన్ని తన అమరశిల్పి జక్కన చిత్రంతో కొంత మేరకు చెరిపేయగలిగారు. విక్రమ్ పతాకం మీద ఆయన తీసిన అమరశిల్పి జక్కన అర్ధశతాబ్ధం క్రితం విడుదలైంది(మార్చి27,1964).

శ్రీరామానుజాచార్యుల సమకాలీనుడైన జక్కన జీవితంలోని కొన్ని అపురూప ఘట్టాల్ని అత్యంత రమణీయకంగా ఈ చిత్రం కళ్ల ముందుంచింది. భక్తి సమ్మిళితమైన చారిత్రాత్మక చిత్రం ఇది.



సంక్షిప్తంగా చిత్రకథ

అఖిల ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న భారతీయ శిల్పసంపద   వెనుక ఎన్నో గాథలు దాగి ఉన్నాయి. ఆ గాథల్లో ఆనందమే కాక –విషాదం కూడా మిళితమై ఉంది. వాటిలో జక్కన్న ప్రేమగాథ ఒకటి.

జక్కన్న తండ్రి మల్లన్న గొప్ప శిల్పి. ఆ శిల్పమే జక్కన్నకు వంశపారంపర్యంగా సంక్రమించిన ఐశ్వర్యం. అచేతనమైన శిలను అత్యంత సుందరమూర్తిగా చెక్క గల మహాశిల్పి మల్లన్న. అతని కుమారుడు బేలూరు దేవాలయాన్ని నిర్మించి, రాతి బొమ్మలకు ప్రాణంపోసి, నవరసాలు చిలికించిన అమరశిల్పి జక్కన్న. ఉగ్గుపాలతోనే శిల్పకళనంతా రంగరించుకుని, తండ్రినే ఎదిరించిన శిల్పి జక్కన్న కుమారుడు ఢంకన్న. ఈ మూడు జీవితాల సమ్మేళనమే ఈ రంగుల చిత్రం......

సౌందర్యోపాసకుడైన జక్కన్న జీవితంలో నాట్యకళాసుందరి మంజరి ప్రవేశిస్తుంది. ఆమె ప్రణయమూర్తినే శిల్పంగా చెక్కుతాడు జక్కన్న. తన భావనా జగత్తులో మంజరినే భాగ స్వామినిగా భావించుకుంటాడు. కానీ, ఆ మండల ప్రభువైన గోపదేవుడు ఆమెను చేజిక్కించుకోవాలని ఊహిస్తాడు. అతని మాయలో మంజరి తల్లి రాజమ్మ పడిపోతుంది. కాని, మంజరి మామ సుందరమూ, అతని ప్రియురాలు గంగూ తమ నేర్పుతో జక్కన్నకూ, మంజరికీ వివాహం జరిపిస్తారు.

రాజా గోపదేవునికి ఆగ్రహం కలుగుతుంది. మంజరి జక్కన్నలను వేరు చేయాలని కుట్రపన్నుతాడు. జక్కన్నను తన కొలువుకు రప్పించి, లేని ప్రేమ నటించి, వసంతమంటపం నిర్మించాల్సిందని కోరుతాడు. మంజరి రమణీయ నాట్య భంగిమలతో వసంతమంటపం సజీవ శిల్పమంటపంగా నిర్మిస్తాడు జక్కన్న.

ఆ సమయంలో మంజరి తన గర్భాలయంలో భావి శిల్పికి రూపు రేఖలు దిద్దుకుంటూ ఉంటుంది. తన కోర్కె నెరవేర్చుకునేందుకు రాజా గోపదేవుడు వసంతమంటపంలోని ఒక విగ్రహాన్ని విరగ్గొట్టించి, కొత్త శిలలు తెచ్చే నెపం మీద జక్కన్నను ఊరు దాటించి, మంజరి తల్లితో మంతనాలాడి, మంజరిని పుట్టింటికి రప్పిస్తాడు. బెదిరించి, తన ముందు బలవంతంగా నాట్యం చేయిస్తాడు. భర్త ప్రాణరక్షణకోసం మంజరి నాట్యం చేస్తుంది. అది చూసి అపార్థం చేసుకున్న జక్కన్న భగ్నహృదయుడై, దేశాల పాలౌతాడు.

జరిగిన మోసం తెలుసుకుని భర్తను వెతుకుతూ వెళ్లిన మంజరి, తనను వెంటాడుతున్న

రాజభటుల నుంచి తప్పించుకోవడానికి నదిలో దూకుతుంది. నీటిలో కొట్టుకొస్తున్న మంజరిని చూసిన ప్రజలు ఆమెను రక్షించి, ఇంటికి తీసుకుపోతారు. వారి ఆశ్రయంలోనే ఆమె ధంకన్నను ప్రసవిస్తుంది. ఆమె కోసం అన్వేషిస్తున్న సుందరమూ, గంగూ ఆమెను కలుసుకుంటారు.

ధంకన్నను వారి చేతుల్లో పెట్టి, మంజరి తన భర్తను కలుసుకోడానికి వెళ్తుంది. ఎంత కాలానికీ ఆమె జాడ తెలీక సుందరమూ, గంగూ ధంకన్నను మల్లన్న దగ్గరకు చేర్చి వెళ్లిపోతారు.... ధంకన్న అనుపానులెఱుగని మల్లన్న అతనికి శిల్పకళను నేర్పుతాడు. దేశాల వెంట తిరుగుతున్న జక్కన్న వైష్ణవ మత ప్రచారం చేస్తున్న శ్రీరామానుజాచార్యులవారిని కలుసుకుని, వాళ్ల ఆశ్రమంలో ఉంటాడు.

ప్రమాదంపాలై, ఒడలు తెలీని మంజరిని హొయిసల మహారాణి శాంతలాదేవి వేలాపురంలో తన అంత:పురానికి చేరుస్తుంది. రామానుజాచార్యుల వద్ద వైష్ణవ మత స్వీకారం చేసిన హొయిసల సమ్రాట్టు విష్ణువర్ధనుడు బేలూరులో వైష్ణవ దేవాలయ నిర్మాణానికి పూనుకుంటాడు. జక్కన్న భార్యకు చేసిన అన్యాయాన్ని తెలుసుకుని, ఆ సమ్రాట్టు ఆచార్యుల ఆజ్ఞానుసారం ఆ భారాన్ని వహిస్తాడు. తన భర్తను గుర్తించుకోగలిగిన మంజరి ఆచార్యుల ఆజ్ఞమేరకు భర్తకు ఎదురుపడకుండా, ప్రచ్ఛన్నంగా సేవచేస్తూ ఉంటుంది. మలిచే ప్రతి బొమ్మలోనూ మంజరి ప్రేమను తలచుకుని జక్కన్న విషాదపడతాడు.

వాల్మీకి విషాదంతో వచించిన శ్లోకం రామాయ–ణమైనట్టు –జక్కన్న విషాద వైరాగ్యాలు బేలూరు దేవాలయంలోని మనోహర శిల్పాలుగా వన్నెలు దిద్దు కుంటాయి. ధంకన్న గురుదక్షిణగా గురు కుమారుణ్ణే తెచ్చి ఇస్తానని ప్రతిజ్ఞ చేసి, వెతుక్కుంటూ, దేశదేశాలు తిరిగి, బేలూరు చేరుకుంటాడు. వారు తన తల్లిదండ్రులని ఇతడు గాని, ఇతడు తన కుమారుడని వారు కాని గుర్తించరు. దేవాలయంలో విగ్రహప్రతిష్ఠకు సన్నాహాలు జరుగుతుంటాయి. పది మందిలాగే ఆ విగ్రహ సౌందర్యాన్ని చూస్తున్న ధంకన్న ఆ రాతిలో దోషముందని ఆక్షేపిస్తాడు. కానీ, జక్కన్న ఆవేశంతో అధిక్షేపిస్తాడు. వాదోపవాదాలు పెరిగి, తండ్రీకొడుకులు పంతాలు చరుచుకుంటారు...

చివరికి ధంకన్న ఆక్షేపణ నిజమౌతుంది. ఆ విగ్రహాన్ని మలిచిన జక్కన్న తన చేయి నరికేసుకుంటాడు. కొడుకు వల్లే ఈ కష్టం కలగడం చూసి మంజరి కొడుకును తిడుతుంది. జక్కన్న తండ్రి ఆ సమయానికి అక్కడికి వచ్చి, ఆ దుర్ఘటనను చూచి ఆవేదన పడతాడు. విరిగిన చేతితోనే విగ్రహాన్ని మళ్లీ నిర్మిస్తానని జక్కన్న ప్రతిజ్ఞ చేసి మాట నెగ్గించుకుంటాడు.

కొడక్ ఈస్ట్‌మన్ కలర్లో వచ్చిన మొదటి చిత్రంగా చరిత్ర కెక్కిన ఈ చారిత్రాత్మక చిత్రం తెలుగు సినీ చరిత్రలో ఓ మైలురాయి. ప్రతి ఫ్రేమూ ఓ దృశ్య కావ్యంగా మలచబడ్డ ఈ చిత్రంలో కథౌచిత్యం కొంత దెబ్బతింది.

నిజానికి జక్కన చారిత్రక పురుషుడనడానికి తగిన ఆధారాలు లేవు. ఏమైనా కూడా జక్కన కథ కవులకు, కళాకారులకు రసాకరమైంది.

చిత్రం పతాక సన్నివేశంలో జక్కన అహంకారవ లేపాలతో గాక, దుష్ట శిలతో మూలమూర్తుల్ని చెక్కిన పాపపరిహారానికి చేయిని ఖండిచుకుని ఉ ంటే బాగుండేది.

నువ్వా నేనా అన్నట్లు అభినయ కౌశలం

జక్కన పాత్రలో అక్కినేని నాగేశ్వరరావు అవలీలగా నటించి, ప్రేక్షకుల ప్రశంసల్ని అందుకున్నారు. తండ్రిపట్ల అణకువతో వర్తించే కొడుకుగా, ప్రేమికునిగా, భగ్న హృదయునిగా, విరాగిగా, ఆత్మ విశ్వాసం కల కళాకారునిగా జక్కన జీవితంలోని వివిధ ధశల్ని ఏ.ఎన్.ఆర్. తన నటనా ప్రావీణ్యంతో ప్రదర్శించినతీరు అనుపమానం.

మంజరి పాత్రలో బి.సరోజాదేవి చక్కగా రాణించింది. ఆమె అందచందాలు, అభినయ చాతుర్యం ఒక దానితో మరొకటి పోటీ పడ్డాయి. అంధుడైన మల్లన్న పాత్రలో చిత్తూరు వి.నాగయ్య బాగా రాణించారు. సాంఘిక చిత్రాల్లో ఎంతో చలాకీగా నటించే హరనాథ్ వంటి అందాల నటునికి ధంకన్న పాత్ర ఒక విషమ పరీక్షే అయినా, అతను ఆ పరీక్షలో తుదకి ఉత్తీర్ణుడిగా నిలిచాడు. సుందరం, గంగుల పాత్రలలో రేలంగి, గిరిజల జంట, వేశ్యమాత రాజమ్మ పాత్రలో సూర్యకాంతం తమకలవాటైన రీతిలో చాలా ఉషారుగా నటించారు. రామానుజాచార్యుని పాత్రలో ధూళిపాళ రాణించినా, కంఠస్వరంలో మృదుత్వం లోపించిది.

మహారాణి శాంతలాదేవి కర్ణాటక రాజ్య చరిత్రలో అత్యంత కీలకపాత్రను పోషించిన మహిళ. శంకరాభరణం చిత్రం విజయానంతరం, మంజుభార్గవి తెలుగు, కన్నడ భాషల్లో మహారాణి శాంతలాదేవి చలన చిత్రాన్ని నిర్మించతలపెట్టారు. తనే శాంతల పాత్రను ధరించాలని ఆమె ఉ వ్విళ్లూరారు. కానీ ఆ ఆలోచన కార్యరూపం దాల్చలేదు. అమరశిల్పి జక్కన చిత్రంలో శాంతలాదేవి పాత్ర పరిధి చాలా తక్కువ. నా సొగసే కనిమరుడే దాసుడు కాడా అని పాడి, ఆడి ఒకనాటి తరాన్ని వెర్రెత్తించిన వన్నెలవయ్యారి పుష్పవల్లి ఈ పాత్రను ధరించి, తగిన న్యాయాన్ని ఆ పాత్రకు చేకూర్చారు. రాజశ్రీ వ్యాంప్ తరహా పాత్రలో నటించడం విశేషం. సాధారణంగా ఒకసారి కథానాయికగా వేస్తే, మళ్లీ ఆ స్థాయి దిగిరారు.

సంగీత సాహిత్య సౌరభాలు

అమరశిల్పి జక్కన్న చిత్రాన్ని సముద్రాల శిల్పకళా సౌందర్య భూమికపై రచన చేశారు. ఇది చారిత్రాత్మక భక్తి చిత్రమైనా సముద్రాల సరళమైన తెలుగుభాషనే ఉపయోగించారు తప్ప, సంప్రదాయానుసారం సంస్కృత సమాసభరితమైన రచనను చేయలేదు ఆయనకి తెలుగుభాషపట్ల గల ప్రతి ప్రశంసనీయం. ఉ ధాహరణకి, ఆయన కన్నడనాట అధికంగా ప్రాచుర్యంలో ఉన్న చెన్న కేశవస్వామిని సుందరనారాయణునిగా పేర్కొనే తీరుని చెప్పుకోవచ్చు. ఈ చిత్రానికి సముద్రాల కేవలం సంభాషణల రచయిత మాత్రమే గాక, కొన్ని పాటలు కూడా రాశారు. మిగతా పాటల్ని సినారె, దాశరథి, కొసరాజు రాశారు. ముఖ్యంగా రెండు జావళీలను రచించడంలో , దాశరథి, సి.నారాయణరెడ్డి పోటీలు పడ్డారు.

అమరశిల్పి జక్కన్న లో ఈ నల్లని రాలలో ఉంది. ఈ పాట రామప్ప సంగీత రూపకానికి సినారె ఏనాడో రాసింది. ఆకాశవాణిలో ప్రసారమైనప్పుడు పాలగుమ్మి విశ్వనాథం స్వరపరచగా, ఆ రూపక నాయకపాత్రధారి మంగళంపల్లి బాలమురళీకృష్ణ సహజ గంభీర మధుర స్వరంలో గానం చేశారు. ఇది నచ్చింది నిర్మాతకు. యథాతథంగా అరువు తీసుకుని ఇష్టం

వచ్చినట్లు వరస మలచుకొని ఉపయోగించుకున్నారు. ఈ పాటను ఎస్ రాజేశ్వరరావు సరికొత్తగా స్వరపరచగా ఘంటసాల పాడిన ఈ గీతం ఎన్నో పాటకచేరీల్లో గణనీయమైన స్థానం సంపాదించింది.

సీ.సియర్ సముద్రాల రాసిన ప్రణయ యుగళ గీతం నిలువమా నిలువుమా నీలవేణి విశేషంగా ప్రేక్షకుల నాకట్టుకుంది. ఇక ఈ చిత్రంలో సంగీత, సాహిత్యాలరీత్యా, చిత్రీకరణ దృష్ట్యా మ–ణిమకుటం వంటిది ఆరురాగాల (తిలంగ్, సింధు భైరవి, భూప్, యమన్ కల్యాణి, కాఫి, ఆరభి) రాగమాళిక –మురిసేవు విరసేవు ముకురమ్ముజూచి... ఇందులో నీ రూపు గన నీకె పారవశ్యాల మా రాజు మనసేలు మరుని తంత్రాలు అన్న పదాలు మధురిమలు పొదుగుకున్నాయి. సాహిత్యరీత్యా ప్రతిపంక్తిలో యతిమైత్రి కన్పించడం విశేషం.

ఈ చిత్రానికి సాలూరి రాజేశ్వరరావు అందించిన మధుర సంగీతం బంగారానికి తావిలా జతగూడింది. సుప్రసిద్ధ గాయనీగాయకులతో పాటు పద్మ అనే ఔత్సాహికగాయని చేత కూడ సాలూరి ఈ చిత్రంలో పాడించడం ప్రశంసనీయం.

ఛాయా గ్రహణ వైశిష్ట్యం

ఈ చిత్రానికి బిఎస్ రంగా నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలతో పాటు ఛాయా గ్రాహకత్వ బాధ్యతను కూడా వహించారు. వినోదావారి దేవదాసు చిత్రానికి ఆయన ఛాయాగ్రహణ దర్శకుడు కావడం, ఆ చిత్ర విజయానికి ఇతోధికంగా దోహదపడిన విషయం అందరికీ తెలిసిందే. ఇన్‌డోర్‌లో కన్నా ఔట్‌డోర్‌లో రంగా ఛాయాగ్రహణ కౌశల్యం ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. దీనికి గొప్ప తార్కణంగా ఈ నల్లని రాలలో పాట చిత్రీకరణని పేర్కొనవచ్చు. బేలూరు, హళెబీడు శిల్పకళాక్షేత్రాల్లో ముఖ్యసన్నివేశాల్ని చిత్రీకరించినప్పుడు రంగా ఎంత సౌందర్యారాధకుడైనా, అక్కడి శిల్ప సౌందర్యం కథనాన్ని, నటుల్ని డామినేట్ చేయకుండా గ్రాహకుడు, ఆయనలోని దర్శకుడికి లోబడి, పనిచేయడంవల్ల చిత్రాంతంలోని సన్నివేశాలు బాగా పండాయి.

కళాదర్శకత్వ ప్రాభవం

ఈ చిత్రానికి ఎ.కె.శేఖర్ కళాదర్శకత్వం వహించారు. ఈయన వేల్‌పిక్చర్స్ – సీతాకల్యాణం(1934) కాలం నుంచి తెలుగు చలన చిత్ర రంగానికి సేవలనందించిన ఘనుడు. జెమినీ వారి తొలి చిత్రాలకూ, వాహినీ వాళ్ల చిత్రాలకూ పనిచేసిన అనుభవం ఆయనకు పుష్కలంగా ఉంది. తెలుగువారు తలకెత్తుకోదగినది. అపూర్వ కళాఖండం మల్లీశ్వరి. శేఖర్ చేతిలో రూపుదిద్దుకున్నదే.

ఈ చిత్రంలో మల్లన్న ఇంటి ప్రాంగణం, గృహాంతర్భాగాలు, రాజమ్మ భవనం, గోపదేవుని రాజమందిరం, రామానుజాచార్యుల మఠం, విష్ణువర్ధనుని రాజప్రాసాదం లోని శయనమందిరం, వసంత మంటపం మొదలైన సెట్టింగుల నిర్మాణంలో శేఖర్ ప్రదర్శించిన ప్రజ్ఞ మనల్ని విస్మయపరుస్తుంది.

శేఖర్ నిర్దేశించిన రీతిలో వి.ఎస్.నటరాజన్, ఆ విధంగా అవసరమైన వివిధ రకాల శిల్పాలను రూపొందించాడు. వసంతమంటపంలోని బస్ట్‌సైజ్ భారీ శిల్పం(మంజరిది). ప్రసిద్ధ దర్శకుడు శాంతారామ్‌కు సైతం స్ఫూర్తినిచ్చి, అలాంటి శిల్పాన్నే ఆయన తన చిత్రం కోసం రూపొందింపజేసేలా చేసింది.

నృత్యదర్శకుల ప్రతిభా పాటవాలు

అమరశిల్పి జక్కన నృత్య సంగీత భరిత చిత్రమైన కారణంగా, ఈ చిత్రానికి నిర్మాత, ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఏకంగా నలుగురు నృత్యదర్శకుల్ని నియమించేసుకున్నాడు. హీరాలాల్, దండాయుధపాణి, ఎ.కె.చోప్రా, సరసస.. ఈ నలుగురూ అమరశిల్పిజక్కన చిత్రాన్ని తమ నృత్య కౌశల్యంతో అజరామరం చేశారు. ఈ చిత్రంలో శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, సెమీక్లాసికల్ నృత్యం వంటి విభిన్న పద్ధతులకు చెందిన నృత్యాలు కథాపరంగా ఉన్నాయి గనుక, ఆయా నృత్యరీతులలో నిష్ణాతులైన వారికి , తత్సంబంధమైన బాధ్యతల్ని అప్పగించడమే సమంజసం.

దర్శకత్వ విన్నాణం

1941 సంవత్సరంలో భక్త తులసీదాస్ తమిళ చిత్ర దర్శకత్వంతో బి.ఎస్.రంగా, చలనచిత్ర దర్శకుడిగా, సినీరంగంలో కాలునిలదొక్కుకోగలిగారు. తెలుగు, తమిళ, కన్నడ హిందీ భాషలలో ఆయన పలు చిత్రాలను నిర్మించారు. రంగా దర్శకత్వప్రతిభకి గొప్ప తార్కాణంగా తెనాలి రామకృష్ణ చిత్రాన్ని ఒక్కటి చెప్పుకుంటే చాలు.

అమరశిల్పి జక్కన చిత్రంలో రంగా నాటకీయతని బాగా పోషించినా, అది హృదయాలను బరువెక్కించే, అతి మెలోడ్రమెటిక్ స్థాయికి చేరకుండా ఆయన తగిన జాగ్రత్తను వహించారు.

చిత్రం క్లైమాక్స్ మొత్తం బేలూరు, హళెబీడు శిల్పక్షేత్రాలలోనే చిత్రీకరించడంవల్ల ఈ చిత్రానికి ఒక మంచి థీమాటిక్‌టోన్ సమకూరింది. రంగా దర్శకత్వంలో ఎటువంటి చమక్కులూ, తళుక్కులూ లేకపోయినప్పటికీ, చిత్రం అంతటా ఒక నిజాయితీ, నిబద్ధత మనకు కన్పిస్తాయి. ఈ చిత్రానికి 1963 సంవత్సరంలో రాష్ట్రపతి ప్రశంసాపత్రం, 1964లో మద్రాస్ ఫిలింఫాన్స్ ఉత్తమ చిత్రపురస్కారం లభించాయి.

అమర శిల్పి జక్కన విశేషాలు

తెలుగుతోపాటు కన్నడ భాషలోనూ రంగా ఈ చిత్రాన్ని ఒకే సమయంలో నిర్మించారు. ఆ చిత్రం పేరు అమరశిల్పి జక్కణాచారి. కన్నడంలో మొట్టమొదటి రంగుల చిత్రం ఇదే. ఆ మాటకొస్తే కన్నడ చిత్రరంగంలో ఆరంభదశలో వచ్చిన ఐదు వర్ణచిత్రాల్లో నాలుగు వర్ణచిత్రాలు నిర్మించిన ఘనత రంగాదే. కన్నడంలో జక్కన పాత్రను కల్యాణ్‌కుమార్ ధరించాడు.

జక్కన చిత్రం సుప్రసిద్ధ హిందీ చలన చిత్ర దర్శకుడు వి.శాంతారామ్‌ను ఎంతగానో ఆకర్షించి, గీత్ గాయాపత్థరోంనే పేరిట హిందీలో పునర్నిర్మించేలా చేసింది. ఈ చిత్రంతోనే ప్రఖ్యాత హిందీ నటుడు జితేంద్ర హిందీ చిత్రరంగానికి పరిచయడం అయ్యాడు. శాంతారామ్ కూతురు రాజశ్రీ చిత్రకథానాయిక.

తెలుగు, కన్నడ భాషాచిత్రాలకు భిన్నంగా శాంతారామ్ హిందీలో సాంఘిక చిత్రంగా నిర్మించడం విశేషం.

ఇవాళ అమరశిల్పి జక్కన చిత్రాన్ని చూసినా, గీత్ గాయాపత్థరోంనే చిత్రాన్ని చూససినా, పాతతరం చిత్ర నిర్మాతల, దర్శకులలోని నిజాయితీ, నిబద్ధతా మనకు సుస్పష్టంగా కనిపిస్తాయి.

– డా. కంపల్లె రవిచంద్రన్

స్థూలంగా

ప్రజలకు అందుబాటులో నిత్యావసరాలు



- జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు ద్వారా ప్రతి ఒక్కరికీ నెలకు 5 కిలోల చొప్పున కుటుంబ సభ్యులకు పరిమితి లేకుండా కిలో ఒక్క రూపాయికి బియ్యం పంపిణీ చేస్తున్నారు.
- దాదాపు 4 కోట్ల మంది పేదరిక రేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులకు మేలు కలుగుతోంది.
- రాష్ట్రంలో 28,942 చౌక దుకాణాలలో ఇ-పోస్ విధానం అమలు చేస్తున్నారు. ఫలితంగా అవినీతికి తావు లేకుండా రూ.650 కోట్లు ఆదా జరుగుతోంది.
- ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో 63.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు.
- రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి భద్రత కల్పించారు. 24 గంటల్లోనే రైతులకు బ్యాంకు అకౌంట్ ద్వారా రూ. 9,064 కోట్లు నగదు చెల్లించారు.
- కేజీ రూ. 20కే ఉల్లిపాయలు, రూ.50కే కందిపప్పు సబ్సిడీ ధరలకు అందుబాటులో ఉంచి ధరలు నియంత్రించారు.
- రూ.600 కోట్ల ఖర్చుతో గత రెండు ఏళ్ళలో 1 కోటీ 30 లక్షల కుటుంబాలకు 6 పండుగ సరుకులను చంద్రన్న సంక్రాంతి కానుక ద్వారా పంపిణీ చేశారు.
- రూ. 30 కోట్ల ఖర్చుతో 11 లక్షల ముస్లిం సోదరులకు 4 పండుగ సరుకులను చంద్రన్న రంజాన్ తోఫా ద్వారా పంపిణీ చేశారు.
- వికలాంగులకు, కురు వృద్ధులకు, అనారోగ్యంతో మంచం మీద ఉన్న సుమారు లక్ష కుటుంబాలకు 'మీ ఇంటికి మీ రేషన్ పథకం' ద్వారా ఇంటి వద్దకే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.
- 12.80 లక్షల కుటుంబాలకు డిపాజిట్ లేకుండా ఎల్.పి.గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.
- 2016 జనవరి 2 నుంచి 11 మధ్య 10,49,673 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు.
- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు.
- పౌర సరఫరాల శాఖలో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ జరిగింది.
- పాలనలో పారదర్శకత కోసం ఇ-ఆఫీస్ మరియు సాంకేతికత సహాయంతో శాఖలో సంస్కరణలు అమలు చేశారు.
- వినియోగదారుల దృష్టిలో తూనికలు, కొలతల శాఖ సేవలు విస్తృత పరిచారు. లీగల్ మెట్రాలజీ చట్టం ఉల్లంఘన కింద తనిఖీలు, జరిమానాలు వేస్తున్నారు.
- రాష్ట్ర విభజనానంతరం కొత్త వినియోగదారుల వివాదాలు పరిష్కారాల కమిషన్ ఏర్పాటు, జిల్లాలలో గల వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ ఏర్పాటు, జిల్లాలలో గల వినియోగదారు ఫోరంలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకున్నారు.
- హుదూద్ తుఫాన్, తుఫాన్ బాధిత ప్రాంతాలలో నిత్యావసర సరకుల పంపిణీ సమర్థంగా చేపట్టారు.



జాలరి నృత్యం

తెంపులేని అలల మీద తెప్పరిల్లే పాట

తూరుపు దిక్కున సూరీడు హైలెస్సా
నిదురలేచి చూశాడు హైలెస్సా.....

– పాట... ఆ శ్రుతిని అంటిపెట్టుకొని లయ ..... ఆ లయని వెంటబెట్టుకొని నృత్యం!

హైలోస్సో.... హవ్వారే

అంతులేని సంద్రం...తెంపులేని అలల మీద తెప్పరిల్లే పడవ.... ఒరిగిపోయే పడవలో ఓడిపోని బతుకు పాట....

హైలో....హైస్సా... హైలెస్సా...

అర్థాన్ని మించిన అనుభవం పదంతో... పలుకుతో... పాదంతో... కలగలిసి, ప్రదర్శన– ప్రేక్షక హృదయాన్ని నురగ తరగల మీద పూలచెండు చేస్తుంది. అదే జాలరి నృత్యం. విశాఖ ప్రత్యేక జానపద నృత్యం – జాలరినృత్యం!

జానపదుల గేయం, నృత్యం, సంగీతం వేరువేరుగా ఉంటాయని పరిశోధకులు భావిస్తారు కానీ, నిజానికి జానపదుల ఆటా, పాటా కలిసే ఉంటాయి. నాగరికులలో లాగా సాహిత్యాన్ని కవులు రచించి, దానికి గాయకులు సంగీతాన్ని సమకూర్చే విధానం ఉండదు. సాహిత్యం సంగీతం రెండూ కలిసే వస్తాయి.

సప్తస్వర భూయిష్టమైన జానపద సంగీతంలో 'చిచ్చోల హాయీ..' వంటి లాలి పాటలూ, 'దండమురా కృష్ణా' అని తలుపుల దగ్గర పాడే పెళ్ళి పాటలు, స్త్రీల పాటలు, 'రావోయి బంగారి మామ' వంటి ప్రేమ గీతాలు, 'బ్రహ్మపట్నం పోదమంటే దారి ఏదిరా అన్నయ్య' వంటి తత్త్వ గీతాలు, స్త్రీల ఆరాధనా గీతాలతో పాటుగా ఆయా వృత్తులు సాగించే వారి జీవన విధానాన్ని, వృత్తినీ తెలిపే వృత్తి పాటలు అనేకం వెలిసాయి.' హరిహరి లచ్మణసామి ' వంటి బిచ్చగాళ్ళ పాటలు (ఊంఛ వృత్తి), 'నాటేరమ్మ నాటేరు' వంటి వ్యవసాయ వృత్తి పనివారికి వారి ప్రత్యేకతను చాటే జానపద గీతాలున్నాయంటే అతిశయోక్తి కాదు.

ఈ వృత్తిపాటలలో ఆసక్తి కరమైనది జాలరి వారి సంగీత నృత్యాలు. జాలరులనే బెస్త వారనీ, గంగపుత్రులనీ, మత్స్యకారులనీ రకరకాల పేర్లతో పిలుస్తారు. వీరి ఉనికి పురాణాలలో సైతం కనిపిస్తుంది. శ్రీమద్రామాయణంలో అరణ్యకాండలో సీతారామ లక్ష్మణులను 'గుహుడు' అనే పడవనడిపే వ్యక్తి నది దాటించాడు. మహాభారతంలో భీష్ముని తండ్రి శంతను మహారాజు మత్స్యకారుడైన సత్యవంతుని కూతురు సత్యవతిని వివాహమాడినట్లుగా ఉన్నది. ఇక మేని వాసనను బట్టి 'మత్స్యగంధి' గా స్త్రీలను అలంకార శాస్త్రకారులు సంభోదించిన సందర్భాలూ లేకపోలేదు.

విశాఖపట్టణంలోని సముద్ర తీరం రమారమిగా 40 కి.మీ. దూరం వ్యాపించి ఉంది. అందువల్ల ఇక్కడ జాలరి వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. ప్రత్యేకించి వీరు నివసించే ప్రాంతానికి జాలరి పేట, పెద జాలరి పేట

జాలరుల జానపద సంగీత నృత్యాలు వారి జీవన రీతిని, వారి వృత్తిలోని సాధక బాధలను తెలిపేవి గాను కొన్ని ఉంటే, యువతీ యువకుల ప్రేమకలాపాలను తెలిపేవిగా కొన్ని ఉన్నాయి. ప్రకృతి అందాలను తెలిపేవి కొన్ని గీతాలైతే సముద్రపు సొగసును తెలిపేవి కొన్ని గీతాలు.

అని పేర్లు కూడా వచ్చాయి. ఈ జాలరులలో ఎక్కువశాతం చేపలు పట్టేవారే ఉన్నారు. కొందరు పడవ నడుపుతూ జీవనం సాగిస్తారు.

జాలరి నృత్య గీతాలు

జాలరుల జానపద సంగీత నృత్యాలు వారి జీవన రీతిని, వారి వృత్తిలోని సాధక బాధలను తెలిపేవి గాను కొన్ని ఉంటే, యువతీ యువకుల ప్రేమకలాపాలను తెలిపేవిగా కొన్ని ఉన్నాయి. ప్రకృతి అందాలను తెలిపేవి కొన్ని గీతాలైతే సముద్రపు సొగసును తెలిపేవి కొన్ని గీతాలు. గంగ వెర్రులెత్తించే గంగమ్మ జాతరల గీతాలు కొన్నయితే కన్నీరు మున్నీరు కార్చే మత్స్యకారుల గాధలను తెలిపే గీతాలు కొన్ని. జాలరి గీతాలలోనూ, నృత్యాలలోనూ వినసొంపై ప్రత్యేకం మత్స్యకారుల గీతాలకై ఉద్దేశింపబడిన పదాలు కొన్ని ఉన్నాయి. హైలో, హైలెస్సా, హైస్సా హైలెస్సా, హైలోస్సో, హవ్వారే వంటి పదాలు పడవ నడిపే విధానంలో తెడ్డు కదలికను స్ఫురింపచేస్తూ చేసే అభినయం ఆ జాలరి నృత్యం చూస్తున్న ప్రేక్షకులలో కూడా ఉత్తేజాన్ని నింపి వారిలో కూడా కదలికను తెస్తుందనటంలో అతిశయోక్తి లేదు.

'పడమర దిక్కున యారాడ హైలెస్సా. కొండమల్లి పిలిచింది హైలెస్సా హైస్సా' అంటూ ప్రత్యేకంగా విశాఖ తీర మత్స్యకారులకై ఉద్దేశింపబడి సాగిన ఈ రచనలో విశాఖపట్టణపు ఎల్లలు కూడా పేర్కొనబడ్డాయి.

జాలరి బావా మరదళ్ళ మధ్య సాగే గీత నృత్యాలలో సముద్రంలోకి వేటకి వెళ్ళటం, వలవేసి సేపలు పట్టటం వంటి దినచర్యకు, ఉపాధికి సంబంధించిన పదాలే కాకుండా సరస సల్లాపాల పదాలు కూడా కోకొల్లలు ఉన్నాయి. నీ ముద్దు మోము వయ్యారి నడుము సూస్తుంటే నామనసు సంద్రంలా ఎగిసేనే అని బావ పాడే పాటలలోనూ సరసాలలోనూ, వర్ణనలలోనూ వారి జీవనంలో భాగమైన సముద్రము, చేపల వర్ణనలే ఎక్కువగా వినిపిస్తాయి. మత్స్యకారుల జీవితమంతా సముద్రంతోనే ముడిపడి ఉంటుంది. 'అర్ధ రేతిరి కాడ నిదురే లేస్తాము, వల సంకన బెట్టి సద్ది అన్నం మూట కట్టి, ఆలు పిల్లల నొక్కసారి కళ్ళార సూసుకొని, సంద్రంలో వేట కెళ్ళి సుడి గుండాల చిక్కి, ఉప్పెనలే వచ్చిన గానీ, ఊపిరాడకున్నా గానీ, తెరచాప ఎత్తుకొని, పడవే నడుపుకొని, అర చేతిలో ప్రాణముంచి దేముడే భారమని, తికేము మేము...' అని సాగే నృత్యం ద్వారా వారి జీవన విధానం తెలుస్తుంది.

జాలరి గీతాలలోనూ నృత్యాలలోనూ వారు సముద్రంలో అనుభవించే వెతలు ప్రస్ఫుటంగా వివరింపబడతాయి. కవిత్వంలో కూడా వారి దీన గాధలే వినిపిస్తాయి. అంత వెతలలోనూ ప్రకృతే తనను రక్షిస్తుందన్న భావం వారి గీతాలలో అణు-అణువులో ప్రకటితమవుతుంది. 'సంద్రం మధ్యలో చిక్కుకున్నా/ కనుసూపు మేరా సాయమే లేదన్నా...' అన్న గీతంలో ' ..... నా కోసమే అన్నట్టూ చందమామ ఉదయించే / నీవు నా తోడుంటే భయ-ంమే లేదు నాకు/ ఓ చందమామ హైలెస్సా చందమామ హైలెస్సా..' అని తనకు తానే ధైర్యం చెప్పుకుంటాడు.

కేవలం ఇలా కష్టాలను తెలిపే పాటలే కాదు; ' ఆకాశమొకవైపు సంద్రమే మరోవైపు, కలిసుండే కడలి అంచు, మా వేటకు ఊపు నిచ్చు, హై లెస్సా హే హైలెస్సా...' అంటూ వారిలో ఉత్సాహాన్ని రేకెత్తించి పడవ వేగాన్ని పెంచే హుషారైన పాటలు కూడా ఉన్నాయి. ఇటువంటి గీతాలకు తెడ్డు వేగం దానంతట అదే పెరుగుతుంది. పడవ గమ్యం చేరి వలనిండా చేపలు పట్టే కోరికను మత్స్యకారులలో నింపుతుంది.

బెస్త వారు ఎక్కువగా జరుపుకునేది గంగమ్మ జాతర, ఎల్లమ్మ జాతరలు, ఇంకా గంగానమ్మా జాతరలు, ఈ జాతరలో పాడే పాటలలో మహాభారతంలో సత్యవంతుని కూతురు సత్యవతిని కొలుస్తూ కొన్ని ఉంటాయి. ఇంకా గంగా, గోదావరి, క్రిష్ణ వంటి నదీమ తల్లులను కీర్తిస్తూ తమను కాపాడమంటూ ప్రార్థిస్తారు. వ్యవసాయానికి కూడా నీరే ఆధారం. వ్యవసాయ దారులు కూడా నదీమ తల్లులను కొలవటం పరిపాటి. కొన్ని గీతాలలో పూజావిధానం సైతం రచింపబడ్డాయి.

జాలరినృత్య ఆహార్యం

ఈ జాలరి జానపద నృత్యాలు చేసే పురుషుడి వేషం-తలపైన త్రికోణ కారపు టోపి ధరిస్తాడు. నొసటన సూర్యుడిని పోలిన బొట్టు, మెడలో పూసల పేరు, గోచీపోసిన పంచె, కాళ్ళకు కడియాలు ధరిస్తాడు. తాటాకుతో అల్లిన సంచీ మాదిరిగా ఉన్న బుట్టను నడుముకు కట్టుకుంటాడు. చేతిలో చివర గాలం ఉన్న పొడవాటి కర్ర, కుడి చేతితో పట్టుకుంటాడు. ఎడమ భుజంపై వలను కట్టుకొని రొయ్యమీసాలతో, కుండలాలతో చేతిపైన పొట్టపైనా చేప బొమ్మ పచ్చ బొట్టుతో చూడడానికి అచ్చమైన మత్స్యకారునిలాగా ఉంటుంది. ఇక జాలరి ఆడవారి ఆహార్యం ఎడమ పక్కకు సిగ, ముక్కుకు నత్తు, మెడలో గవ్వలతో చేసిన గొలుసులు, కంఠానికి నల్లపూసలు చేతికి, కాళ్ళకు వెండి కడియాలతో చూడ ముచ్చటగా ఉంటుంది. చేపలు తీసుకు వెళ్ళేటందుకు చంకన తాటాకు బుట్ట ఉంటుంది. హంగు కోసం కొందరు తెడ్డును కూడా ఉపయోగించి అభినయిస్తూ ఉంటారు.

అభినయం: సాధారణంగా ఏ జానపద నృత్యమైనా ప్రేక్షకులకు హుషారును తెప్పించేదిగానే ఉంటుంది. ప్రత్యేకించి జాలరి నృత్యాలలో ప్రదర్శించే నావ కదలికలు, పడవ ప్రయాణాలు, తెడ్డు కదలికలు నెమ్మదిగానూ, వేగంగానూ, అమిత వేగంగానూ, హైస్సా హైలెస్సా అనే మాటలు మంద్ర స్థాయిలోనూ, ఉచ్ఛ స్థాయిలోనూ తీవ్ర స్థాయిలోనూ పాడుతూ తదనుగుణంగా సాగే వాద్యసహకారంతో ఈ మొత్తాన్ని చూసే ప్రేక్షకులకు తాము పడవలో ప్రయాణిస్తున్నామనే భావన కలుగుతుంది. జాలరి నృత్య ప్రయోగము, ప్రయోక్తలలో విజయనగర జిల్లావాసి కీ.శే.శ్రీ సంపత్ కుమార్ గారు 'ఆంధ్ర జాలరి'గా ప్రసిద్ధి కెక్కారు.

విశాఖ తీరంలోని నావల్ డాక్ యార్డ్, గంగవరంలోని విశాఖ ఉక్కు కర్మాగారాలు వంటివి వెలసిన తరువాత జాలరుల కష్టాలు ఎక్కువయ్యాయి. వారి కష్టాలను తెలుపుతూ అనేక గీతాలు, బృందనృత్యాలు ప్రదర్శించారు. వారి కష్టాలకు స్పందించిన అనేక మంది కవులు, శ్రీమతి గొంతెన మహాలక్ష్మి వంటి కవయిత్రులు తమ కలంతో జాలరుల కష్టాలను కవిత్వరూపంలో ప్రకటించారు.

ఇది ఒకప్పటి జాలరుల జీవన విధానం. నేడు మర పడవలొచ్చాయి. ఫిషింగ్ హార్బరు లొచ్చాయి. దేశ విదేశాలకు చేపల ఎగుమతులు పెరిగాయి. వీరి శ్రమదోపిడి పెరిగింది. దళారుల చేతులో మోస పోతున్నారు. అయినప్పటికీ మత్స్యకారులు తాము నమ్ముకున్న సముద్రం, సముద్ర సంపద పైనే ఆధారపడి నేటికీ విశాఖ తీరంలో జీవిస్తూ వారి కళారూపాలతో అందరినీ ఆహ్లాదపరుస్తూన్నారు. ఔత్సాహిక నృత్యకళాకారులకు వారి జీవన విధానం ఒక నృత్యాంశంగా ఉండి జాలరుల జీవన శైలిని, వారి అస్తిత్వాన్ని తెలియ పరచే మాధ్యమంగా జాలరినృత్యం ప్రదర్శింపబడుతోంది.

– డా. వేలూరి సుమిత్రా పార్థసారథి

పుస్తకాల గుళ్ళో ధ్వజస్తంభం 'నవోదయ'





'నవోదయ' రామమోహనరావుగా చిరపరిచితులైన అట్లూరి రామమోహనరావు గారిది పుస్తక ప్రపంచంలో ఆరు దశాబ్దాల ముద్ర. అట్లూరి 1-8-1934న, కృష్ణాజిల్లా ఉంగుటూరులో జననం. భార్య ఝూన్సీలక్ష్మి, వీరికి ఇద్దరుసంతానం, కుమార్తె శోభ, కుమారుడు సుధాకర్. 400కు పైగా పుస్తకాలు ప్రచురించిన 'నవోదయ' సంస్థ అధినేత ఆయన. విజయవాడ గవర్నర్‌పేట ఏలూరు రోడ్డులో ప్రసిద్ధి చెందిన ఈ నవోదయ సంస్థ నేడు పుస్తక విక్రయ రంగంలోంచి తనను తాను ఉపసంహరించుకుంది. ఎనిమిది పదుల వయసులో, పుస్తక ప్రచురణకర్తగా షష్టిపూర్తిచేసుకున్న రామమోహనరావు గారిలో ఇంకా పుస్తక ప్రచురణా జిజ్ఞాస రగులుతూనే ఉంది. ప్రముఖ రచయిత **డా. జి. వి. పూర్ణచందు** ఆయన్ను పలకరించి నప్పుడు తన'ఆత్మకథ'ను వివరించారు. నవోదయ ప్రచురణ సంస్థ కొనసాగుతుందన్నారు. అనేక మంది రచయిత్రుల పుస్తకాలు కుప్పగా ఉన్నవి చూపించి ఇవన్నీ పునర్ముద్రించాలని ఉందన్నారు.

పనులెన్నికలిగియున్నను
దినదినమునవిద్యపెంపుధీయుక్తుడవై
వినగొనుముసత్కథలను
కవివిబుధులుసంతసించుగతినికుమారా!

కుమార శతకం లోని ఈ పద్యం అక్షరాలా నాకు వర్తిస్తుంది. నేను ఎంచుకున్న వ్యాపారం అక్షరానికి సంబంధించింది. మహాకవులు, మేధావులు, సమాజానికి దారి దీపా లనదగిన వారి గొప్ప రచనలను సమాజానికి అందచేయటం నా వృత్తి. అనుక్షణం చదువుకున్న వారితోనే గడప వలసి ఉంటుంది. ప్రతీ రచయిత, ప్రతీ పాఠకుడు నాకు పాఠాలు నేర్పారు. ఈ లోకాన్ని చదవటానికి నా వృత్తి నాకు ఎంతగానో తోడ్పడింది. నేను చదువుకో గలిగింది ఆనాడు పదోతరగతి మాత్రమే!

కానీ, ప్రతిరోజూ చదువుని పెంచే పనులే చేశాను. పెద్దలు చెప్పిన సత్కథలే విన్నాను. వాటిని లోకానికి అందించాను. నా వలన కవులు సంతోషించారు. విబుధులైన పాఠకులు సంతోషించారు. నాకదే తృప్తి.

* * *

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఉంగుటూరు నా స్వగ్రామం. కమ్యూనిష్టు నేపథ్యం ఉన్న పేద రైతు కుటుంబం మాది. అమ్మానాన్న అభ్యుదయ భావాలు పుణికి పుచ్చుకున్నవాళ్ళు! రెండో అక్కకు వర్ణాంతర వివాహం చేశారు. సంస్కరణ వాదం మాకొక నినాదం, విధానం అన్నట్టుండేది. అప్పటికి నేను చాలా చిన్నకుర్రవాణ్ణి. కానీ, లోకజ్ఞానం ఉంది.

మా చిన్నక్కని కృష్ణాజిల్లా గుడివాడ దగ్గర జొన్నపాడుకు చెందిన రాఘవరెడ్డి గారికిచ్చి వర్ణాంతర వివాహం చేశారు. ఆయన రాఘవరావుగానే ప్రసిద్ధులు. కమ్యూనిష్టు పార్టీకి హోల్ టైమర్లుగా పని చేసే వారు.

నాన్నగారి వ్యవసాయం అంతంతమాత్రం. ఉన్న కొద్దిపాటి పొలాలూ అమ్ముకుని "వెంకట రాఘవాపురం" అనే గ్రామానికి కుటుంబం తరలి వెళ్ళిపోయింది. నా చదువు చట్టబండ లయ్యింది. చిన్నబావగారే తన దగ్గర పెట్టుకుని హైస్కూల్లో చేర్పించారు. కథ అలా సాగుతుండగా పులిమీద పుట్రలా కమ్యూనిష్టు పార్టీ మీద నిషేధం వచ్చింది. పార్టీ హోల్ టైమర్లుగా ఉన్న మా అక్కాబావ కూడా అజ్ఞాతవాసానికి వెళ్ళిపోయారు. అఘాయిత్యం భయంతో నన్నూ అజ్ఞాతంలోకి తీసుకెళ్ళారు.

పార్టీ మీద నిషేధం తొలిగాక వెలుతురులోకి వచ్చాం. చిన్నబావ రాఘవరావుగారిని కైకలూరు ఆర్గనైజరుగా ఉండాలని పార్టీ ఆదేశించింది. వాళ్ళతోపాటు నేనుకూడా కైకలూరు వెళ్ళాను. అక్కడ హైస్కూల్లో పదవ తరగతి చదివాను. నా చదువంతే! పై చదువులు నేర్పించే స్తోమత మా వాళ్లకు లేదు. చివరికి పార్టీ అనుబంధ సంస్థ అయిన విశాలాంధ్ర పబ్లికేషన్స్'లో గుమాస్తాగా చేరాను. అలా మొదలైంది ప్రచురణరంగంలో నా ప్రస్థానం.

* * *

నేను మనసా వాచా కర్మణా నాస్తికుణ్ణి. అభ్యుదయ వాదిని. కమ్యూనిష్టు పార్టీ పరంగా ఆదర్శ వివాహం చేసుకున్నాను. అట్లూరి పూర్ణ చలపతిరావుగారి పౌరోహిత్యంతో పెళ్ళి జరిగింది. కట్నకానుక లేమీ లేవు. చెరొక 75 రూపాయలిస్తే ఆ డబ్బుతో మేమిద్దరం కొత్త బట్టలు కొనుక్కున్నాం. మా పిల్లలిద్దరికీ రిజిష్టర్డ్ పెళ్ళిళ్ళే చేశాను. అభ్యుదయ వాదం నా జీవితం లోనే కాదు నా ప్రచురణల్లో కూడా ప్రతిఫలించాలని నా ఆకాంక్ష. ఆ రోజుల్లో అలాంటివి చేయగలిగాను గానీ, ఈ రోజుల్లో అలా చేయగలనా?

* * *

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక జరిగిన ఎన్నికల్లో కమ్యూనిష్టులు పరాజయం చెందారు. హోల్"టైమర్'గా ఉన్న మా బావ రాఘవరావుగారు నిరుద్యోగి అయ్యారు. ఉపాధికోసం 1957లో గుడివాడలో 'నవోదయ ప్రచురణ సంస్థ' స్థాపించి, యేడాది తర్వాత బెజవాడ తరలించారు. టర్జనీవ్ "భగ్నహృదయం", మకరెంకో "విజయ ధ్వజం" "కారల్ మార్క్స్ జీవిత సంగ్రహం","ఆధునిక వ్యవసాయ పద్ధతులు" మొదలైన సోవియట్ అనువాద రచనలు ప్రచురించారు. వాటితో కుటుంబ పోషణ అసాధ్యమైంది. ఆదిలాబాద్ జిల్లాలో కాంటాక్టులు దొరకటంతో "నవోదయ"ను నా చేతుల్లో పెట్టి ఆయన ప్రచురణరంగ నిష్క్రమణ చేశారు.

ఆ రోజునుండి నేను ప్రచురణకర్తగా మారాను. అప్పటి దాకా విశాలాంధ్ర పబ్లికేషన్సులో నేను చేసిన పని వేరు. ఇప్పుడు ప్రచురణకర్తగా నా బాధ్యతలు వేరు. పాఠకుల అవసరాలకు తగ్గ పుస్తకాలు ప్రచురించి, నవోదయ ఒక ప్రత్యేకత కలిగిన సంస్థ కావాలనేది నా సంకల్పం. మనోబలం ఒక్కటే నాకు తోడు.

* * *

నవోదయ నా చేతుల్లోకి రాగానే గొల్లపూడి మారుతీ రావు గారి 'చీకట్లో చీలికలు' ప్రచురించాను. అప్పట్లో అదొక పెద్ద నవల. బాపూ రమణలు ప్రసిద్ధిలోకి వస్తున్నకాలం. నాకు బాపూగారితో ముఖచిత్రాలు గీయించాలని ఉండేది. ప్రఖ్యా శ్రీరామ మూర్తిగారు ""అదెంతపని, నేను చేస్తాలే"" అన్నారు. నేను ఓ పుస్తకాన్నీ, ఒక బ్లాంకు చెక్కునీ ఇచ్చి పంపాను. బాపూ గారే చెక్కు మీద యాభై రూపాయలు రాసుకుని, ఆ పుస్తకానికి ముఖచిత్రం గీసిచ్చారు. ఆ తరువాత నాకు తెలిసింది, శ్రీరామమూర్తి గారికి అప్పటి వరకూ బాపూ గారితో అసలు పరిచయమే లేదని! మిత్రధర్మం కోసం, నానాకష్టాలు పడి, ఖర్చుపెట్టుకుని, మద్రాసు వెళ్ళి బాపూ గారిని కలిసి బొమ్మవేయించి చాలా శ్రమించారు. అలా మిత్రుల ప్రోత్సాహం నాకు కొండంత అండ అయ్యింది.

* * *

బాపూ రమణలు అప్పటికే 'జనతా ఎక్స్'ప్రెస్', 'ఇద్దరమ్మాయిలు, ముగ్గురబ్బాయిలూ' స్వంతంగా ప్రచురించి చేతులు కాల్చుకున్నారు. "రమణగారి పుస్తకాలు మీరు వెయ్యొచ్చుకదా" అని బాపూ గారంటే, ఆనందంగా 'ఋణానందలహరి" రెండో ముద్రణతో పాటు,"గిరీశం లెక్చర్లు","విక్రమార్క సింహాసనం", "రాజకీయ బేతాళ పంచవింశతి" ఇలా రమణగారి రచనలన్నీ వరుసగా వేశాను.

మనక్కూడా ఒక లోగో వుంటే బావుంటుందని అనగానే బాపు గారు 4 లోగోలు వేసిచ్చారు. దీన్ని ఎంచుకున్నాం. ఆరుద్ర 'కూనలమ్మపదాలు', 'వెన్నెల వేసవి' 'ఇంటింటి పజ్యాలు' ప్రచురించాం. 'రాముడికి సీత ఏమౌతుంది?' పుస్తకాన్ని నవభారత్ ప్రకాశరావు గారు వేయలేనని ఇచ్చేస్తే నేను ప్రచురించాను. ఇలాంటి పుస్తకాలు ప్రచురించటంలో ఇతరులకు ఎదురైన సమస్య నాకు ఎదురు కాదని కాదు. 'పుస్తకన్యాయం' అనే సూత్రానికే కట్టుబడ్డాను. ప్రముఖ సాహితీవేత్త గోపీచంద్ మరణించి నప్పుడు ఆయన బొమ్మతో ఒక క్యాలెండర్ ప్రచురించాను. బహుశా ఒక ఆధునిక రచయిత ముఖచిత్రంతో క్యాలెండర్ రావటం తెలుగులో అదే ప్రథమం అనుకుంటాను.

"సీతజోశ్యం", "జాబాలి"' 'మూడు దశాబ్దాలు' 'ఇలా నార్లవారి పుస్తకాలు చాలానే వేశాను. కొడవటిగంటిగారి ఆరు రచనలు ప్రచురించాను. నండూరిరామమోహనరావుగారి మార్క్‌'ట్వైన్ అనువాదాల్ని ఆంధ్రపత్రిక వారు "ఆంధ్ర చందమామ ప్రచురణ"ల ద్వారా వెలువరించారు. రెండో ముద్రణకి కాపీరైట్ భయంతో ఎవరూ ముందుకు రాలేదు. నేను ధైర్యం చేశాను. "నరావతారం", 'విశ్వరూపం' ఇంకా ఇతర రచనలు కూడా ప్రచురించాను. సత్యం శంకరమంచి "అమరావతి కథలు" నవోదయ సంస్థకు మంచి పేరు తెచ్చిపెట్టిన రచన. ఒక రోజు శ్రీశ్రీ వచ్చి "నా పుస్తకం కూడా వెయ్యొచ్చు కదా..." అన్నారు. మహాభాగ్యం అని, 'ప్రాసక్రీడలు" ప్రచురించాను.

కె.వి.రమణారెడ్డిగారి సూచన మీద 'జరుక్'శాస్త్రి పేరడీలు', 'శరత్' పూర్ణిమ", 'నాలోనేను" ప్రచురించాను. ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, శ్రీరమణ, ఇంకా ఎందరో సాహితీమూర్తుల రచనలు నవోదయ ప్రచురణ లయ్యాయి.

గోపీచంద్ రచన ""పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా"" ప్రచురించటం నవోదయకు ఒక కొత్త వెలుగు వచ్చినట్టయ్యింది. అది సాహిత్య అకాడెమీ బహుమతి పొందింది. బాపూగారి కార్టూన్లు శ్రీ రమణ ముందుమాటల్తో ప్రచురించటం నవోదయ అదృష్టంగా భావిస్తాను.

రచయిత శిష్టా మరణానంతరం వారి కుటుంబం కటిక దారిద్ర్యంలో ఉందని రమణారెడ్డిగారు చెప్పారు. ఆయన సూచన మీద శిష్టా రచనలకు కాపీరైట్ హక్కులు తీసుకున్నాను. ఈ విధంగా ఒక రచయిత పుస్తకాల మీద జీవిత హక్కులకు నేను వ్యతిరేకిని. శిష్టా పుస్తకాల విషయంలోనే అలా చేయాల్సొచ్చింది. మా రచయితలకు ప్రతి ముద్రణకూ పారితోషికం ఇచ్చేవాడిని.

ఆరుద్ర, శ్రీశ్రీ ల మధ్య వైరం వలన నారాయణబాబుని ఆరుద్ర భుజాన వేసుకున్నారు. శ్రీ యమ్.వి.యల్ ద్వారా నన్ను కలిస్తే, నేను 'రుధిరజ్యోతి' అచ్చువేశాను. ఆ పుస్తకం మీద చాలా చర్చలు జరిగాయి.

* * *

క్లాసిక్స్ అంటే ప్రాచీన కావ్యాలే నంటారు. కానీ, ఆధునిక సాహిత్యంలో క్లాసిక్స్ అనదగిన రచనలనే నవోదయ అసంఖ్యాకంగా ప్రచురించింది. శూన్యం నుంచి బయల్దేరి అనన్య సామాన్యం అనేంత వరకూ నవోదయను తీసుకువెళ్ళ గలిగాననే సంతృప్తి ఉన్నది. కానీ, ఆధునిక క్లాసిక్స్ అనదగిన గురజాడ "కన్యాశుల్కం", రావిశాస్త్రి "అల్పజీవి", గోపీచంద్ "అసమర్థుని జీవయాత్ర", బుచ్చిబాబు 'చివరికి మిగిలేది' రచనలు ప్రచురించాలని ప్రయత్నించాను. నెరవేరలేదు. అందులో నా అశ్రద్ధ కూడా కొంత ఉంది.

మిత్రుల ప్రోద్బలం మీద గుంటూరు, మద్రాసుబ్రాంచీలు తెరిచే దుస్సాహసం చేశాను.వాటి జోలికి వెళ్ళి ఉండకపోతే నా జీవితం మరోలా ఉండేది.

* * *

విజయవాడలో పుస్తక మహోత్సవం ఏర్పాటుకోసం శ్రమించటంలో ఒక ప్రచురణకర్తగా నా ధర్మాన్ని నెరవేర్చానని భావిస్తున్నాను. నేషనల్ బుక్ ట్రస్ట్ (నే.బు.ట్ర) వారు ఢిల్లీ, మద్రాస్'లలో ఏర్పాటు చేసిన బుక్ ఫెస్టివల్స్ చూశాక ఇలాంటిది బెజవాడలో కూడా జరిపితే బావుంటుందని మరికొందరు మిత్రులతో ప్రస్తావించాను. ఆ సమయంలో 'నే.బు.ట్ర' సలహామండలి సభ్యుడిగా నేను రెండేళ్ళపాటు ఉన్నాను. ఆ అవకాశం తీసుకుని వారితో సంప్రదించాను. వారితో కలిసి పనిచేసి, మెళకువలు ఆకళింపు చేసుకున్నాం. కలకత్తా బుక్‌ఫేర్'లో సత్యజిత్ రే నాయకత్వాన 'పుస్తక ప్రియుల పాదయాత్ర' (వాక్ ఫర్ బుక్స్) జరిగింది. విజయవాడ 4వ పుస్తక మహోత్సవంలో అదే పద్ధతిలో నిర్వహించాం. నేటికీ జనవరి 4న అది జరుగుతూనే ఉంది.

మద్రాస్'లో జరిపిన పుస్తకమహోత్సవంలో ఒక స్టాల్ అద్దెకు తీసుకుని మన ప్రచురణకర్త లందరి పుస్తకాలు అందులో ప్రదర్శనకు పెట్టాం. బొంబాయి పుస్తక ప్రదర్శనలో తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అకాడెమీ, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల సంస్థ లాంటి ప్రభుత్వ సంస్థలూ, వివిధ తెలుగు ప్రచురణకర్తలూ అందరూ కలిసి ఖర్చు సమానంగా పంచుకుని తెలుగు పెవిలియన్ పేరుతో గొప్ప ప్రదర్శన ఏర్పాటుచేశాం.

ఆంధ్రప్రదేశ్ ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతల సంఘం ఏర్పడటంలో కూడా నా పాత్ర ముఖ్యమైంది. పుస్తకాలమీద కమీషనా? అని ఇందిరాగాంధీ ఎక్కడో అన్నమాట భుజాన వేసుకుని, కొనుగోళ్ళ మీద 12.5% మాత్రమే కమీషన్ తీసుకోవాలని ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చాం. 15 రోజులపాటు పుస్తకాల అమ్మకం ఆపేసి సమ్మెచేశాం. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి విద్యామంత్రిగా ఉన్నారు. ఉమా సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షులుగా, నేను రాష్ట్ర కార్యదర్శిగా ఉద్యమాన్ని నడిపించాం. చివరికి 12.5% సాధించాం. కానీ,ఈ అవకాశాన్ని మా ప్రచురణకర్త మిత్రులే అనారోగ్యకర పోటీలకు పోయి, దుర్వినియోగం చేసుకున్నారు. వ్యాపార సంస్థల మధ్య ఐక్యత అనేది కష్టసాధ్యం.

* * *

నేను పెద్దగా చదువుకున్నవాణ్ణి కాదు. మంచి వ్యాపారం చెయ్యాలంటే పుస్తకవిక్రేత కనీసం యమ్మే అయినా చదవాలని నా అభిప్రాయం.విశాఖపట్టణంలో వరహాలశెట్టిగారు, గుప్తాగారు బాగా చదువుకున్నవారు కావటానే గొప్పగా వ్యాపారం చేస్తున్నారని అనుకునేవాణ్ణి. పుస్తక విక్రేతగా 'వరహాలశెట్టి' గారికి నేను ఏకలవ్య శిష్యుణ్ణి. అలాగే, యం. శేషాచలం & కో అధినేత యం. యన్. రావు గారిని ప్రచురణ రంగంలో నా గురువుగా భావిస్తాను. ఆయన మరణం ప్రచురణ రంగానికి గొప్ప లోటు.


* * *

మారిన పరిస్థితుల వలన పుస్తక విక్రయ శాల (షోరూము)ని మాత్రమే మూసివేశాం. నవోదయ ప్రచురణ సంస్థ మూతపడ లేదు. పాత స్థలం పక్కనే చిన్నఇంట్లోకి మారాం. చాలా మంది రచయిత్రుల పుస్తకాలు కూడా ప్రచురించాలని ఉంది.

* * *

నవోదయలోకి వెలుతురు నింపింది బాపూ రమణలే! నవోదయలో అడుగిడిన సాహితీవేత్త లంతా వెలుగుమూర్తులే! ఆ వెలుగే ఇదంతా! మంచి పుస్తకానికి చిరునామా నవోదయ! మహోదయుల సాయంకాలపు సంగమమై 50యేళ్ళు వెలిగింది. పుస్తకాల గుళ్ళో ధ్వజస్తంభంలా నవోదయను నిలపాలన్నది నా కల. నేనింకా ఆ కల కంటూనే ఉన్నాను. నవోదయ పుస్తకాలు తెలుగు భాష ఉన్నంతవరకూ సజీవం. తెలుగు భాష ఉన్నంతవరకూ నవోదయ సజీవం. నవోదయ చిరంజీవి!

వడ్డాణపు దండ!



Sculpture at Deepuldinna in Amrawutty

మనుషులకంటే ఎత్తు. బహుశః బరువూ. దాదాపు అయిదారుగురు వ్యక్తులు పట్టుకుంటారు. తాము సన్మానం చేసే వ్యక్తుల మెడలో వేసినట్లు ఫొటోగ్రాఫర్లు ధృవీకరించాక పక్కన పెడుతుంటారు. సన్మాన కార్యక్రమాలకు తలమానికమైన ఈ వస్తువు గజమాల. ఏనుగులా భారీ ప్రమాణంలో ఉండే గజమాలను మానవమాత్రులెవ్వరూ ధరించలేరు. భరించలేరు. గజమాలల మూలాలు అమరావతిలోని మహాచైత్యమైన దీపాల దిన్నెలో ఉన్నాయి.

తన భౌతిక రూపం కంటె తాను ప్రతిపాదించిన ధార్మిక మార్గం ముఖ్యమైనదని బుద్ధుడు చెప్పాడు. కనిపించని తన శారీరక ధాతువులపై నిర్మించే చైత్యాలు 'బహుజన హితాయ – బహుజన సుఖాయ' తత్వానికి ప్రతీకగా ఉండవచ్చని సూచించాడు. బహుశః అశోకుని కాలంలో మొదలై మూడు శతాబ్దాలు పరిణామం చెందిన అమరావతి స్థూపం బుద్ధుని శారీరక స్థూపాలలో 'మహా చైత్యం'గా మన్ననలు అందుకున్నది. నేడు కేవలం దిబ్బగా కనిపించే మహాచైత్యం ఒకప్పుడు కడు శోభాయమానం. శాతవాహనులు, ఇక్ష్వాకులు, చాళుక్యులు, పల్లవులు, సాలంకాయనులు, విష్ణుకుండినులు, కాకతీయులు, కోట పాలకుల హయాంలో 13వ శతాబ్దం వరకూ దీపాలదిన్నె సర్వాలంకృతగా ఉండేదని పలుదేశాల యాత్రాసాహిత్యం వెల్లడిస్తోంది.

బౌద్ధంలో పవిత్రమైన ప్రతీకలు ఎనిమిది. వాటిలో పద్మం ముఖ్యమైనది. మాటలు చెప్పడం, వినడం, సంవాదం చేయడం కంటె ఒక్కొక్కపరి దర్శనం వివేకాన్నిస్తుందని బుద్ధుడు పలుమార్లు చెప్పాడు. మనస్సుతో పద్మాన్ని అవలోకనం చేస్తే దారి కన్పిస్తుందని సూచించాడు. మనిషి అస్తిత్వం బురదలోనే వేరూనుకుని ఉంటుంది. నీటి మట్టానికి అనుగుణంగా పది పన్నెండు అడుగుల ఎత్తువరకూ తూడును పెంచుకుంటూ జలరాసిపై విరబూస్తుంది. సమస్తవిశ్వాన్నీ తనపై నిలచిన నీటి బిందువులో ప్రతిఫలిస్తుంది. తన లేమిలోనూ నీటిని శుభ్రపరచే అమూర్తద్రవ్యంగా మారిపోతుంది. మహాజనులనుంచి పువ్వులను స్వీకరించిన గంధకుటీరునికి పువ్వుల కంటే ఇవ్వగల గొప్ప కానుక ఏమి ఉంటుంది.

అమరావతి శిల్పులు పూలదండల తోరణాలలో తమదైన ముద్రను చూపారు. ఇరవై ఏడు మీటర్ల ఎత్తు, ఏభై మీటర్ల వ్యాసార్థం కలిగిన అమరావతి మహాచైత్యం పద్మంపై నిలచిన బుడగలా అర్థగోళాకతిలో ఉంటుంది. చైత్యం చుట్టూ ఐదు మీటర్ల ప్రదక్షిణ వృత్తం ఉంటేది. ప్రదక్షిణ వృత్తానికి శిల్పాలలతో అలంకరించిన ప్రహరీ ఉండేది. ఈ వృత్తంలోకి వచ్చేందుకు వెళ్లేందుకు నాలుగు ద్వారాలు. ప్రవేశద్వారాల వద్ద, ప్రహరీ చుట్టూ, చైత్యం చుట్టూ పూలదండలను అలంకరించేవారు. ఎలాంటి దండలు? తరాలు గడచిన తర్వాత సందేహం రావొచ్చు కదా. చైత్యం ఇతరేతర కారణాలవలన శిథిలమైనా మరలా పునర్నిర్మించుకునేందుకు వీలుగా బీజరూపంలో నమూనా చైత్యాన్ని రూపొందించినట్లు, పూలదండలనూ శిల్పాలలో మలచారు శిల్పులు. 50 మీటర్ల వ్యాసార్థం అంటే దాదాపు 158 మీటర్ల చుట్టుకొలత. మహాచైత్యం చుట్టూ అలంకరించే పూమాల ఎంత మందంలో ఉండాలి? ఆ పరిమళపు వాసనలు ఎంతగా పరివ్యాప్తమయ్యేవి! శిల్పమే చూచాయగా చెబుతుంది. నిలువు మందం దండ. పడిపోకుండా మోకాలు, మోచేయి ఆసరా చేసుకోవాలి. దీపాలదిన్నె అలంకరణవేళ అయ్యింది అనే హడావుడిలో బారలకు అందని మండపు దండతో పరుగులెత్తుతున్న పడుచువాండ్ల హైరానా. గాంధారశిల్పంలో ఈ తరహా శిల్పాలు రియలిస్టిక్ కొలతలతో ఉంటాయి. అమరావతి ఆర్ట్ శిల్పశాస్త్రానికి ఈస్తటిక్స్ నేర్పింది!

మూడు అడుగుల పది అంగుళాల వెడల్పు, రెండు అడుగుల ఎనిమిది అంగుళాల ఎత్తు కలిగిన పల్నాడు మార్బుల్‌పై అమరావతి శిల్పులు రూపొందించిన 'గజమాల' శిల్పాన్ని క్రీ.శ.1816 మార్చ్ నెలలో బ్రిటిష్ చిత్రకారులు నకలు తీసారు. బ్రిటిష్ లైబ్రరీలో ఈ డ్రాయింగ్ ఒరిజినల్ ఉంది. ఒరిజినల్ శిల్పం న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియంలో ఉంది. డ్రాయింగ్‌లో ఉన్న వ్యక్తులు, వివరాలు శిల్పంలో లేకపోతే విచారం వేస్తుంది, సహజంగానే. మిగిలిన శిల్పంలోకి చూపులు సారించండి. 'కంటి కంటి నిలువు చక్కని మేను దండల ….' అనే అన్నమయ్య కీర్తన, ఎం.ఎస్. సుబ్బలక్ష్మి స్వరంలో విన్పిస్తే, తర్కానికి పోకండి. ఆనందించండి!

– పున్నా కృష్ణమూర్తి
7680950863

ద్వారబంధం



మైథిలి అబ్బరాజు

మైథిలి అబ్బరాజు వృత్తి రీత్యా మైథిలి వైద్యులు, గైనకాలజిస్ట్. తన కథలు.... కవితలు... సాహిత్య వ్యాసాలతో పాఠక ప్రపంచానికి, ముఖ్యంగా, ఆన్ లైన్ పాఠకులకి చిరపరిచితులు. గుంటూరు పుట్టినూరు, తాడేపల్లిగూడెం మెట్టినూరు. ప్రస్తుతం బెంగుళూరులో నివాసం. ప్రాచీన ఆధునిక సాహిత్యాలని సమన్వయం చేసుకోగలిగిన అక్షరాపేక్ష, అధ్యయనశీలం ఉన్న అరుదైన సాహిత్యాభిలాషి. నిరాపేక్షగా, నిష్కామంగా మనుషుల్ని కమ్మి, పరిమళం పంచి, తమ పరిమళంలో వారినీ భాగం చేసుకునే పూలవంటివి మైథిలి అబ్బరాజు రచనలు.

"ఫిబ్రవరి లో ముహూర్తాలున్నాయట , అమ్మ కనుక్కుంది. నీకు ఏ డేట్ ఓకే నో చెబితే –"

ఒప్పుకుందా ఇతన్ని పెళ్ళి చేసుకుందుకు ? ఎప్పుడు ?

"కొంచెం టైమ్ కావాలి మోహన్, నాకు"

"ఇదింకా సెప్టెంబరే , చాలా ఉంది టైమ్"

"కాదూ, అసలు మనం..."

"మోకాళ్ళ మీద కూర్చుని ప్రపోజ్ చేయలేదనా నేను? ఇప్పుడొచ్చి చేసేస్తా పోనీ–"

"హే. ఊరుకో. రేపు మాట్లాడుకుందాం"– ఫోన్ పెట్టేసింది. ఆలోచన నిలవటం లేదు. అవునూ కాదూలు ఎడా పెడా అలల్లాగా కొడుతుంటే నీటి అడుగున శ్వాస తీసుకుంటున్నట్లుంది.

మోహన్– కాదనేందుకే లోపమూ లేనివాడు, బహుశా తన కంటె అన్నింటా ఎక్కువైనవాడు. ఆ మీదట – తరచూ తనని నవ్వించగలవాడు, అదేమంత చిన్న విషయం కాదు. పెళ్ళి అయాక ఇక్కడ ఈ పల్లెటూళ్ళో ఉండేది లేదనీ తాను పూర్తిగా నగరవాసిననీ నిజాయితీగా ముందే చెప్పేశాడు. ఆమెకి ఆ ఊరూ ఆ చోటు అతిప్రియమో అప్రియమో ఎప్పుడూ తేల్చుకోలేని మీమాంసే గనుక అదొక అడ్డంకి కాకపోవచ్చు. ఇక్కడ హాయిగా ఉందంటున్నారు గానీ అమ్మా నాన్నా తనెక్కడుంటే అక్కడే.

తనలో ఒక భాగానికి అతను సరిపడుతూండక పోలేదు. జీవితం మొత్తాన్నీ ముడేసుకోవటమంటే ... పెళ్ళంటే అంతా పంచేసుకోవటమన్న భ్రాంతి అయితే లేదు గాని, ఆ అదనపు కొంచెం ఏదో ఉండరాదా!

ఏదో చెప్పాలి, ఇంకేదో తెలుసుకోవాలి– మెలికల కాలిబాట వెంబడి, ఎంత సాపు చేస్తున్నా తిన్నగా నిలుచోని మనస్సుతో అతని ఇంటికి. చాలా ఏళ్ళబట్టీ ఎవరూ ఉండక బాగా పాడై పోయిన ఇంటికి రెణ్ణెల్ల బట్టీ వీలైనన్ని మ–రమ్మత్తులు చేస్తున్నారు. సిటీ ఒకప్పుడు ఎంతో దూరమనిపించేదిగానీ ఇప్పుడు ఆ చుట్టుపక్కలే రిసార్ట్ లు కడుతున్నారట, అందుకని. అతనే చెప్పాడు.

మోహన్ వాళ్ళమ్మ బాగానే పలకరిస్తుంది. లోపల్లోపలైతే ఇంత కన్న మంచికోడళ్ళు ఒకరిద్దరు తెలిసి ఉన్న అసంతృప్తి. గాజు పువ్వురేకులాగా ఉండే యామిని నాజూకుదనం బలహీనతగా కనిపిస్తుంటుంది ఆమెకి.

మేడ మీది హాల్‌లో, మోగుతూన్న టివి కట్టేయించి కూర్చోబెట్టింది. ఏదో ఒక శబ్దం లేకుండా ఎక్కువ సేపు ఉండటం మోహన్‌కి ఇబ్బంది, అయినా – ఏదో చెప్పబోతున్నట్లుంది కదా అని.

కాలు నిలవనట్లుగా అటూ ఇటూ తిరుగుతోంది , అతను వినోదంగా చూస్తున్నాడు. ఒప్పుకోదనే సందేహం కొంచెం కూడా లేదు .

పడమటి వైపు గోడ దగ్గర, ఆగి నిలబడి ఉండిపోయింది. ఇలా కూడా అవుతుందా ? ? ?

"లోపల పడేసిన పాత ఫోటోలన్నీ శుభ్రం చేయించి తగిలిస్తున్నాం లే, వింటేజ్ లుక్ కోసం"– చెప్పాడు.

"ఇది – ఇతను– ఎవరు?" వీలైనంత మామూలుగా పెట్టుకున్న గొంతుతో అడిగింది.

"అతనా– మూడు తరాల కిందటి వాడటలే, మా ఇంటి పేరే. చిన్నప్పుడే పోయాడట, ఏం? ఎందుకు?"

యామిని ఏమీ అనలేదు. చూస్తూండిపోయింది.

చందమామ నుంచి తెంపుకొచ్చినట్లున్నాడు. పద్దెనిమిదేళ్ళకి మించి ఉండదు వయసు. అప్పటి కాలానికి నాగరికమైన దుస్తులు. మొహం అంతట్లోనూ కొట్టొచ్చినట్లున్న ఇంతలేసి కళ్ళు. అప్పుడే చూస్తున్నవారికి కూడా పరిచితమనిపించే నవ్వు. ఎంత వెనక్కి దువ్వి ఉన్నా నుదుటి మీదికి మెత్తగా జారే జుట్టు అవును, చీకట్లో మెరిసే జుట్టు.

ఇతను ఉన్నాడు. ఒకప్పుడయితేనేం, నిజంగానే ఉన్నాడు.

"చూశాను మోహన్ ఇతన్ని. స్నేహితుడు నాకు"

"ఓహో, అలాగా –ఎక్కడా, కలలోనా?"

ఆ చిన్న వెటకారాన్ని పట్టించుకోలేదు ఆమె–

"లేదు, నిజం గానే. మా ఇంటి దగ్గర , ఉత్తరం వైపు తోట లేదూ, అక్కడ"

"చిన్నప్పుడు?"

"వూ"

"ఆ తోటలో దయ్యాలు తిరిగేవని అనేవారు కదా"

"ఏమో, తెలీదు. శిరీష పిన్నితో వెళ్ళాను లోపలికి, అక్కడ కనిపించాడు. చాలా సార్లు"

"పిచ్చి శిరీషంటారూ, ఆవిడేగా?"

యామినికి బుస్సుమని కోపం పొంగింది. "మా పిన్ని పిచ్చిది కాదు"

"అంటే అలాగని కాదూ, కొంచెం తేడా అనేవాళ్ళు కదా – నీకేదో చెబితే నువ్వేదో ఊహించుకుని ఉంటావు. చిన్న పిల్లలకి నిజానికీ ఊహకీ పెద్దగా తేడా తెలీదు కదా"

ఒక కుర్చీలో కూలబడిపోయింది యామిని.

కదలదు, పలకదు.

విసుగొచ్చింది మోహన్‌కి.

"కమాన్ యామినీ, దీనికేం అర్థం లేదు, నీకూ తెలుసు. రా, కిందికి వెళదాం"

"నువ్వు – నువ్వు నన్ను నమ్మటం లేదు, కదూ?"

"నమ్మేందుకేమైనా ఉందా ఇందులో? ఆ ఆవిడేదో ఊహని నీ బుర్రలో పెట్టి ఉంటుంది అంతే"



"అది కాదు మోహన్– నేను ఇతన్ని పన్నెండేళ్ళ కిందటే చూశాను. ఎప్పుడో చచ్చిపోయిన వాడిని, ఎప్పుడూ చూసి ఎరగని వాడిని– మా పిన్ని గానీ నేను గానీ ఎలా ఊహించుకోగలం చెప్పు?"

యామిని ఏ లాజిక్‌ని చూపాలనుకుందోగాని అది మోహన్‌కి ఎక్కలేదు.

'ఈ పిల్లకి కూడా స్వల్పంగా పిచ్చి లేదు కదా ఛ. కాదులే, కొంచెం సెన్సిటివ్ అంతే' – తనకి తను ధైర్యం చెప్పుకుంటూ –

"సర్లే. వదిలేయి.పోన్లే ", condescending గా చేయి అందుకోబోయాడు. యామిని అందలేదు.

తానింకెక్కడో ఉంది ఆమె. ఇతనితో– అసలే సన్నటి దారం, అదీ తెగినట్లైంది. చర చరా మెట్లు దిగి వెళ్ళిపోయింది ఇంటికి. ఆ సాయంత్రం మేసేజ్ పెట్టింది – "క్షమించు, నువ్వూ నేనూ సంతోషం గా ఉండలేం. పెళ్ళి మాట మర్చిపో"అని.

అతను వచ్చి బ్రతిమాలాడు, నచ్చజెప్పబోయాడు. యామిని ఒప్పుకోలేదు.

"నీదేం తప్పు లేదు మోహన్, నిజంగా. నీకూ నాకూ సరిపోదు అంతే."

మర్చిపోయాననుకుంది . కాదు. అంతా గుర్తుంది. ఎదురీదటం కన్న మునకే సుఖమని అనిపిస్తూ.

ఆమె మీద అతనికి నిజంగా ఇష్టమే. కాస్త ముక్తసరిగా ఉంటేనేం, ఈ కాలపు పిల్ల కాదు . చక్కగా ఉంటుంది కూడాను, దానికి మించి అన్ని ఎకరాల తోటలు ....

మోహన్ వాళ్ళమ్మకి ముందు కోపమొచ్చింది, తర్వాత ఊపిరి పీల్చుకుంది. ఆ వింత పిల్లని చూస్తే ఎప్పుడూ ఇబ్బందిగానే ఉండేది ...అమ్మయ్య.

కొద్ది రోజుల్లో తల్లీ కొడుకూ సిటీకి వెళ్ళిపోయారు.

* * *

సత్యానికీ స్వప్నానికీ మధ్య ప్రదేశం నుంచి జన్మించి వస్తారు కొందరు, యామిని అలాంటిది.నాలుగంటే నాలుగు వెన్నెల దారాలు మెలిపెట్టి తీర్చినట్లు పల్చగా ఊగే దేహం, ఉన్న చోట లగ్నం కానట్లుండే కవళిక. అందుకు విడిగా కారణమంటూ ఏమీ లేదు. ఒక్కత్తే పిల్ల, నెత్తి మీద పెట్టుకు చూసుకునేవారు. సొంత ఊరు, బంధు బలగం బాగా పెద్దది. ఇప్పుడంటే తగ్గిపోయింది గాని ఇదివరకంతా సెలవలిస్తే తామర తంపరగా రెండువైపుల పిల్లలూ అక్కడ తేలేవారు. కలివిడిగా ఆడుకోదనేం కాదు – పిలిస్తే వెళ్ళేది గానీ లేకపోతే ఒక మూలన పుస్తకం పట్టుకు కూర్చునేది. స్నేహం గానే ఉండేది గాని స్నేహం చేసేది కాదు. స్వభావతః సిగ్గరి అనుకుని చాలా మంది సరిపెట్టుకునేవారు. కవిత్వం ఒంటబట్టిన తాతగారొకరు మాత్రం కాస్త భయపడేవాడు – ఇది ఈ లోకపు దినుసు కాదేమోనని. ఆమెకి యామినీపూర్ణతిలక అని పేరు పెట్టినది ఆయనే.

కొన్ని తరాలనుంచీ విద్యావంతులైన కుటుంబం. ఇంటినిండా ఎవరెవరివో బోలెడన్ని పుస్తకాలు. క్రిసెంట్ మూన్ నుంచి వేస్ట్‌లాండ్ దాకా వచ్చేసింది పన్నెండేళ్ళకి. పద్యాలూ బాలడ్స్‌లలో వర్ణించే గంధర్వ గాథలు ....ఆ నిషిద్ధ సాగరాల అలల పైన ఊగుతుండేది.ఎవరినీ ప్రత్యేకించి గుర్తు పట్టినట్లూ గుర్తు పెట్టుకుని బెంగ పడేట్లూ ఉండేది కాదు .

యామిని నాన్న ఉద్యోగానికి వెళ్ళలేదు – అవసరమూ ఆసక్తీ లేక. తల్లిదండ్రులు పెద్దవాళ్ళై పోతున్నారని ఊళ్ళోనే ఉండిపోయాడు. తెలివి గల పిల్ల, ఎక్కడ చదివితేనేమని అక్కడి బళ్ళోనే కూతురుని చేర్చాడు. చాలా కొద్ది మందికే తట్టే విషయం– ఆ ఊరు చాలా అందమైనది. ఒక చివరన, వాళ్ళ పాతకాలపు ఇల్లు, చుట్టూరా – ఇంకానూ. ఆ వైపున కొండల్లోకి పచ్చగా పాకే అడవి, దానిలో కలిసిపోయే ఉత్తరపు తోట. మధ్యన పరుగు పెట్టే ఏరు.

తాతగారు పోయిన సంవత్సరం తర్వాతి ఏడు – ఆ వేసవి కాలం శిరీషని తీసుకువచ్చారు అక్కడికి, కొన్నాళ్ళు ఉంచేసేందుకు. అమ్మకి బంధువో నాన్నకో తెలీదు గాని, 'పిన్ని' అని చెప్పారు, నిజానికి అమ్మా నాన్నా ఒకరికొకరు బంధువులే. మేడ మీద ఒక కొసలో, ఎక్కువ చప్పుళ్ళు వినిపించని చోట శిరీష పిన్నికి గది ఇచ్చారు. తాతగారి అన్నదమ్ముల ఇళ్ళన్నీ దగ్గర దగ్గరే ఉండేవి, త్వరలోనే సెలవులకి వచ్చి వాలే జనంతో అన్నీ నిండిపోయాయి. అందరూ అన్ని చోట్లా ఉంటుండేవారు.

ఏదో మూలన తన కన్నా పెద్దగా కనిపించే పుస్తకాల్లో తలదూర్చి ఉండే యామినిని ఎవరూ అంత పట్టించుకునేవారు కారు, పక్కనే అనేసుకునే వారు–

"అదేమిటే, శిరీష సంగతి ఇంక అంతేనా?"

"ఏం చేస్తామమ్మా, కర్మ..."

"చిన్న వయసే కదే, మళ్ళీ పెళ్ళి చేసేయచ్చుగా"

"ఎవరం వద్దంటామమ్మా? అది అసలు మనసు తిప్పుకుంటేనా? అక్కడే ఉంటే మరీ క్షీణించిపోతోందని, డాక్టర్‌లు వేరే చోటికి

తీసుకుపొమ్మన్నారుట. మందులు ఒక్క పూట కూడా మానకుండా ఉంటే, కొన్నాళ్ళకి– గుణం కనిపించవచ్చుట"

కొద్ది కొద్దిగా మొత్తం తెలిసింది యామినికి. పిల్లలెవరూ శిరీష ఉన్న చోటికి వెళ్ళేవారు కాదు, యామినికి మాత్రం వెళ్ళాలనిపించేది. ఒక రోజున, ధైర్యం చేసి–

కిటికీ పక్కగా , తెల్లటి దుప్పట్లు వేసి ఉన్న పక్క మీద వాలి ఉంది శిరీష. నిద్ర కాదు, తెలుస్తూనే ఉంది. పొడవాటి నల్లటి రెప్పలు చెంపల మీద నీడలు తేలుతున్నాయి. అలికిడికి కళ్ళు విప్పి చూసింది – గడ్డ కట్టిన మంచులాంటి నవ్వు. రమ్మని చేయి ఊపింది.

మెల్లిగా వెళ్ళి పక్కన కూర్చుంది యామిని.

వానొచ్చేట్లుంది, చల్ల గాలి తిరిగింది. కిటికీ తెరల కదలిక అంతే ఇద్దరూ మెదల్లేదు, మాటలు లేవు. ఏదో సాపత్యం – తెలుస్తోంది.

ఆ తర్వాత– అలాగ, ఎవరూ గమనించరనుకున్నప్పుడు , అంతా మధ్యాహ్నపు నిద్ర కి పడేప్పుడు– వెళుతుండేది.

చల్లనిదో వెచ్చనిదో తేల్చలేని ఒక సన్నని జల – ఇద్దరినీ తడుపుతుండేది.

ఒక రోజున, నిద్ర లేస్తూనే – శిరీష మొహంలో ఇదివరకు లేని వెలుగు. తర్వాతి రోజుల్లో అది ఇంకొంత పెరిగి స్థిరపడింది.

"దీనికి బాగవుతూన్నట్లుంది" అనుకున్నారు పెద్దవాళ్ళు. నిజానికి ఆమె శరీరం శుష్కిస్తూనే ఉంది, ఇది ఆరోగ్యానికి సంబంధించింది కాదు.

ఆ మాట యామినికి తెలుసు, స్పష్టంగా.

ఆవాళయితే ఎప్పుడూ చూడని ఉత్సాహం శిరీషకి. పొంగిపోతోందంటారే, అలా ఉంది. ఆ కారణాన్ని తనలో తాను ఇముడ్చుకోలేనట్లుంది.

"మిన్నీ , నీకొక సంగతి చెప్తాను, ఎవరికీ చెప్పకుండా ఉండగలవా?"

రహస్యం ! ఎందుకు చెప్తుంది, అస్సలు చెప్పదు.

"అయితే, ఇవాళ రాత్రి అందరూ నిద్ర పోయాక ఇక్కడికి రా, నిన్నొక చోటికి తీసుకెళతాను"– అక్కడెవరూ లేకపోయినా కూడా గుసగుసగా చెప్పింది శిరీష.

వెళ్ళింది. కిటికీల్లోంచి కురుస్తూ గది నిండా వెన్నెల. శిరీష తెల్లటి పట్టు చీర కట్టుకుని మిలమిలలాడుతోంది.

"ఎంత బావున్నావో పిన్నీ ,ఈ చీర ..."

"నా పెళ్ళిచీర ఇది"– గర్వంగా చెప్పుకుంది శిరీష.

యామిని చెయ్యి పుచ్చుకు తీసుకుపోయింది. ఉత్తరపు తోట వైపుకి.

"పిన్నీ, ఇది–ఇక్కడ..."

"దయ్యాలుంటాయా?"

"కాదు–"

"లోపలికి వెళ్ళినవాళ్ళు బయటికి రారు ఒక్కోసారి, అదేగా? అలా ఏం ఉండదు– రా, వెళదాం. ఎప్పుడు కావస్తే అప్పుడు వెనక్కి రావచ్చు."

"మరి...అప్పుడెప్పుడో, నా అంత అమ్మాయెవరో– బయటికి రానేలేదటగా?"

"తనకి రావాలనిపించలేదేమో మరి"

ఆ అమ్మాయి పేరు మీనాక్షి. తాతగారికి చెల్లెలు. అప్పటినుంచే ఆ తోట తలుపు తాళం పెట్టి ఉంచారు.. తోట లోపలంతా గాలించి, అనుకుని ప్రవహించే ఏటిలో పడిపోయిందేమోనని అందులో కూడా వెతికారట, మీనాక్షి దొరకనేలేదు. అన్నీ తెలుసు యామినికి.

భయం వేసింది. కాని వెనక్కి వెళ్ళిపోవాలని లేదు. తుప్పు పట్టి ఉన్న తాళం కీచుమంటూ తెరుచుకుంది.

తోట లోపలి గాలి మరొకలా ఉంది. ఏదో ఒత్తిడి అందులో – అదుముతోంది, లాగుతోంది కూడా.

వెన్నెల వేరేలా ఉంది, తెలి వాయులీనం లాగా. మెలకువ లోంచి నిద్ర లోకి జారే ఆ కొద్ది క్షణాల మత్తు , ఆ మేరకి విస్తరించుకున్నట్లు – ఇంద్రియానుభూతులు కలగలిసిపోతూ.

పగటి పూట వేటికవి విడి విడిగా అనిపించే చెట్లన్నీ ఆ రాత్రి వేళ ఒక దానిలోకి ఇంకొకటి లీనమవుతున్నాయి.

ఎవరూ ఆ లోపలి మొక్కలకి నీరు పోసి పాదు చేయటం యామినికి తెలియదు– కాని జాజిపూల పందిళ్ళు విరగబూసి ఉన్నాయి.

వెదురుపొదలు, వంగి ఉన్న వాటి కొమ్మలకి రంగు రంగుల లాంతరులు.

ఉన్నట్లుండి శిరీష, విడిపించుకుని పరుగెత్తింది.

గుబురు గుబురు నీడల్లోంచి – అతను నడిచి వస్తున్నాడు. ఎవరో ఊహించింది యామిని.

ఇద్దరూ చేతులు పట్టుకుని ఎక్కడికో వెళ్ళారు. యామిని ఒక్కతే అయింది, కాని ఇప్పుడు భయం లేదు.

పెద్ద నాగమల్లె చెట్టు , చుట్టూ గుండ్రంగా అరుగు కట్టి ఉంది.

రెండు జడలల్లోనూ మల్లెపూల దండలు పెట్టుకుని , లేత నీలం రంగు పట్టు పరికిణీ జాకెట్ వేసుకుని ఒక అమ్మాయి అటుగా వచ్చింది.

యామిని గుర్తు పట్టింది . ఆమె మీనాక్షి. తాతగారి గదిలో పాత ఫోటో ఉంది, పెద్దది. అందులో రంగులు తెలియవు గాని, ఈ బట్టలే వేసుకున్నట్లుంది.

ఎంతో దగ్గరి మనిషిలా యామిని పక్కనే కూర్చుంది. ముట్టుకుంటే మామూలుగానే ఉంది, కాసేపు ఆడుకున్నారు కూడా.

నక్షత్రాలు చిక్కబడుతున్నాయి.

ఎవరో పాడుతున్నారు దూరం నుంచి ఉహూ. వెదురుపొదల్లోంచి దూరే గాలి శబ్దమేమో. నెమ్మది నెమ్మదిగా కళ్ళు మూతలు పడిపోయాయి .

పిన్ని లేపుతోంది. లేచి చూస్తే వెన్నెల మసక బారుతోంది, కాసేపట్లో తెల్లారుతుంది కాబోలు.

ఇంటికి వెళ్ళాక – రెండు రోజులు అదే పనిగా నిద్రపోయింది యామిని. వాళ్ళమ్మ కంగారు పడింది. నాయనమ్మ దిష్టి తీసింది.

మూడో రోజుకి గాని పిన్ని గదికి వెళ్ళలేదు.

కృష్ణ నా కలలో వచ్చి చెప్పాడు – అడిగే ముందే చెప్పింది శిరీష.

" అక్కడికే రాగలడా ఆయన?"

" ఊ. అక్కడికే. పౌర్ణమి రాత్రి మాత్రమే. వాళ్ళున్న లోకానికీ మన దానికీ కొన్ని చోట్ల ద్వారాలు ఉన్నాయట భూమి మీద– మన తోటలో ఉన్నది ఒకటి. ఆ తలుపులు నెలకి ఒక్కసారే తెరుచుకుంటాయట"

"అయ్యో, నాకు రోజూ వెళ్ళాలనిపిస్తోంది"– యామినికి అంత గాఢమైన కోరిక ఎప్పుడూ దేనిమీదా పుట్టలేదు.

కొంచెం నవ్వింది శిరీష. ఇంకా చాలా అందంగానే కనిపిస్తోంది, అలిసిపోయినట్లు కూడా.

తర్వాతి నెలలో వెళ్ళినప్పుడు, చాలా సందడిగా ఉంది. అలా అని, అంతా స్పష్టంగా ఏమీ లేరు, కనుకొనలకి అవతలగా కదిలిపోయే ఆకృతులేవో చూపు నిలిపితే అక్కడ ఉండవు.

అది జూన్ నెల, 21 వ తేదీ. అవును, షేక్స్పియర్ చెప్పిన కల.

మీనాక్షి ఉంది, ఇంకెవరో అమ్మాయిలతో ఆడుతోంది. యామిని వాళ్ళతో కలిసింది గానీ ఆ ఆట నచ్చలేదు కాసేపటికి.

ఆ నాగమల్లి చెట్టు దగ్గరే, విచ్చుకుని రాలిన తెల్లటి పువ్వుల మధ్యన కూర్చుని అప్పుడు కనిపించాడు అతను– శశాంక. వెలుతురు ఒక చోట నిలిచి చిందిపోతూ ఉన్నట్లుగా. తక్కిన ప్రపంచం మొత్తం వినమ్రంగా వెనక్కి తప్పుకుంది. ఒకరినొకరు గుర్తుపట్టారు. అవి ప్రారంభ యౌవనపు నిండైన వాకిళ్ళు ఏ లోటూ ఆరాటమూ లేని ఆ సమ్మేళనానికి మానవ భాషలో పేరు లేదు– ఒకరి పక్కనే ఒకరు ఉన్నారనేది మాత్రం తెలుసు.

మళ్ళీ వెళ్ళగలిగే వరకూ అతనే యామిని ధ్యాస. శిరీష విషయం ఎవరైనా పట్టించుకున్నారో లేదో గాని, ఈ పరధ్యానం రోజు రోజుకీ ఎక్కువవుతుండటం అమ్మా నాన్నా ఇద్దరినీ కంగారు పెట్టింది. "ఆ శిరీష తో దీన్ని ఎక్కువ తిరగనీయకండే అమ్మా" నాయనమ్మ అక్కరగా హెచ్చరించింది. అప్పటినుంచీ మామూలు రోజుల్లో శిరీష దగ్గరికి వెళ్ళటం తగ్గి పోయింది.

ఆ రాత్రులు ఊయలల లాగా వెండి గొలుసులతో

ఆకాశం నుంచి వేలాడేవి కాబోలు - వాటికవి విడిగా. జోరున వాన కురిసేప్పుడూ తోట లోపల వెన్నెలే...మరికొంత చలిగా, అంతే. ఆరు పౌర్ణములు గడిచాయి. రాత్రి గడుస్తూన్న కొద్దీ చంద్రుడు ఇంకా వెలుగుతుండేవాడు. అతని అడుగుల వెంట కాలం కొనసాగేది. నిమిషాలు, పోగుపడిన కానుకల మల్లే - తోట అంతా జల్లుకుపోతే బాల్య తారుణ్యాల నడిమి కాలం అలాగ శాంత పరిమళ భరితమైంది సమస్తమొక మెత్తని విభాసం. గాంధర్వపు నిశ్చింత.

అతను ఎవరూ ఎక్కడుంటాడూ - అడగాలని చాలా సార్లు అనుకునేది. కనిపించాక ఆ మాట గుర్తొచ్చేది కాదు. "ఈ సారి, మళ్ళీ సారి–"

చిట్ట చివరికి, ఆ కృష్ణ పాడ్యమి మధ్యాహ్నం నిద్రపోయిన శిరీష ఇంక లేవలేదు. ఆ మొహం లో అద్భుతమైన శాంతీ ఆనందమూ ముద్రించుకుని ఉండిపోయాయి, చూసిన పెద్దవాళ్ళు కళ్ళు తుడుచుకున్నారు . లేవదీస్తుంటే తెలిసింది అందరికీ , ఎంత కృశించిపోయి ఉందో.

యామినికి, విచిత్రంగా - ఎక్కువ బాధనిపించలేదు. కృష్ణ దగ్గరే ఎప్పుడూ ఉంటుంది కాబోలు ఇక

కొద్ది రోజులు గడిచాక, శిరీష గది మొత్తం వెతికింది తాళం కోసం –లేదు, ఎక్కడా లేదు.

ఆ తర్వాతి పౌర్ణమి రాత్రి వెళ్ళింది. తాళం బిగిసిపోయే ఉంది. ప్రయత్నం...అర చేతులు బొబ్బలెక్కి నెత్తురు చిమ్ముతూ, తెల్లవారేవరకూ. కంచె ఇవతలే పడి ఉన్న యామినిని ఎత్తుకు తీసుకువెళ్ళారు.

ఒట్టి కట్టు కథలుగా కొట్టివేసినవి అన్నీ విపరీతంగా భయపెట్టాయి అందరినీ.

నాయనమ్మని కూడా తీసుకు ఇల్లు తాళం పెట్టి వెళ్ళిపోయారు. కౌలు విషయాలు చూసేందుకు నాన్న వెళ్ళి వచ్చేవాడు అంతే.

అమ్మా నాన్నా నాయనమ్మా విడి విడిగానూ కలిసీ నిజాన్ని యామినికి అర్థం చేయించారు.

ఇదీ అదీ రెండూ నిజమే అవకూడదా? ఒకటి కంటే ఎక్కువ నిజాలు ఉండకూడదా?

ఆ ప్రశ్నకి ఎవరూ సరైన జవాబు చెప్పారు కారు గాని, ఏళ్ళు గడిచేకొద్దీ అది భ్రాంతి అని తనే నమ్ముతూ వచ్చింది యామిని. అసలు అదొక తిరస్కృతి బహుశా, బాధ నుంచి తప్పించుకుందుకు.

అయిదారేళ్ళపాటు కలత నిదర కలలు, ఉలికిపడి లేవటాలు - ఆ తర్వాత - అలజడి ఉనికిలో కలిసిపోయింది.

జ్ఞాపకం– దోసిట్లో నింపి దాచిన నీరు లాగా జారిపోయింది, జాడ లోపల ఉందో లేదో.

ఆరోగ్యంగా పెద్దదైంది, చదువు అయిపోయింది. ఎప్పటిలానే, చెప్పుకోదగిన స్నేహితులు ఏర్పడలేదు - పరిచయస్తులకి ఆమె పైన ఫిర్యాదులూ లేవు.

అప్పటికిక ధైర్యం వచ్చి, ఇన్నేళ్ళ తర్వాత, ఈ ఊరికి– ఈ ఇంటికి అక్కడే దాటిపోవాలనే నాయనమ్మ కోరిక మేరకి. ఆ పాత ఇళ్ళు కొన్నిట్లో ఒకరూ ఇద్దరూ ఉన్నారు, కొన్ని పూర్తిగా శిథిలమైనాయి. ఏటికవతలి అడవినంతా నరికి చేసిన ఇళ్ళ స్థలాలు. మళ్ళీ తోట లోకి వెళ్ళలేదు . ధైర్యం చాలలేదు.

పల్లెటూరి చివర ఆ నిశ్శబ్దం లో కి తిరిగి - చదువుకుంటూ, పగటిపూట పక్కనే కళాశాలలో సాహిత్యం పాఠాలు చెబుతూ–కవిత్వం రాసుకుంటూ.

ఏమో, ఏదో ఒకనాటికి ఆ తలుపులు తెరిచేదేమో?

ఏడాది పూర్తవుతుండగా మోహన్ వాళ్ళు వచ్చారు.

* * *

మనసు పొరల అట్టడుగుకి నెట్టుకున్న శశాంక ఇప్పుడు పైకి వచ్చాడు, నిజంగా అతను జీవించి ఉన్నప్పటి చిహ్నాన్ని చూశాక చాలా కష్టంగా ఉంది– చాలా.

ఇరవై నాలుగేళ్ళ యామిని - అప్పటి పన్నెండు పదమూడేళ్ళ పిల్లగా ఏడ్చింది అతనికోసం.

ఇద్దరిదీ ఒక కాలం కాదు - ఇన్ని ఏళ్ళ ఎడం. ఎక్కడున్నాడు? ఎలా కనిపిస్తాడు?

బాల్కనీ లో నిలుచుని దూరంగా కనిపించే తోట వైపుకి చూస్తోంది. చంద్రోదయమైంది - పెద్దగా ఉన్నాడు చంద్రుడు. వెళ్ళి కాలెండర్ చూస్తే - పౌర్ణమి రేపే.

పగటి పూట అక్కడ తిరుగుతూ తాళాన్ని కదిలించి చూసింది. అటూ ఇటూ చూసి, రాయి పుచ్చుకు బద్దలు కొట్టింది.

చీకటి పడింది. అప్పుడే వెళ్ళాలన్న ఆరాటాన్ని బలవంతాన ఆపుకుంది.

కాలం అతి నిదానంగా నడుస్తోందా? ఎంతకీ పడుకోరేం వీళ్ళు?

రెండు జాముల రాత్రి గడిచింది. వర్షం మొదలైంది. తోట లోపల పడదుగా ...

గొడుగు అక్కర్లేదులే, ఒక్క పరుగున లోపలికి.

లోపలా కురుస్తోంది వాన. అయినా చెట్లు ఎలాగో ఉన్నాయి. పేరుకేవో ఆకులు, ఒక్క పువ్వూ లేదు.

అడవీతోబాటు అంతా పోయిందా? ఎప్పటికీనా? అవునా?

"శశీ, శశీ ..." - గొంతెత్తి పిలిచింది. తాము కూర్చున్న చోట్లన్నీ తిరిగింది. మూల మూలలా వెదికింది...లేదు. రాడు.

తనెవరో ఎక్కడికి వెళ్ళాలో గుర్తు రాలేదు . బావురుమంటూ అరుగు మీద కూలబడింది. ఏడ్చేడ్చి సొమ్మసిల్లి పోయింది అక్కడే.

లేచేసరికి వాన లేదు, వెన్నెలా మాసిపోతోంది. మళ్ళీ పెద్ద పెట్టున దుఃఖం వచ్చింది. మళ్ళీ పిలిచింది, మళ్ళీ, మళ్ళీ.

"ఆ. ఆ. ఎవరూ?" - జవాబు వచ్చినవైపుకి పరిగెత్తింది.

అతనే. కాస్త పెద్దవాడయాడు, బట్టలు వేరేలాగా వేసుకున్నాడు. ఒక్క ఉదుటున వెళ్ళి కౌగలించుకుంది. అతని చేతులు ఆమెని చుట్టుకోలేదు, పట్టుకున్నాయంతే.

"శశీ" - తెలివి తప్పి జారిపోయింది.

కళ్ళు విప్పేసరికి అతను తననే చూస్తున్నాడు. ..దయగా, కాస్త ముద్దుగా. శశి చూసినట్లుగా.

" క్షమించాలి. కంగారు పెట్టినట్లున్నాను మిమ్మల్ని. ఇలా ఈ తోటలోంచి వెళితే ఊళ్ళోకి త్వరగా వెళ్ళచ్చని...ఇంతకీ నా పేరెలా తెలుసు మీకు ?"

ఏమన గలదని !

"ఇప్పుడే బస్ దిగానండీ. మోహన్ వాళ్ళు ఇక్కడున్నారంటే, మాకు దాయాదులవుతారు, ఒకసారి చూసి పలకరిద్దామని వచ్చాను. అంటే, ఎక్కడుండాలో తెలీక కూడా లెండి. వాళ్ళు లేరు, దారి తెలియక...

ఊళ్ళో హార్టి కల్చర్ యూనివర్సిటీ పెట్టారు కదా , అందులో ఉద్యోగం– ఇవాళ వెళ్ళి చేరాలి. మాకూ ఇక్కడ తోటలుండేవి, నాన్నగారు అమ్మేశారు"– అతనికీ నెర్వస్ గా ఉందో ఏమో , గబగబా మాట్లాడేస్తున్నాడు.

" మీ పేరేమిటి ? " –అప్పటికి గొంతు పెగిలింది యామినికి.

" శశిధర్"

అవును, ఇతని గురించి ఎప్పుడో మోహన్ చెప్పినట్లున్నాడు, వీళ్ళ నాన్న ఆస్తంతా పాడు చేశాడని

" మీరు శశాంక లాగా ఉన్నారు"

అతనికి స్ఫురించింది. " అవునా ? మా తాతమ్మ మొన్నటిదాకా బతికే ఉంది, ఆవిడా అదే మాట అనేది. అన్ని పోలికలున్నాయా?"

" అచ్చు గుద్దినట్లు"

" మీకు అతనెలా తెలుసు?" ఎప్పుడో పోయాడు కదా అనటానికి మొహమాట పడ్డాడు.

"ఫోటో చూశాను"

ఫోటో లో చూసిన మనిషిని ఎవరైనా తోట లో వెతుకుతారా - ఆ మాత్రం తెలియకపోలేదు అతనికి. కాని, రెట్టించలేదు.

మెల్లిగా తనెవరో చెప్పింది యామిని. ఇంకా చాలా చెప్పాలనిపించింది. వింటే నమ్ముతాడనీ అనిపించింది ఎందుకోగాని.

అతను కాదు. అయే అవకాశమే లేదు .

కాని ఇతను కొత్తగా లేడు... భద్రంగా అనిపిస్తోంది. "మా ఇంటికి వెళదాం రండి" పిలిచింది.

(L.M.Montgomery ప్రేరణతో)

– మైథిలి అబ్బరాజు

కిడ్స్ కార్నర్



బీస్ మార్.. షాందార్ షార్!

పిల్లలూ! దేశంలో రేపటి ప్రపంచాన్ని కలలు గనే ప్రతి ఒక్కరూ మొన్న జూన్ 22 రాత్రి నిద్రపోలేదు. ఎందుకో మీకూ తెలుసు. మీకు కూడా నిద్ర లేదు గనుక. ఆ మర్నాడు పీఎస్ఎల్వీ సీ34 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉంటే నిద్రెలా పడుతుంది మరి! శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జూన్ 23 ఉదయం 9.25 గంటలకు పీఎస్ఎల్వీ సీ34 రాకెట్ ను ప్రయోగం విజయవంతం అయ్యింది. దేశం గర్వించింది, ప్రపంచం అబ్బుర పడి, అభినందించింది. ఎందుకంత విశేషం. వివిధ దేశాలకు చెందిన 20 ఉపగ్రహాలను మోసుకుని పీఎస్ఎల్వీ సీ34 రాకెట్ నింగిలోకి దూసుకుపోవడం గొప్ప గాక మరేమిటీ! ఒకరాకెట్‌తో ఒకే కక్ష్యలోకి మాత్రమే కాక.. వేర్వేరు కక్ష్యల్లోకి కూడా ఉపగ్రహాలను చేరవేసే సత్తా తమకుందని ఈ ప్రయోగం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు నిరూపించారు. ఇస్రో కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది! ఇక మన దేశానికి చెందిన కార్టోశాట్–2సీ ఉపగ్రహ ఉపయోగాలు ఏమిటంటే, ఈ ఉపగ్రహంలో పొందుపరచిన పాన్‌క్రోమాటిక్, మల్టీస్పెక్ట్రల్ కెమెరాల ద్వారా అది అంతరిక్షం నుంచి భూమిని అత్యంత స్పష్టమైన చిత్రాలు, వీడియోలను తీసి చేరవేయనుంది. ప్రకృతి విపత్తుల సమయంలో సమాచారాన్ని అందజేయనుంది. తీరప్రాంత నిర్వహణకు, రహదారుల నెట్‌వర్క్ పరిశీలనకు, భూ వినియోగతీరుపై మ్యాప్‌ల తయారీకి ఉపయోగపడనుంది.



దారి కనుక్కోండి


చిన్నారి 'చిత్రం'



సాయి సంహిత వైట్ల
న్యూజర్సీ, USA




చిన్నారుల పెయింటింగ్స్‌ను apchiefeditor@gmail.comకు ఈ మెయిల్ చేస్తే ప్రచురిస్తాం.




చుక్కలు కలపండి

రంగులు వేయండి



లక్ష్యాలకు అనుగుణంగానే ఫలితాలు





మనలో అత్యధిక శాతం మంది తమ శక్తి సామర్థ్యాలను అతి తక్కువ స్థాయిలో వినియోగించుకొంటుంటారు. అందుకు వేరే కారణమేదీ లేదు. ఎప్పటికప్పుడు వీరు అతి చిన్న లక్ష్యాలను ఎంచుకొంటుంటారు. ఆ లక్ష్యాలను సాధించడం కోసమే తమ కాలాన్నంతటినీ వెచ్చించుచుతారు. చిన్న లక్ష్యమైనా, పెద్ద లక్ష్యమైనా చేయాల్సిన కృషి ఒక్కటే. కావలసిన సామర్థ్యం ఒక్కటే. ఈ చిన్న అంశాన్ని గుర్తించకుండా చాలామంది అతి చిన్న స్థాయికి తమను తాము పరిమితం చేసుకుంటారు. తమ స్థాయిని అతి తక్కువగా నిర్ధారించుకోవడం ఇందుకు ఒక కారణమ-యితే, వైఫల్యమే మరో కారణం.

శ్రీకాంత్ అమెరికా నుండి రాగానే, చిన్నతనం నుండి తనకెంతో ఆప్తమిత్రుడు రాజును కలవడానికి అతను నివసిస్తున్న ఒక చిన్నపట్టణానికి వెళ్లాడు. రాజు చదువు పూర్తి చేయగానే తండ్రి ఆకస్మిక మరణంతో, ఆయన నిర్వహించిన ఒక మిఠాయి దుకాణాన్ని నడపడానికి సిద్ధపడ్డాడు. శ్రీకాంత్ వచ్చీ రాగానే రాజును ఈ ప్రశ్న అడిగాడు. 'కొన్ని దశాబ్దాల క్రితం, ఎటువంటి అవకాశాలు లేని రోజుల్లో, మీ నాన్న తనకున్న పరిమిత వనరులతో ఈ దుకాణం స్థాపించి, తన శక్తి సామర్థ్యాలతో దానిని లాభదాయకంగా నడిపారు. నువ్విప్పుడు అదే పని చేయడం ఆశ్చర్యంగా ఉంది'. గత మూడునాలుగేళ్లగా ఇందులో చాల అనుభవం వచ్చిందని, ఏదో మంచి ఉద్యోగం చేస్తే వచ్చే ఆదాయానికి రెండు మూడు రెట్లు ఆదాయం వస్తోందని రాజు చెప్పాడు. 'నీకు మరింత ఆదాయం రావాలని నేను చెప్పడం లేదు. నీ శక్తిసామర్థ్యాలను పూర్తి స్థాయి-లో వినియోగించుకోవాలంటే నీ వ్యాపారాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించు. మంచి ఆరోగ్యానికి దోహదం చేసే వాటిని నీ ఉత్పత్తుల్లో కలుపు. మంచి డిజైనర్ల సాయంతో అత్యంత ఆకర్షణీయమైన ప్యాకింగ్ రూపొందించు. అలాగే, వ్యాపార ప్రకటనలు పెద్ద ఎత్తున చెయ్యి. ఇతరులు తయారుచేసే మిఠాయిల కంటే ఇవి విలక్షణమైనవి, విశిష్టమైనవన్న రీతిలో ప్రకటనలు రూపొందించు,' అని శ్రీకాంత్ సలహా ఇచ్చాడు. రాజు అందుకు అంగీకరించాడు.

సందీప్ కుటుంబం ఒక చిన్న గ్రామంలో వుంటోంది. అక్కడ స్కూలులో సందీప్ ఎప్పుడూ బొటాబొటీ మార్కులలో ప్యాసయ్యే వాడు. ఇతనికి ఆటలపట్ల అమిత ఆసక్తి. బ్యాట్‌మెంటన్ క్రీడలో తనెప్పుడూ ప్రథమునిగా నిలిచేవాడు. స్కూలుస్థాయిలోనే కాదు. జిల్లా స్థాయిలో కూడా ప్రథమునిగా నిలిచాడు. హైస్కూలు విద్యపూర్తయిన తరువాత దగ్గరలోవున్న పట్టణంలోని ఓ కాలేజీలో చేరాడు. రోజూ తన గ్రామం నుండి సైకిల్‌పై వెళ్ళి తిరిగి వచ్చేసరికి అతను అలిసిపోయేవాడు. తానీ పరిస్థితుల్లో చదువులో పెద్దగా రాణించలేనన్న నిర్ణయానికి అతను వచ్చాడు ఆ విషయం తన తల్లి తండ్రులతో చెప్పగానే వాళ్ళు నిర్ఘాంతపోయారు. మరేంచేయగలవని ప్రశ్నించారు. నేను బ్యాట్‌మెంటన్‌లో జాతీయ స్థాయిలో ఛాంపియన్‌ను అవుతానని అతను దృఢంగా చెప్పాడు. అతని ఆసక్తి, లక్ష్యం, దృఢసంకల్పం గుర్తించి తల్లిదండ్రులు వెన్వెంటనే అంగీకరించారు. అతనేం కోరితే అది చేయడానికి తాము సిద్ధమని వారు చెప్పారు. హైదరాబాద్ నగరంలో తాను కోచింగ్ తీసుకొంటానని అతను చెప్పాడు. అందుకు చాలా ఖర్చవుతుంది. వెంటనే అప్పుచేసి, అవసరమైతే పొలం అమ్మిఅయినా అతనికి కోచింగ్ ఇప్పించడానికి వారుసిద్ధపడ్డారు. అతను కోచింగ్‌లో చేరాడు. అక్కడ అనేకమందితో అతనికి పరిచయం ఏర్పడింది. సందీప్ చిన్నతనం నుండి పల్లెటూరిలో పుట్టి పెరిగినవాడు కావడంతో అందరితోను భయం, భయంగా అతివినమ్రంగా వ్యవహరించేవాడు. అందుకే అందరూ ఇతనిని ఇష్టపడేవారు. సందీప్ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్నప్పుడు ఇతని ఆటతీరును చూసిన వారంతా ఇతన్ని ఎంతో అభినందించారు. పత్రికా విలేఖర్లు, ఛానల్స్ ప్రతినిధులందరూ అతి త్వరలోనే ఇతని మిత్రులైపోయారు. ఇతనిపేరు రాష్ట్రమంతటా మార-ుమోగసాగింది. అతను చేసింది ఒక్కటే! పెద్దలక్ష్యాన్ని ఎంచుకొన్నాడు. వెన్వెంటనే అందుకు కావలసిన హంగులన్నీ వాటంతట అవే సమకూరడం మొదలయ్యింది.

సురేష్ చిన్నతనం నుండి చదువులో అత్యంత ప్రతిభ కనపరిచేవాడు. వైద్య విద్యలో కూడా ప్రథమునిగా నిలిచాడు. అతను హృదయ వైద్య నిపుణునిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. తనతో కలిసి చదువుకొన్న స్వాతిని వివాహమాడాక, ఇద్దరూ రెండు పెద్ద హాస్పిటళ్లలో పనిచేసేవారు. సరిపడినంతటి డబ్బు సంపాదించిన తరువాత, ఓ నర్సింగ్ హోం కట్టుకుని, తాను, తన భార్య కలిసి సొంత వైద్యశాల నడుపుకోవాలన్నదే అతని లక్ష్యం. రోజు రోజుకూ భూముల ధరలు పెరిగిపోతూ, పెట్టవలసిన పెట్టుబడి, తన పరిధిని మించిపోతోందని, స్వంత నర్సింగ్‌హోం ఒక కలగానే మిగిలిపోతుందేమోనని సురేష్ అనేక సార్లు నిస్పృహకు లోనయ్యేవాడు. అప్పుడు అతని మిత్రుడొకతను సురేష్‌కు ఇలా సలహా ఇచ్చాడు. ఇప్పుడు మల్టీ స్పెషాలటీ వైద్యశాలల యుగం వచ్చింది. భార్యాభర్తలు కలిసి నడిపే నర్సింగ్‌హోంల కాలం చెల్లింది. నువ్వీ పాత ఆలోచనలను కట్టిపెట్టు. వందకోట్ల పెట్టుబడితో ఒక పెద్ద వైద్యశాలను ఎలా నిర్మించాలో ఆలోచించు. అన్ని శాఖల్లో నిపుణులైన వైద్యులెవరో గుర్తించి, వారు కొత్త వైద్యశాలలో పనిచేయాలని సంప్రదించు. ఒక మంచి ఆర్కిటెక్ట్‌తో, వినూత్నమైన తరహాలో డిజైను వేయించు. వైద్య సామాగ్రి సరఫరా చేసే సంస్థలలో సంప్రదించు. ఈ వైద్యశాలలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీ నిర్వహించడానికి, అనుభవమున్న వారిని సంప్రదించు. ఆ తరువాత కోటి రూపాయల నుంచి పది కోట్ల వరకు పెట్టుబడి పెట్టగలవారిని ఎంపిక చెయ్యి. పూర్తి వివరాలతో వాళ్ళను కలువు. వైద్యశాల నిర్మాణానికి , నిర్వహణకు సంబంధించి నీకు పూర్తి పరిజ్ఞానం, అవగాహన వున్నాయి. కేవలం నీ వద్ద సరిపడా పెట్టుబడి మాత్రమే లేదు. ఈ పెట్టుబడి లేదన్న కారణంతో మిగతా పరిజ్ఞానాన్నంతటినీ ప్రక్కన పెట్టావు. అలాగే నీ పట్ల సదభిప్రాయం వుండి, ఇందులో పెట్టుబడి పెట్టగల వారెవరని ఆలోచించలేదు" ఈ సలహా వినగానే సురేష్ హిప్నటైజ్ అయిన వాడిలా మారిపోయాడు. నిరాశలో మునిగిన వ్యక్తికి కొండంత బలం చేకూరినట్లనిపించింది. వెన్వెంటనే తన ప్రణాళికను పూర్తిగా మార్చుకున్నాడు.

మనం ఏర్పరచుకునే లక్ష్యాల కనుగుణంగానే మనకు వచ్చే ఫలితాలు ఆధారపడివుంటాయి.

– సి నరసింహారావు
మనోవైజ్ఞానిక విశ్లేషకులు

కవనవనం



నవ్యాంధ్ర శిరోమణి – మా విశాఖ

బంగాళా ఖాతం చిలికిన నవ్వు
కోస్తాకన్య జడలో మొలిచిన పువ్వు
అవిశ్రాంత పురోగామి తరంగం
విద్యావైద్య పారిశ్రామిక రంగం..
మావిశాఖ, వ్రేలాడే పంట్లతో 'మావి' శాఖ
'వాడుక' మాటల వేడుకస్వామి పుట్టినిల్లు
విప్లవకవితాశ్రీల ఝుంఝానిలం మెట్టినిల్లు
సమగ్ర వాఙ్మయ సముద్రుని హరివిల్లు
వచనంలో రావిచెట్టు విదిలించిన విరిజల్లు
భాషాభారంతో తలవొంచిన మా విశాఖ
ఉదయాద్రిని రగిలించిన కీర్తి కాంత మయూఖ!
ఎగుమతి దిగుమతులకు నౌకా శ్రమ దీప్తి
ఎగిరే పక్షుల మాదిరి విమానాల దోస్తి
పొగలు చిమ్ము పరిశ్రమలు, తరలించే ప్రగతి సెగలు
అత్యాధునిక శాస్త్ర జగతి పతాకాల ధగద్ధగలు!
నిద్రించే తూర్పు కనుమ జఘున గగన సౌందర్యం
చలనచిత్ర తారావళి తరలివచ్చు సౌభాగ్యం
చదువుతల్లి, కొలువు తీరి, కోరిన వరములనిచ్చే
కల్పవల్లి: వాణీ వీణామూర్ఛనలు
నివసించే జ్ఞానామృత గంగాఝరి
ఆంధ్ర విశ్వవిద్యాలయం అనురాగవల్లి!
సిఆర్ రెడ్డి, సర్వేపల్లి, వాసిరెడ్డి త్రిమూర్తులై
వేణుస్వామి సాయంతో వెలిగించిన మహాజ్యోతి....
సర్వకళల సమున్నతికి కదలించిన మహోద్ధతి!
మా విశాఖ కెవరు సాటి
మణిమయోజ్వల కిరీటి..
తనకు తనే పోటీ–'తుఫాను' లేపాటీ
నవ్యాంధ్రకు రెండవ రాజధాని...మహా
స్పర్ధ రసధ్వని! మెరుపులతో మేటి శక్తి ఘనాపాటి!
సమస్తాంధ్ర జనావళికి
ఇదే మా ఆహ్వానం, తరలిరండు...
చూచిపొండు...'మావి'శాఖ
పండ్లరసం మాధుర్యం తీసుకోండి!
ఆశీస్సుల నొసగిపొండి!

– చందు సుబ్బారావు

సుప్రభాకరం

ప్రేమలొలుక తిట్టుటకు పెట్టిన
ముద్దుపేరు వాడు
మృదు మధురిమ చింద
మందలించు ముచ్చటైన తీరు
వాడు
కోపమొస్తే ఫకాల్న నవ్వేస్తాడు.
ప్రశాంతంగా నవ్విస్తాడు.
ఉదయం నిదుర లేవక ముందే
ఉరుకుల పరుగుల ఊపిరాడని
ఒత్తిడి
కనీసావసరాలకే కనాకష్టమైన
కష్టార్జిత రాబడి
శాశ్వత సతత హరిత ఇబ్బంది
బతుకంతా బలాదూర్‌గా
జారిపోయిన సంగతి
హృదయాన నమోదే కాలేదు
సుమండీ
పససితనం పుష్కలంగా
పరవశమొందుతోంది
డెబ్భై యేళ్లు వృద్ధిచెందినా
జేబులెపుడూ ఖాళీ
రేపెలా అనే విషయం తట్టని
మదిలో రోజూ దివాళీ
వెలుగులు ఎవనికో గానీ ధ్వని
వాయుకాలుష్యాలకు తనే బలి
నేర్చుకోవాలా? మార్చుకోవాలో?
తేల్చుకోని బుద్ధి రణస్థలి.

రాయ్ రాయ్‌రా అని రాచి రంపాన పెట్టే ప్రభాకర్సార్ మీద కోపం పట్టలేక ఆయన మీదే కలం కట్టాను. కానీ ఇది డబ్బా కాదబ్బా, దెబ్బే! ఆదరాభిమానాలతో.. క్షమార్పణతో..

– రాము ఇటిక్యాల

జీవన మార్గం



బద్ధుడు – బుద్ధుడు

ఆధ్యాత్మిక పరిచయం లేనివాడికి ప్రపంచమంతా మనసు ద్వారా అనుభవమౌతుంది. భిన్న భిన్నంగా కనబడుతుంది. మేధ ద్వారా వస్తువులను విశ్లేషించి, తనకు అర్థమైనంతవరకు తెలుసుకొని, ఇది ఇంతే అనే నిర్ణయం దగ్గర ఆగిపోతాడు. అవసరాలు, అవకాశాలు, ఇష్టానిష్టాలు, మోదప్రమోదాలు, జయాపజయాలు... అంతా పదార్థపరమైన అనుభవమే! కనుకనే పొంగటం, కుంగటం వంటి మానసిక అనుభవాలు అతణ్ణి నిరంతరము వెన్నంటి ఉంటాయి. ఈ స్థాయిలో సాధకుడు బద్ధుడు! కాలానికి, అనుభవానికి, ప్రపంచానికి, చివరకు తన మనసుకు సైతం అతడు నిత్యబద్ధుడే.

ఆధ్యాత్మిక స్థితిలో ఉండే సాధకుడి మనసు అణిగిఉంటుంది. తాను దేహం మాత్రమే కాదని, మనో ప్రాణ శ్వాసలను నడిపిస్తున్నదేదో తనయందున్నదని, అదే తానన్న అనుభవంతో ఉంటాడు. కనుక వస్తువులు, వాటివలన కలిగే ఏ అనుభవాన్నీ అంటించుకోక నిశ్చలంగా ఉంటాడు. తనయందున్న శక్తికి మూలస్థానం తనయందే మరొకటిగా ఉన్నదన్న స్పృహలో ఉంటాడు. అంటే మనోతీతమైన మూలంతో అనుసంధానించుకుని హాయిగా ఉంటాడు.

హాయిని అనుగ్రహిస్తున్నదే హృదయమనీ, అదే తన స్వస్థానమని ఎరిగి నిర్మలుడై ఉంటాడు. అదే జ్ఞానసిద్ధి. అదే అసలు సిద్ధి. ఆ స్థితిలో అంతా ఒకటిగా అనుభవం స్థిరపడుతుంది. ఇదే ముక్తస్థితి. ఈ స్థితిలో సాధకుడు, బుద్ధుడుగా నిలకడ చెందుతాడు. బుద్ధత్వమంటే పరిణామ క్రమంలో సంభవించిన స్వస్వరూపానుసంధానం. అంటే ఎరుక. తన ఉనికికి అస్థిత్వానికి మూలమూ, కారణమూ ఇదేనని, దృశ్యమాన ప్రపంచం తనకంటే భిన్నం కాదని సమస్త సృష్టికి అదే ఆధారమని, అదే సత్యమని, అదే ఆత్మ అని స్థిరంగా ఉంటాడు.

మనసంటే ఆలోచనల సమూహమని తెలిసినదే!

హృదయమంటే ఏమిటి? అది అంగమా? అనంగమా? ఇది విచారణ.

హృదయం అంటే ఒక మానసిక భావన. దానినుండే "నేను" అనే ప్రథమ తలపు పుడుతుంది. పరిమితిలేని అపరిమితమది. అన్నిటికీ మూలమూ కేంద్రమూ అదే. హృదయము ఒక ఖాళీ గుహ. అది నిశ్శబ్ద మయం. అది తేజోమూలం.

యోగశాస్త్రం ప్రకారం, కుడిరొమ్మున ఉన్న హృదయాన్ని సహస్రారాన్ని కలుపుతూ ఉన్న నాడి, సుషుమ్న. బద్ధుడికి, బుద్ధుడికి ఇది సమానంగానే ఉన్నది. కానీ స్థితులలోనే తేడా ఉన్నది. కాకపోతే సహస్రారం నుండి ప్రసవించే చైతన్యం సమస్త దేహాన్ని ఆవహించినపుడు, అన్నిటినీ తనకంటే భిన్నంగా చూస్తూ అనుభవిస్తూ బద్ధుడుగా ఉంటాడు, సాధకుడు.

అదే అనుభవాన్ని తేజోమయంగా, వస్తువులను కాక, వాటిమూలాన్ని దర్శిస్తూ, దర్శిస్తున్నా ఏ ప్రభావానికీ లోనుకాకుండా, తన స్వభావంలో ఉంటాడు, బుద్ధుడు. దేనిలోనూ కలవకుండా అసంగుడుగాను, సర్వాంగములు ఉన్నా, అనంగుడుగానూ, ఘనీభవించిన చైతన్యంతో జంగంగా, ఆత్మనిష్ఠలో ఉంటాడు. ప్రపంచంలో తానున్నా, తనలో సర్వప్రపంచాన్ని నిలుపుకొని అభేదస్థితిలో నిరామయంగా ఉంటాడు.

చంద్రప్రకాశమంతా ఆదిత్యానుగ్రహమే. ఆ విధంగానే మనసుకు మూలం హృదయమై ఉంటుంది. ఈ ఎరుక కలిగిన జ్ఞానికి దివారాత్రాలంటూ రెండు లేవు. ఉన్నది ఒకటే! అదే వెలుగు! కాకపోతే కాసేపు సూర్యకాంతి, మరికొంతసేపు చంద్రకాంతి.

చూస్తున్న తాను, చూడబడుతున్న వస్తువు, దానివలన ఏర్పడి నశించే దృశ్యం, ఇది ఒక అనుభవం. దృశ్యాలన్నీ నశించేవే. ఈ స్థితిలో జ్ఞానికి దృశ్యం నశించి దర్శనం కలుగుతుంది. కనపడేదంతా పోయేదే. కనుక అది దృశ్యం. అన్నీ పోయినా ఏది పోదో అదే దర్శనం. అదే జ్ఞానం.

బద్ధుడికి ఆలోచనలు, అనుభవాలు, ఫలితాలు ఉన్నందున వాడి మనసు ప్రశాంతిని కోరి అపుడపుడు తన మూలంలోకి వెళ్ళే ప్రయత్నం చేస్తుంది. కొన్నిసార్లు విజయం సాధిస్తుంది. అయితే ఈ స్పృహ బద్ధుడికి ఉండదు. తాను పొందే అనుభవమంతా తాత్కాలికమే.

నదులన్నీ సాగరసంగమం చేయటం వంటి సహజ ప్రక్రియ బుద్ధుడిది. నిర్మల నిశ్చల మనసు నిరంతరమూ హృదయంతో కూడి ఉన్నందున, ఎరుక కలిగినవాడు, అంటే బుద్ధుడు, నిత్య సుఖి. తన స్వస్థానంలోనే తానున్నందున అన్యమెరుగుకుండా ఆనందంగా ఉంటాడు.

హృదయం కాలానికి లోబడినట్లుంటుంది బద్ధుడి విషయంలో.

సర్వవ్యాపకమై కాలాతీతమై ఉంటుంది బుద్ధుడి విషయంలో.

హృదయస్థానం మీద మనసును లగ్నం చేసి, క్రమంగా నిర్విషయం చేసి, భావశూన్యస్థితిని సాధించి, సంస్థితం కావటమే ఉత్తమ ధ్యానమార్గం. ఇదే సరళమైన సూటిమార్గం.

ఆత్మాన్వేషణ చేస్తూ, తనలో తానుండి అంటే ధ్యానించి, ప్రాణవృత్తులను నిరోధిస్తూ, మనసును హృదయంలో నిలిపి, దానిలోనే "నేను నేను" అని నిత్య ప్రకాశమానమైన ఆ వెలుగే నీవు. ఆ స్పృహే ఆత్మనిష్ఠ. అటువంటి నిష్ఠ ఉన్నవాడికి ఈ ప్రపంచం, తాను భిన్నం కాదు. అంతా ఏకమే! అంతా అచలమే! అంతా సహజమే! అంతా ముక్తే!

ఆత్మే తానైనప్పుడు తన కంటే భిన్న వస్తువు ఉన్నదా? మరొకటంటూ లేదు గనుక భయం లేదు. ఉన్నదంతా ఆత్మశక్తే.

బుద్ధుడై వెలగవలసిన సాధకుడు బద్ధుడు కాకూడదు. బుద్ధుడయ్యే ప్రయత్నమే అధ్యాత్మ సాధన. ఆ సాధనను ఎవరికి వారే చేసుకోవాలి. ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి.

– వి.యస్.ఆర్. మూర్తి
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

తొలి తెలుగు శాసనం:

రేనాటి చోళుడు ధనుంజయుని కనమళ్ళ శాసనం

శాసనాల్లో పూర్తిగా తెలుగుభాషని ఉపయోగించిన వారు రేనాటి చోళులు. కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల, సిరివేలు, కడప జిల్లా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, పులివేందుల, కమలాపురం, అనంతపురం జిల్లా హిందూపురం, చిత్తూరు జిల్లా మదనపల్లి ప్రాంతాలు కలిసిన భూభాగాన్ని రేనాడుగా చరిత్రకారులు గుర్తించారు. క్రీ.శ. 6 నుంచి 10వ శతాబ్ది దాకా రేనాడుని పాలించిన చోళుల్ని రేనాటి చోళులన్నారు. ఏడువేలనాడుగా, ఏడువేల నేలగా పిలువబడిన రేనాటి వంశ మూలపురుషుడు కరికాల చోళుడు. క్రీ.శ. 6వ శతాబ్దిలో పాలించిన ధనుంజయుడు రేనాటి చోళుల్లో మొదటి వాడు. క్రీ.శ. 575 నాటిదిగా భావించబడుతున్న కలమళ్ళ శిలాశాసనంలో (ఎరి)కల్ ముతురాజు ధనుంజయుడు రేనాడు ప్రాంతాన్ని పరిపాలిస్తూ చిఋంబూరి (చిలమకూరు) రేవణకాలు పంపున చెనూరుకాజుకు కొంత భూమిని దానమిచ్చినట్లు ఉంది. చాలావరకు శిథిలమైన ఈ కలమళ్ళ శాసనం ఇంతవరకూ లభించిన శాసనాల్లో తొలి శాసనంగా గుర్తింపు పొందింది. ఈ శాసనంలో అక్షరాలు తరువాతి బ్రాహ్మీ అక్షరాల నుంచి తొలి తెలుగు అక్షరాలుగా రూపొందటాన్ని గమనించవచ్చు. శాసనంలో ముతురాజు, రేనాణ్డు ఏళన్ (రేనాటిని ఏలుచుండగా), ఊరిణ్డవారు (ఊరిలో ఉన్నవారు), చిఋంబూరి (చిఋంబూరుకు చెందిన) చెనూరుకాజు (చెన్నూరుకు చిందిన కాజు– బహుశ శిల్పి) మొదలైనవన్నీ తెలుగు పదాలే. ఈ శాసనం ఎపిగ్రాఫియా ఇండికా. వాల్యూం 27లో పేజీ. 221లో ప్రచురించబడింది.



1. ....
2. కల్ముతురా
3. జు ధనంజ
4. య ఋ రేనా
5. ణ్డు ఏళన్
6. చిఋంబూరి
7. రేవణకాలు (పం)
8. పు చెనూరు కాజు
9. ఆతి కాళా ఊరి
10. ణ్డ వారు ఊరి
11. న వారు ఊరిన....

– డా ఈమని శివనాగిరెడ్డి – స్థపతి



డాక్టరు యాక్టరైన తీరు!



కొందరు తారలు అంటూ ఉంటారు– "నేను మొదట్లోడాక్టరు అవుదామనుకున్నాను కానీ యాక్టర్ అయ్యాను" అని– కానీ డాక్టర్ రాజశేఖర్ అలా చెప్పడానికి వీలుకాదు. ఎందుకంటే ఆయన ముందే డాక్టరు. ఆ తర్వాత నటన మీద ఆసక్తితో– దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి వారు ఒకప్పుడు చెన్నైలో నిర్వహించిన యాక్టింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి, శిక్షణ పొంది ఆ తర్వాత నటుడిగా రాణించారు.

అసలు ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ఆయనకు సీటు రావడానికి జరిగిన టెస్టు, అందులో నెగ్గడం ఓ ఆసక్తిదాయకమైన ఘట్టం.ఆ పరీక్ష ఏమిటంటే– అభ్యర్థులు ఎవరికి వారు తమకు తాముగా ఓ సన్నివేశాన్ని అప్పటికప్పుడు కల్పించుకోవాలి. అటువంటి పరిస్థితి తమకు ఎదురైతే, అప్పుడు తాము ఏ విధంగా స్పందిస్తామనీ నటించి చూపాలి.

అభ్యర్థులు ఒక్కొక్కరు సినిమాల్లో వచ్చే సన్నివేశాల్లాంటివి చెబుతూ, పెద్దపెద్ద హీరోల్లా ఆ స్టైల్లో నటించి చూపుతూ ఉంటే, డా. రాజశేఖర్‌కు కంగారు మొదలైంది. తను ఆ స్థానంలో నటించగలడా? అనే సందేహం పీడించసాగింది. ఇంతలో ఆయన వంతు రానే వచ్చింది. అప్పుడు రాజశేఖర్–తను నటించడానికి ఎలాంటి సీన్ ఎన్నుకున్నాడంటే–'ఇన్‌స్టిట్యూట్‌లో తనకు సీటు రాలేదు. అప్పుడు ఆ విషయాన్ని బాధగా తన తల్లితో చెప్పడం! ఆ సన్నివేశాన్ని ఆయన సహజ ధోరణిలో నటించి చూపారు. ఆ తీరే అక్కడున్న న్యాయనిర్ణేతలను బాగా ఆకర్షించింది. " చాలా మంది మూస సన్నివేశాలను ఎన్నుకుని ఎవరెవరినో అనుకరించారు. కానీ రాజశేఖర్ మాత్రం సన్నివేశాన్ని సొంత ధోరణిలో, కొత్త తరహాగా రూపొందించి, సహజంగా నటించాడు" అని మెచ్చుకుని సీటు ఇచ్చారు. శిక్షణ పూర్తయ్యాక డా. రాజశేఖర్ ముందుగా ప్రముఖ దర్శకుడు భారతీరాజా ప్రోత్సాహంతో మొదట తమిళంలోను, ఆ తర్వాత తెలుగు చిత్రాల్లోనూ రాణించడం" అందరికీ తెలిసిందే.

దివ్యభారతి లాంటి రంభ

సినిమా తారలు ఒకరి పోలికలతో మరొకరు ఉంటే అది 'ప్లస్' అవుతుందా? 'మైనస్' అవుతుందా? 'అసెంబ్లీ రౌడీ' లాంటి తెలుగు చిత్రాలతోపాటు అనేక హిందీ చిత్రాలలో నటించి గ్లామర్ తారగా పేరు పొందింది దివ్యభారతి. ఆమె తన ఇంటి టెర్రేస్ పిట్ట గోడ మీద కూర్చుని, దురదృష్టవశాత్తు కిందపడి దుర్మరణం పాలవడం వెనక ఏదో 'మిస్టరీ' ఉందంటారు. అదేమిటో నేటికీ తెలియరాలేదు. అప్పట్లో ఆమె నటిస్తున్న తెలుగు చిత్రం 'తొలిముద్దు' చివరిదశలో ఉంది. దివ్యభారతికి కాస్త దగ్గర పోలికలు ఉన్న మరో నటితో– మిగిలి ఉన్న సన్నివేశాలను తీసి, ఆ చిత్రాన్ని పూర్తి చేయాలని అన్వేషణ ప్రారంభించారు దర్శకనిర్మాతలు. 'ఆ ఒక్కటీ అడక్కు' చిత్రంలో హీరోయిన్ గా నటించిన రంభ– అచ్చం దివ్యభారతిలాగే ఉందని, ఆమెను ప్రాధేయపడి ఒప్పించి, వాళ్ళు 'తొలిముద్దు' చిత్రాన్ని హిందీ చిత్రాలనూ పూర్తి చేసిపెట్టమని మూకుమ్మడిగా వచ్చి రంభను అడిగారు. దాంతో ఆమె అసహనానికి గురైంది. "నేను హీరోయిన్నే గానీ మరొకరికి 'డూప్'గా స్థిరపడలేను"అని ఖచ్చితంగా చెప్పి, వాళ్ళు ఎంత ఎక్కువ పారితోషికాన్ని 'ఆఫర్' చేసినా, నేను చేయలేనని తిరస్కరించారు. ఆ తర్వాత



హిందీలో దివ్యభారతిలాగే, తెలుగులోనూ రంభ రాణించారు!

బురఖాలో వాణిశ్రీ

తారలకు పేరు,పలుకుబడి ఉంటాయి కానీ అందరికీ ఉండే స్వేచ్ఛ వంటిది లేకపోవడం ఒక లోటు లాగే ఉంటుంది. వాళ్ళు తక్కిన పౌరుల్లా షాపింగ్‌కు, సినిమాలకు, షికార్లకూ వెళ్ళలేరు. ఒకవేళ వెళ్తే, సినిమా అభిమానులు గుర్తు పట్టి, గుమికూడి నానా హంగామా చేస్తారు. 'సెక్యూరిటీ' సమస్యలు ఎదు–రవుతాయి. ఐతే, ఒకసారి ప్రముఖ నటి వాణిశ్రీ ఓ ఉపాయం ఆలోచించి, జనం మధ్యకు వచ్చి తాను అనుకున్నది సాధించారు. ఆమెకు చాలా కాలంగా హైదరాబాద్‌లో ఉన్న సాలార్ జంగ్ మ్యూజియం చూడాలని కోరిక. అప్పుడామె సారథీ స్టూడియోలో 'దసరాబుల్లోడు' షూటింగ్ లో పాల్గొనడానికి చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. ఒకరోజు ఏదో



కారణం వల్ల షూటింగ్ రద్దయింది. ఆరోజు ఎలాగైనా సాలార్ జంగ్ మ్యూజియం చూడాలనుకున్నారు. ఓ ముస్లిం యువతిలా తన డ్రెస్ పై నల్లని బురఖా వేసుకున్నారు. ముఖాన్ని కూడా ఆ బురఖాతో కవర్ చేసుకున్నారు. కళ్ళ దగ్గర ఎలాగూ 'గ్యాప్' ఉంటుంది కాబట్టి తను అన్నీ చూడవచ్చు కానీ తనను ఎవరూ గుర్తు పట్టలేరు! ఆ ఉపాయం ఫలించింది. వాణిశ్రీ ఆ రోజు తను అనుకున్నట్లుగానే అందరితోపాటు కలిసిమెలిసి తిరుగుతూ మ్యూజియం అంతా చూసి ఆనందంతో సంబరపడిపోయారు. తారలకు అలాంటి తిప్పలు తప్పవు మరి!

'రొమాంటిక్' రాజ్ కపూర్

తన భావాలు, ప్రేమలు, పరాజయాలు వంటివి అన్నీ మేళవించి రాజ్ కపూర్ తీసిన భారీ చిత్రం 'మేరా నామ్ జోకర్' ఘోరపరాజయం పొందింది. చాలా క్రుంగిపోయినా మళ్ళీ కోలుకుని, రాజ్ కపూర్ 'కసి'గా తీసిన ప్రేమకథా చిత్రం 'బాబీ' ఘనవిజయం సాధించింది. రాజ్ కపూర్ కుమారుడు రిషికపూర్, డింపుల్ కపాడియా ఆ సినిమాతో తారలయ్యారు. 'బాబీ'లో హీరో రుషీ మొదటిసారిగా డింపుల్ ను కలుసుకోడానికి ఆమె ఇంటికి వెళ్ళి తలుపుకొట్టే సన్నివేశం చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఆ సీన్ రూపకల్పన వెనుక ఓ చిన్న కథ ఉంది. రాజ్ కపూర్ సినిమాల్లో నర్గీస్‌కే హీరోయిన్ గా ఎక్కువ అవకాశాలు లభ్యమవుతూ ఉండేవి. నర్గీస్‌ను నిజజీవితంలో రాజ్ కపూర్ పెళ్ళి చేసుకో(లే)కపోయినా, కొన్ని సందర్భాలు మాత్రం ఆయన మనసులో చెరగని ముద్ర వేశాయి. రాజ కపూర్ తొలిసారి నర్గీస్ ఇంటికి వెళ్ళి



తలుపుకొట్టినప్పుడు, ఆమె ఇంట్లో పిండి రుబ్బుతూ, మధ్యలో ఆ పని ఆపేసి, అలాగే వచ్చి తలుపు తీసిందట! ఆమె ముఖం మీద ఆ పిండి తూలిన గుర్తులు, పిండి కలిపిన చేతులు, అమాయకంగా, ఆకర్షణీయంగా కనిపిస్తూ తనను వింతగా చూసిన తీరు–ఆ దృశ్యం అలాగే అతని మస్తిష్కంలో నిలిచిపోయింది. అది మళ్ళీ చూసుకోవాలని అనిపించి, అటువంటి సన్నివేశాన్నే ఆయన 'బాబీ'లో కల్పించి దాన్ని డింపుల్, రిషికపూర్‌లపై చిత్రీకరించి–తన కుమారుడిలో తనను చూసుకున్నారు 'రొమాంటిక్' రాజ్ కపూర్ ! ఈ విషయాన్ని ఆయనే ఓ సందర్భంలో వెల్లడించి, అందరినీ 'సర్‌ప్రైజ్' చేశారు!!

– బి.కె. ఈశ్వర్



భాషలు అనేక కారణాల వల్ల జీవిస్తాయి. విస్తరిల్లుతాయి. కర్ణాటక సంగీత సంప్రదాయంలోని రాగాలన్నిటినీ తన కృతులతో కట్టుదిట్టం చేసిన వాగ్గేయకారుడు త్యాగయ్య. ఆయన రచించిన కృతులన్నిటినీ తెలుగుభాషలోనే రచించారు. విద్వాంసులు త్యాగరాజ కృతులలో ఘనపంచరత్నాలని ఐదింటిని ఎంపిక చేశారు. అన్నీ గొప్పవే, అయినా ఇవి మరీ గొప్పవి అని తేల్చారు. సంగీతం-కావేరి నదీ జలాలలో నిక్షిప్తమై వుందని చాలామంది విశ్వాసం. దానికి తగినట్టే ఎన్నో సంగీత శాఖలు, గురుపరంపరలు కావేరీ తీరంలోనే పుట్టి పెరిగాయి. త్యాగయ్య, దీక్షితార్, శ్యామశాస్త్రి- ఈ సంగీత మూర్తి త్రయం కావేరి ఒడ్డునున్న ఒకే గ్రామం నుంచి రావడం ఒక విశేషం. త్యాగరాజు తెలుగులో కూర్చిన కృతులు ఏ భాషా సంగీత విద్వాంసుడైన తెలుగులో పాడాల్సిందే. కొందరు అనువదించ ప్రయత్నించారు గాని ఎవరు ఆమోదించలేదు. ప్రపంచంలో ఏ సంగీత కళాకారుడు పాడినా త్యాగయ్య కృతిని పొల్లు పోకుండా తెలుగులో పాడాల్సిందే. ఇది తెలుగువారికి గర్వకారణం.

మొక్కల పేర్లు, చెట్ల పేర్లు, రసాయనాల పేర్లు మనకు లాటిన్ లో వినిపిస్తాయి. వీటిని శాస్త్రీయ నామాలు అంటారు. ప్రపంచమంతా లాటిన్ పేర్లను అనుసరిస్తాయి. శాస్త్రవేత్తలు నిత్యకృత్యంలో ఈ శాస్త్రీయ నామాలనే వాడతారు. ఇది ఒక ప్రపంచభాష. శాస్త్ర ప్రపంచానికి స్పష్టంగా అర్థమయ్యే భాష నేడు విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞాన పదజాలాన్ని కూడా ఇలాగే తయారు చేసుకోవాలి. ఈ పరిభాష ప్రపంచభాష కావాలి.

- సంపాదకుడు

అపభ్రంశం-అతి తెలుగు

మళ్ళీ కూలిన భారీ వృక్షాలు: ఈ మధ్య వచ్చిన శీర్షిక. మళ్ళీ చెట్లు కూలాయి అని చెప్పడం ఈ వార్త ఉద్దేశం. ఒక సారి కూలిన వాటిని నిలబెట్టాక అప్పుడు కూలితే మళ్ళీ కూలడం అవుతుంది. ఇక్కడ "మరోసారి కూలిన వృక్షాలు" అని వుండాలి. మళ్ళీ జరిగిన రైలు ప్రమాదం కాదు, మరో రైలు ప్రమాదం.

తరచూ కొన్ని పత్రికలలో " అతి తెలుగు" పాఠకులను భయపెడుతుంది. "అతి పలుచని కాంతి శోషక పొర సృష్టి" అనే శీర్షికలో వార్త వెలువడింది. ఇందులో "కాంతిని మరింత అధికంగా శోషించుకునే అతి పలుచని పొరను ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు సృష్టించారు. పరారుణ ఉపవాహక పొరలో గణనీయంమైన కాంతిశోషణ సామర్థ్యాన్ని సిడ్నీ విశ్వవిద్యాలయ పరిశోధకులు నిరూపించారు. సంప్రదాయ కాంతిశోషకాలలో...." - ఇలా సాగింది. చదువరులకు శోష వచ్చింది. విషయం అర్థంకాలేదు. మునుపు తెలుగు పదకోశాలలో రైల్వే సిగ్నల్ కి-"ధూమ శకట గమనాగమన లంబకంబ లోహ సూచిక" అన్నట్లు అనువదించినట్లు చెప్తారు. మరీ అంత అతి తెలుగు అవసరంలేదేమో!

బహు ఏకవచనాలు:

కొన్ని సందర్భాలలో ఏకవచనాలు బహువచనాలుగా స్ఫురిస్తాయి. ఇలాంటి కొన్ని మాటలను చూద్దాం.:

- గాడ్పుల్లో తిరగవద్దు - ఎండలో తిరగవద్దని సూచించడం.
- చూపులకెళ్లారు/చూపులయినాయి- పెళ్లి చూపులని అర్థం. పెండ్లి సంబంధానికి వెళ్లారని అర్థం.



- అన్నాలు తింటున్నాం- భోజనం చేస్తున్నామని అర్థం. అన్నాలయినాయా అని కూడా వాడతాం.
- కారాలు కొట్టిస్తున్నాం మిరప పొడి కొట్టిస్తున్నామని భావం. "కారాలు మిరియాలు నూరుతున్నాడు" అని సామెత వుంది. ఇక్కడ బహువచనమే.
- డబ్బులతో సతమతమవుతున్నాడు. డబ్బుని కొన్ని ప్రాంతాల్లో పైసలు అంటారు. పైసలిస్తావా అంటే డబ్బిస్తావా అనే అర్థం. పైకం,రుకం కూడా డబ్బుకు పర్యాయపదాలే. "చిల్లరిస్తావా" అని కొందరు వాడతారు. చిల్లరంటే ఇక్కడ డబ్బు అని అర్థం. ఒక నోటిచ్చి చిల్లర అడగటం వేరు. " ఈ సారి ఖర్చు బాగా వచ్చింది" ఇక్కడ ఖర్చు అంటే డబ్బు, ఆదాయం అని.
- మీ ఇంట్లో మజ్జిగ వుందా?
- పాలు నీళ్ళు లాంటి నిత్యబహువచనాలు తెలుగులో చాలా వున్నాయి.

టక్కరి

పొదుపు చేసేవాడిని పొదుపరి, గడుసు వారిని గడుసరి అంటాం. మాట నిలుపుకోకుండా మోసం చేసేవాడిని టక్కరి అంటారు. దగా చేస్తే దగాకోరు అవుతాడు. పూర్వం అష్ట సిద్ధులను సాధించిన వారు వుండేవారు అంట. అణిమ, గరిమ, టక్కు, టమారి, గోకర్ణ, గజకర్ణ విద్యలు. ఇవి రాక్షస విద్యలు. ఇందులోని "టక్కు" నుంచి టక్కరి శబ్దం పుట్టింది. వున్నది లేనట్లు, లేనిది వున్నట్లు ప్రదర్శించే విద్యలు టక్కుటమారి విద్యలు. ఒగలుబోతున్నా, అతిగా ప్రవర్తిస్తున్నా "ఆ టక్కులు ఎందుకు అంటారు" "టోకరా ఇచ్చాడు" అంటే మోసం చేశాడని అర్థం. టోకరా కూడా టక్కు నుంచే వచ్చింది.

"నాపసాని" ప్రయోగం పూర్వం తెలుగిళ్లలో బాగా వినిపించేది. నవ్విన నాపచేను పండుతుంది?అనే సామెత వుంది/ నాప అంటే పనికిమాలిన అని, నాప



చేను అంటే ఊసరక్షేత్రం అని అర్థం. దొరసాని, గడసాని, మనకు తెలుసు. చిన్న పిల్లల్ని ఎక్కువగా మాట్లాడుతుంటే "నాపసానిలా మాట్లాడకు, ముది నాపసానిలా వాగకు" అని పెద్దలు వారిస్తుంటారు.

బేరసారాలు లేవు. బేరసారాలు సాగిస్తున్నారు. బేరాలు అంటే తెలుస్తూనే వుంది వర్తకం అని అర్థం. సారమంటే బలము, నిగ్గు, న్యాయము, శ్రేష్ఠము ఇంకా డబ్బు అని కూడా అర్థాలున్నాయి. ఈ జంట పదాలను ఇలా వాడటం వల్ల, వ్యాపారమూ దాని ఫలితాలు అనే అర్థం పూర్తిగా స్ఫురిస్తుంది.

ఒక మంచి పద్యం

తన కోపమే తన శత్రువు,

తన శాంతమే తనకు రక్షఁదయ చుట్టంబౌ;

తన సంతోషమే స్వర్గము

తన దుఃఖమే నరకమండ్రు తథ్యము సుమతీ!

ఓ కూనలమ్మా!

ప్రాచీన జానపద సాహిత్యంలో కూనలమ్మ పదాలున్నాయి. నీతులు వల్లిస్తూ, సన్మార్గాన్ని సూచిస్తూ ఇవి నడుస్తాయి.

అన్నమిచ్చిన వాని, నాలి నిచ్చిన వాని

అపహసించుట హాని, ఓ కూనలమ్మా.

ఆడి తప్పిన వాని, ఆలి నేలని వాని

ఆదరించుట హాని,ఓ కూనలమ్మా

జపతపంబుల కన్నా చదువు సాముల కన్న

ఉపకారమే మిన్న ఓ కూనలమ్మా.

ఆధునిక కాలంలో ఈ మకుటంతో పలువురు కవులు సమకాలీన సంగతులపై అనేక కూనలమ్మ పదాలను రచించారు.

మన సామెతలు

– చుట్టం వచ్చాడు అంటే, చెప్పులు ఎక్కడ వదిలాడో చూసిరా అన్నట్లు.

ఇందులో ఒకనాటి కుటుంబ వ్యవస్థను, మానవ సంబంధాల తీరుతెన్నులను విశదపరిచే సత్యం వుంది. మగని చుట్టమైతే ముంగిట, భార్య చుట్టమైతే పెరటి గుమ్మంలో చెప్పులు విడుస్తారని! భార్య చుట్టాలు అమ్మాయి వంటింట్లో వుంటుంది కాబట్టి పెరటి వైపు నుంచి వస్తారు. కలవారి కోడలు కలికి కామాక్షి పాటలో కూడా – "కడుగుచున్నది పప్పు కడవలో పోసి అప్పుడే వచ్చేను ఆమె పెద్దన్న, కాళ్ళకు నీళ్ళు ఇచ్చి కన్నీళ్లు నింపే" అని వుంటుంది. మొదట పెరటి దృశ్యాన్ని చెప్పి అన్న అటునుంచే వచ్చాడని



కవి సూచించారు.

– చూచి గాని తాగవద్దు, చదివి గాని వ్రాయించవద్దు

తాగేవాటిని జాగ్రత్తగా చూసి తాగటం ఆరోగ్యకరం. వ్రాయించడమంటే సంతకం పెట్టడం లేదా వేలి ముద్ర వేయడం. అంటే పైన వ్రాసిన రాతలకు సంపూర్ణంగా ఆమోదం తెల్పినట్టు. ఏమి రాశారో జాగ్రత్తగా చూసుకోకుండా ఆమోద ముద్ర వేస్తే తర్వాత ప్రాణం మీదకు వస్తుంది. ఇది నిజంగా గొప్ప సామెత. ఇప్పటికీ మనం గుర్తుంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాల్సిన నీతి సూత్రం.

– దాపున గుడి కడితే దూరాన వర్షం

గుడి అంటే వరద గుడి. చంద్రుడికి దగ్గరలో గుడి కనిపిస్తే దూరాన వర్షం. దూరంగా గుడి కడితే దగ్గరలో వాన. పూర్వం రైతులు వాతావరణాన్ని ఇలా అంచనా వేసేవారు.

వ్యవసాయ సామెతలు

ప్రకృతి ధర్మాలను పాడిపంటలతో సమన్వయించి వందలాది సత్యాలను సామెతలుగా మార్చారు. కేవలం ప్రకృతి పైనే ఆధారపడే రోజుల్లో యీ సామెతలు గురూపదేశాలుగా రైతులను నడిపించేవి.

ఆరు కార్తెలకు పోతు ఆరుద్ర కార్తె.

ఆరుద్రలో అడ్డెడు చల్లితే, పునాసకు పుట్టెడు పండుతుంది. అడ్డెడు అంటే రెండు మానికలు, నాలుగు శేర్లు. పుట్టెడంటే పదమూడు బస్తాలు.

ఆశ్లేష ముసలి కార్తె, ఆగిఆగి తుంపర కురియును.



ఆశ్లేషలో ముసలి ఎద్దు కూడా రంకె వేయును. ఈ రుతువులో బీళ్లు పచ్చ పచ్చగా వుంటాయి. పశువులకు మేత సమృద్ధిగా లభిస్తుంది.

ఆషాఢానికి ఆకుపోతలు –అంటే నారుమళ్లు. జ్యేష్ఠపూర్ణిమ ఏరువాక నించి దుక్కులు దున్నడం ఆరంభించి, నేలని పదునుచేసి నారుమళ్లు పోస్తారు. ఆషాఢ మాసం వస్తుంది.

ఉరిమిన మబ్బు కురవక మానదు.

మిన్ను ఎర్రబడ్డా, కన్నెర్రబడ్డా చినుకు తప్పదు.

కాలంలో విత్తనాలు కలలోనైనా చల్లాలి.

కార్తీకంలో కదురంత వుంటే, మాఘంలో నా మహిమ చూపిస్తా అంటుంది వరి మోసు.

చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే అనూరాధలో అడిగినంత పండుతాను అందిట వరి.

చిత్రి నెలలో దుక్కి పుతం పెట్టిన పుత్తడి. చిత్రినెల అంటే చైత్రమాసం.

మూలకార్తెలో చల్లిన ఉలవలు మూడు పువ్వులు ఆరు కాయలు.

మృగశిరలో పెట్టిన పైరు, మీసకట్టున పుట్టిన కొడుకుమేలు.

ఉత్తర జూచి ఎత్తర గంప– ఉత్తర కార్తె అనుకూలంగా వుంటే పంట సవ్యంగా చేతికి అందుతుంది. అది చూచి ధాన్యపుగంపని సిద్ధం చేయమంటోందీ సామెత.

హస్తలో అడ్డెడు చల్లేకంటే, చిత్తలో చిట్టెడు చల్లేది మేలు.

క్షేత్రమెరిగి విత్తనము, పాత్రతెరిగి దానము.

–ఇవి చాలా కొన్ని మాత్రమే. తరతరాల అనుభవంలోంచి వచ్చిన నానుడిలివి. రుతుధర్మాలు మారిన యీ కాలంలో ఇప్పుడు పాక్షిక సత్యాలే అవుతాయి.

పొడుపు – విడుపు

జలజలా రాలాయి జొన్న పేలాలు. పట్టబోతే చేతిలోనే కరిగిపోయాయి!

– శ్రీరమణ


మనవి

మన తెలుగు శీర్షికలో మాటలు పంచుకోండి. మరుగున పడిన తీయని మాటల్ని జ్ఞాపకం చేసుకోండి. పది మందికి ఈ శీర్షిక ద్వారా పంచండి.

– సంపాదకుడు, ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక

కొత్తపుస్తకం

చారిత్రక విభాత సంధ్యల సామాన్యుల జీవన కథనం



చీకటిలో నీడలు (నవల)
డా.వ్యాకరణం అచ్యుత రామారావు
వెల; 120 రూ. పేజీలు 190
ఎమెస్కో బుక్స్ ప్రచురణ, 1-2-7, బానూకాలనీ,
గగనమహల్‌రోడ్,దోమలగూడ, హైదరాబాద్ .29

" చీకటిలో నీడలు " అన్నది పైకి విరోధాభాస. కానీ మనోధర్మ విశ్లేషణతో చూస్తే, కవితాత్మకంగా వుండడమే కాకుండా,ఒక జీవన తాత్త్వికతను వెలార్చే వైఖరిగా కనబడుతుంది. డాక్టర్ వ్యాకరణం అచ్యుత రామారావు గారు రాసిన ఈ నవలా ఏభై అరవై ఏళ్ల కిందటి కోస్తా ఆంధ్రుల జీవితాన్ని ప్రతిబింబించే కథనం తో సాగుతుంది.

విష్ణు ప్రసాద్, బ్రహ్మానందం,సాంబమూర్తి అనే ముగ్గురు మిత్రుల జీవితాల గమనంగా ఇది సాగుతుంది. పాత్రల పేర్లలోనే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులనే త్రిమూర్త్యాత్మక భావనలను తన నవలాసృష్టికి నిలుపుకోవడం – అచ్యుతం గారి ఓ చమత్కారం ! ఈ ముగ్గురి జీవనకథనం గా సాగుతుంది అన్నమాట వాస్తవమే కానీ, ఈ సామాన్యులను కూడా చరిత్రలో చేర్చాలన్న తపనతో, నవలలోని ప్రతి అధ్యయనాన్ని ఒక చారిత్రక ఘటనతో మొదలుపెట్టి, ఆ నాడు ఈ సామాన్య జీవన ఘటనలను అనుసంధానం చేయడం ఈ నవలా రచనలోని విశేషం !


1965 భారత్ పాక్ యుద్ధం తో మొదలై,1984 ఇందిరాగాంధీ హత్యతో ముగిసే చారిత్రక కాలమానం లో అంటే సుమారు రెండు దశాబ్దాలలో జరిగినా ముగ్గురు మిత్రుల జీవిత కథనం ఇది. అచ్యుత రామారావు గారు తమ 73 వ ఏట రాసిన తొలి నవల ఇది. అంచేత సహజంగానే ఆయన యవ్వనకాలపు పాత జ్ఞాపకాల కలబోత పాత్రల గతంగా తొంగి చూస్తుంటుంది. రచయితే అన్నట్లూ దేశాన్ని కుదిపివేసే ఎన్నో సంఘటనల మధ్య మామూలు మధ్య తరగతి మనుషుల చరిత్ర ఇది. వారి జీవితాల్లోని సుఖ దు;ఖాలు, వెలుగు నీడలు, ఎత్తు పల్లాలు చూపించారు. నాటకీయమైన సంఘటనలను అలాగే నాటకీయంగా చిత్రించి వుంటే బాగుంటుంది కానీ, కళ్ళకు కట్టినట్లు చెప్పడం అనే కథనాత్మకతకే రచయిత ఎక్కువ చోటు కల్పించారు. అందుకే ఇరవై ఏళ్ల కాలగమన కథే అయినా స్మృతులు, జ్ఞాపకాల రూపంలో స్వాతంత్ర్య పూర్వపు ఘటనలు కూడా (ఉదహరణకు 24 మార్చి 1940, 10 ఆగస్టు '1942) ఈ నవలలో రమాదేవి ఆలోచనలుగా అనుసంధానం చేశారు.

ఒక కథాకాలాన్ని చారిత్రికంగా నిర్దేశిస్తూ ఆ చారిత్రక వేళలో ' సామాన్యుని జీవన మెట్టిది'అని ఆలోచించిన ధోరణి ఇది. చారిత్ర విభాత సంధ్యల సామాన్యుని జీవనమెట్టిది అన్నట్లుగా శ్రీశ్రీ వేసిన ప్రశ్నాబహుశా వ్యాకరణం వారికి స్ఫూర్తి అయివుండవచ్చు. వృత్తి రీత్యా మానసిక వైద్యరంగ నిపుణులుగా, లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సైకియాట్రిస్టు వారి ఫెలోషిప్ అందుకున్న ప్రప్రథమ తెలుగు వైద్యులైన అచ్యుత రామారావు గారు విశాఖ మెడికల్ కళాశాల విద్యార్థియే ! విశ్రాంత జీవితంలో సాహిత్యం వైపు మరలి, గత ఏడాది 2015లో ' తోటమాలి ' కవితా సంకలనం వెలువరించారు. కథలూ, వ్యాసాలు కొన్ని రాసినా, ఈ నవలా రచనకు తలపెట్టి, తన అనుభవాలుజ్ఞాపకాలు మూలాధార నాడిగా – ఈ ' చీకటి నీడలు' ను వెలుగులోకి తెచ్చారు.

బ్రహ్మానందరా సరస్వతిల మధ్య చనువుగానీ, తాతారావు రమాదేవిల మధ్య బాంధవ్యాన్ని గానీ చిత్రించడంలో రచయిత సహజత్వంతో పాటు ఒక పరిణతిని కూడా చూపారు. నిజానికి మానసిక విశ్లేషణ నిపుణులైన డాక్టర్ కనుకనే ఆ పాత్రల కథనంలో ఆయా మనస్తత్వాలను కొన్ని చోట్ల విడ్డూరంగా అనిపించినా, ఆమోదయోగ్యంగా చిత్రించగలిగారు. పఠనీయమైన వచనశైలి ఆద్యంతం నిర్వహించారు. సంభాషణలు, సన్నివేశాలు, నాటకీయత మరింతగా సంతరించుకుని – వివరణలుగా, కథనాత్మకంగా కొంచెం కుదించుకుని వుంటే వారపత్రికల ఆసక్తికరమైన సీరియల్ నవలగా కూడా భాషించగలిగేది ఈ నవల. ఈ నవలచదివాక " పసిడిరెక్కలు విసిరి కాలం పారిపోయిన జాడలేవీ ? " అని అనిపించకపోయినా, " ఏవి తల్లీ ! నిరుడు కురిసిన హిమ సమూహములు " అని గత జ్ఞాపకాల గూర్చిన శ్రీశ్రీ వాక్యం గుర్తుకు రావడం జరిగింది.

– సుధామ

అన్యోన్య దాంపత్య చిత్రీకరణ



ప్రేమ వసంతం, యలవర్తి అనురాధ,
వెల : 150/-, ప్రతులకు: రచయిత్రి, బ్యాంక్ కాలనీ, క్వార్టర్ నెం: 13. తణుకు -534211


ప్రేమ వసంతం నవల్లో నాయిక ఆదర్శభావాలున్న అందమైన డిగ్రీ చదివిన యువతి వసంత ఆమె తల్లిదండ్రులకు ఏకైక సంతానం. వరకట్నాన్ని నిరసించే వసంత ఆదర్శభావాలున్న అందమైన యువకుడి కోసం నిరీక్షిస్తుంది. ఆమెను చేసుకొనేందుకు వచ్చిన లక్షల ఆస్తిపరుడు ఇంజినీర్ సూర్యప్రకాశ్ ని కాదని, డిగ్రీ మధ్యలో మానేసి నలుగురు తమ్ముళ్లు, ఒక చెల్లెలి బాధ్యతల భారంతో హైస్కూల్లో గుమాస్తాగా చేసే అనురాగ్ ని చేసుకోవాలనుకునే వసంత ఆదర్శం పాఠకులను చకితుల్ని చేస్తుంది. పెళ్లైన తరువాత వసంత ప్రేరణతో అనురాగ్ దూరవిద్య ద్వారా ప్రైవేటుగా బి.ఎ; బి.ఎడ్ పూర్తి చేసి ఉపాధ్యాయుడిగా పదోన్నతి పొందాడు. ఎం.ఏ; పి.హెచ్.డి డిగ్రీలు పొంది లెక్చరర్ గా, ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా పదోన్నతులు పొందడం సినిమాటిక్ గా అనిపిస్తుంది. వసంత తన సహజగాన ప్రతిభకు పదును పెట్టి గాయనిగా దేశ విదేశాల్లో అశేష అభిమానులతో ఉత్తమ గాయనిగా కేంద్ర ప్రభుత్వం వారి దాదా సాహెబ్ పాల్కే అవార్డుతో పాటు రెండు లక్షల నగదు పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకుంటుంది.

ఆమె ఇద్దరు సంతానం అపూర్వ, ఆకాశ్ లు వాళ్లు ప్రేమించిన వారితో కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి జరిపించింది.

నేటి యువతరానికి వసంత, అనురాగ్ ఆదర్శ దాంపత్య జీవనం అనుసరణీయం, ఆచరణీయం. సముచిత పాత్ర చిత్రణతో, ఆసక్తికరమైన శైలిలో నవలను యలవర్తి అనురాధ చిత్రించారు.

– డా. పి.వి సుబ్బారావు

కొన్ని పేజీల్లో ఎన్ని భావాలో..!



దోసిలిలో నది, దాట్ల దేవదానం రాజు
వెల : రూ.60/-, పేజీలు : 84
ప్రతులకు : దాట్ల దేవదానం రాజు, 8-1-048, 'ఉదయిని' జక్రియనగర్, యానాం-533464.

హృదయసీమను గెలుచుకున్న మాటల సవ్వడి అది' అని కవితను నిర్వచించి 'నదిని దోసిలి నింపుకోవడం జీవన సమరంలో ఈదులాడటం రెండూ కష్టమే' జీవితాన్ని నిర్ధారించడం ఈ చిన్న కవితా సంపుటిలో వస్తు విశేషం- రచనా వైదుష్యం.


ఇప్పటికే పలు కథా సంపుటాలు మరిన్ని కవితా సంకలనాలు ప్రకటించి పేరెన్నికగన్న సీనియర్ రచయిత దాట్ల దేవదానంరాజు.

ఈ 'దోసిలిలో నది' తొమ్మిదవ కవితా సంకలనం సరికొత్తది. కవిత్వం మీద ఆ ప్రక్రియ పట్ల ఎనలేని అనురాగం కాబోలు ఎన్నో కవితల్లో కవిత్వమెలా అవుతుందో రకరకాలుగా వివరించడం నిర్వచించడం జరిగింది ఈ చిన్న పుస్తకంలో.

వివిధ పత్రికల్లో అచ్చయిన కవితలే ఇవన్నీనూ. మొత్తం 37. ఒకట్రెండు పేజీలకు మించని పొదుపైన రచనలివి. రాసిన తేదీలను ఇవ్వలేదెందుకో! పరిమళాన్నిబట్టి మొక్కను చూడాలని పట్టుబట్టడంలాంటి సున్నిత భావన, అవయవ దానంతో ప్రాణంపోసి మరో జీవితమారంభించాలనే ఉదాత్త లక్ష్యం, లెక్కలేని మోసాలకు అక్రమాలకు వైపరీత్యాలకు బలై కూడా జీవన పోరాటం విరమించని అన్నదాత ఉదారగుణం లాంటి అన్ని అంశాలను కవితలుగా మలిచాడు దాట్ల. "ఈ ప్రపంచం ఎప్పుడూ ఉంటుంది. రైతు కూడా" అని ధీమాగా ప్రకటించడం ఎంతైనా అభినందనీయం. అది శాశ్వత సత్యం కూడా. కవితలను రచించుట, నిర్వచించుటకై శ్రద్ధ పెట్టినందుకు రోజూ అందరూ వాడే పదాలే, చిన్న వాక్యాలే అయినా భావాల గాఢత అధికమై ఒకటికి రెండుసార్లు చదివితేగానీ అంతుబట్టని అర్థం. అదొకవేళ ఇచ్ఛాపూర్వకంగా చేసి ఉన్నా, పాఠకులకు సులభంగా ఆకట్టుకునే రీతిలో రచనలుండడం అవసరం. అందమైన ముఖచిత్రంతో కొద్ది పుటలతో చూడముచ్చటగా ఉన్న కొద్దిగా శ్రద్ధగా చదవాల్సి ఉంటుంది. అపుడే 'మనిషన్న వాడి ఆచూకే ఇక దొరకద'ని నినాద వేదనతో చెప్పిన కవి- హృదయాన్ని కదిలించగలడు.

- రాము ఇటిక్యాల

కథల్లో సజీవ చిత్రణ



'నువ్వే నేను నేనే నువ్వు'
రచన: పులిగడ్డ విశ్వనాథరావు, పేజీలు: 132, ధర: 80/-, ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో


ఊహించి రాసే కథలకన్నా సామాజిక స్పృహతో ఉన్నదున్నట్టు రాసే కథల్లో కొంత బలముంటుందని చెప్పడానికి పులిగడ్డ గారి కథల్ని కూడా ఒకింత ఉదాహరణగా చెప్పుకోవచ్చు. దాదాపుగా నాలుగున్నర దశాబ్దాల క్రితమే రచనా వ్యాసంగం మొదలుపెట్టిన వీరి శైలిలో ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. దగ్గర కూచుని ఆత్మీయంగా మాట్లాడుతున్నట్టుగా వుండే వీరి కథల్లో ఊకదంపుడు సంభాషణలు గానీ, సాగతీత గానీ కనిపించకుండా తక్కువ నిడివిలో ఎక్కువ కథనాన్ని చెప్పడం వీరి ప్రత్యేకతగా అనిపిస్తుంది. ఇరవై మూడు కథల ఈ పుస్తకం 'నువ్వే నేను నేనే నువ్వు'లో అన్నిరకాల కథలతో పాటు 'కంటితుడుపు', 'పిసినారిగారి ప్యాంటు పాట్లు'లాంటి హాస్యకథలు కూడా ఉన్నాయి. ఎనభై ఏళ్ల వయసులో కూడా చాలా కథల్ని అందించిన అనుభవాన్ని సొంతం చేసుకున్న వీరి కలం మరిన్ని బలమైన కథల్ని మనకందించాలని కోరుతూ పులిగడ్డ విశ్వనాథరావు గారిని మనసారా అభినందిస్తున్నాను.

- కన్నోజు లక్ష్మీకాంతం


స్వీకారం




జయమ్
నాయని కృష్ణమూర్తి
వెల : రూ. 250/-
పేజీలు : 425
ప్రతులకు : సాహితీ ప్రచురణలు, 29-13-53, కాళేశ్వరరావు రోడ్, సూర్యారావుపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో



పాలెగాడు
యస్.డి.వి.అజీజ్
వెల : రూ. 150/-
పేజీలు : 180
ప్రతులకు : యస్. అబ్దుల్ అజీజ్, 46/634, బుధవారపేట, కర్నూలు. అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో



విభిన్న భూమికలు
పాంటమ్ కవిత్వం
బొల్లిముంత వెంకటరమణారావు
వెల : రూ. 65/-
పేజీలు : 72
ప్రతులకు : వివిధ బుక్ సర్కిల్, 3-1-116, విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం, ఖమ్మం.



ప్రముఖ వాగ్గేయకారులు
డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు
వెల : రూ. 100/-
పేజీలు : 104
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచీలు, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

శ్రీరమణీయం

మహా ఉదార సంపన్న

– మల్లాడి సత్యలింగ నాయకర్

రంగూనుకు ఎందరో తెలుగు వారు వస్తున్నారు, పోతున్నారు. కానీ, తన ద్రవ్యాన్ని లక్షలకు లక్షలు దానధర్మాలకు వినియోగించిన వారిలో సత్యలింగం నాయకర్ గారు ఒక్కరినే వ్రేలుబెట్టి చూపవచ్చు. ఆ రోజులలో నాయకర్ గారు రంగూనుకి రావాలంటే స్టీమర్ కేవు లేదు. అంకుకని, చాప ఓడలో ప్రయాణం చేయవలసి వచ్చింది.



రంగూనుకు వచ్చి పడవలసిన కష్టాలన్నీ పడి చిన్న చిన్న పనుల నుండి పెద్ద పెద్ద పనులకు ప్రాకి, భూములు, ఇండ్లు, వస్తువాహనాదులు, పడవలు, లాంచీలు సంపాదించి, ధనవంతులనీ, ధర్మాత్ములనీ కీర్తిని సంపాదించుకున్నారు. వారు చనిపోయేటప్పటికి వారి ఆస్తి యావత్తూ 20 లక్షల విలువ ఉండింది. అందులో 8 లక్షల (ఇప్పటి ధరలతో పోల్చితే– 600 కోట్ల రూపాయలు) రూపాయలను ఒక్క కలం గీటుతో ధర్మాలకై వినియోగించిన మహా ఉదార సంపన్నులు వారు.

1912 సంవత్సరం సెప్టెంబర్ 20 తేదీన వ్రాసిన ఆఖరి మరణశాసనం గనుక చూస్తే, వారి హృదయం ఎలాటి అభిమానంతో ఊగులాడిందో, వారి ప్రజాభిమానం ఏలాగున నడిపించిందో తెలుస్తుంది.

1. విశాలమైన ఆటస్థలాలతో, జమ్నీషియం ఏర్పాటుతో, కాకినాడలోని జగన్నాథపురంలో ఒక స్కూలు కట్టడానికి,

2. కాకినాడ సమీపమందున్న చొల్లంగి గ్రామంలో స్థిరమైన వసతులతో ఒక దేవాలయాన్ని నిర్మించడానికి,

3. జగన్నాథపురంలో స్కూలు దగ్గరగా బీదలకు అన్నదానం నిమిత్తమై, ఒక సత్రాన్ని ఏర్పరచడానికి....

లక్ష రూపాయలను వినియోగించవ వలసిందన్నారు.

మిగిలిన ఏడు లక్షల మీద వచ్చే వడ్డీ బాపతు నుంచి పై ధర్మ కార్యాలను పోషింప వలసిందన్నారు.

జగన్నాథపురం సత్రంలో జాతి, మత వివక్షతలు లేకుండా, ప్రతి రోజూ రెండొందల మందికి కాయగూరతతో కూడిన భోజనం పెట్టాడానికిన్నీ, పాఠశాలలో అన్ని జాతుల పిల్లలను చేర్చుకొని ప్రైమరీ వరకూ చదువు, వడ్రంగం, నేత, కుండలు చేయడం మొదలైన చేతి పనులు నేర్పుటకున్నూ ఏర్పాటులు చేయించ వలసిందన్నారు. భోజనానికి తగినంత మంది రాకుంటే అథమం వందమంది కైనా, అన్నదానం చేయవలసిందని, ఇందులో 25 మంది విద్యార్థులను కూడా కలపవలసిందనీ షరతు పెట్టినారు.

సత్యలింగం నాయకర్ గారికి విద్య లేక పోయినా, ఇతరులకు ప్రైమరీ చదువు, చిన్న చిన్న చేతిపనులు నేర్పుటతో తృప్తి పడలేదు. చెన్నపురి రాజధాని హిందువులలో ఒకరికి ఉన్నత విద్య కొరకో, లేకుంటే పారిశ్రామిక విద్య కొరకో యూరొపు, అమెరికా, జపాను మొదలైన దేశాలలో విద్యాభ్యాసం నిమిత్తమై ప్రతి సంవత్సరమూ 7 లక్షల రూపాయల మీద వచ్చే వడ్డీ బాపతు నుంచి 4000 రూపాయలను ఖర్చు చేయ వలసిందన్నారు.

ఇలాటి కార్యాలకు మన ఆంధ్రప్రదేశులో ఇన్ని లక్షలను సామాన్యపు తరగతి వారు ఎవ్వరూ ఇవ్వలేదు. సత్యలింగం నాయకరు గారిని ఈ విధమైన మ–రణశాసనం రాయించింది– బారిస్టర్ మణి అయ్యరని చెబురారు. ఇంతకు, నాయకరు గారి ధర్మాలను ధర్మ కర్తలు ఎంతవరకు నెరవేరుస్తున్నారో సరిగ్గా తెలియదు. అయినా, సత్యలింగం నాయకర్ గారి వంటి మతాభిమాని, విద్యాభిమాని, ప్రజాభిమాని ఇంకొకరు బర్మా ఆంధ్ర సంఘంలో పుట్టలేదు.

ఇది 1940లో అవటపల్లి నారాయణ రావు ప్రచురించిన 'విశాలాంధ్రము' సంపుటిలోనిది. ఈ పుస్తకము ఆగష్టు 7న శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ప్రభృతుల సమక్షంలో గుంటూరులో విడుదల అవుతుంది. శ్రీ మోదుగుల రవికృష్ణ సంపాదకత్వం వహించిన 'విశాలాంధ్రము'ను బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ వారు ప్రచురించారు.

– శ్రీరమణ

చిత్రమాలిక









ఛాయాచిత్రం 1: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి స్మృతి ఇరానీ.

ఛాయాచిత్రం 2: విజయవాడలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కొత్తగా నిర్మించిన బ్లాకు, మల్టిప్లెక్స్‌లను ప్రారంభించిన సందర్భంలో ఆర్టీసీ బస్సును నడుపుతున్న ముఖ్యమంత్రి.

ఛాయాచిత్రం 3: నవ్యాంధ్రలో చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆధ్వర్యంలో తయారైన ప్రత్యేక సంచిక ప్రగతి పథంలో రెండేళ్లు ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి. పక్కన సమాచార శాఖ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్.

ఛాయాచిత్రం 4: రాజధాని నిర్మాణం, అభివృద్ధి నిధికి ఆర్టీసీ కార్మికుల ఒక రోజు వేతనం 7 కోట్ల 30 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి అందిస్తున్న కార్మిక సంఘ నాయకులు.

Regd. No.HD - 962/2015-17
Published on 01-05-2016

RNI No. 10926/1957
Posting: 4th & 5th

చంద్రన్న విజయాలు

**అన్ని వర్గాల సంక్షేమానికి పాటుబడుతున్న
మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు**

సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనాలు





MOHAN PUBLICATIONS

ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 533101.
ఫోన్ : 0883 - 2462565
e-mail : mohanpublications@gmail.com

మావద్ద లభించు గ్రంథములు



వ్రత కథలు - పూజలు

		వెల రూ.
1.	శ్రీ వినాయక వ్రతం	10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీవ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీవ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీకుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీవ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00
28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00

31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00
63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00



స్తోత్రాలు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00
30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00

36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00
65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00



శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00
24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00



జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72.00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	45.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	30.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	30.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	30.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00
25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00

41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ధి పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00
60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00

81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరారత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోష్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
95.	శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96.	రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97.	ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98.	ముహూర్తమార్తాండం	63-00
99.	లఘుజాతకం	63-00
100.	జాతకాలంకారము	63-00
101.	మేషలగ్న ఫలితములు	99-00
102.	వృషభ లగ్న ఫలితములు	99-00
103.	మిధున లగ్న ఫలితములు	99-00
104.	కర్కాటక లగ్న ఫలితములు	99-00
105.	సింహలగ్న ఫలితములు	99-00
106.	కన్యలగ్న ఫలితములు	99-00
107.	తుల లగ్న ఫలితములు	99-00
108.	వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109.	ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110.	మకర లగ్న ఫలితములు	99-00
111.	కుంభ లగ్న ఫలితములు	99-00
112.	మీన లగ్న ఫలితములు	99-00
113.	నారద సంహిత	200-00
114.	పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115.	తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116.	సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117.	రాహు కేతువుల యోగము	99-00
118.	ఛాయాగ్రహములు	99-00
119.	జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00
129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహూర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్‌శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00



వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00
5. గృహవాస్తు చిట్కాలు	63-00
6. వాస్తు పూజ	63-00
7. వాస్తు సూత్రములు	63-00
8. వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9. గృహవాస్తు వర్గులు	99-00
10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13. ఆధునిక గృహవాస్తు	99-00
14. శుభవాస్తు	270-00
15. వాస్తుయంత్ర రత్నావళి	120-00
16. వాస్తుశాస్త్రం	120-00
17. హౌస్ ప్లాన్స్	63-00
18. గృహనిర్మాణ వాస్తు	63-00
19. వాస్తు రెమెడీస్	63-00
20. గృహవాస్తు దర్పణం	63-00
21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22. వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23. వాస్తుశిరోమణి ,,	120-00
24. వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25. పంచవాస్తు పారిజాతం ,,	120-00
26. వాస్తుడిండిమమ్ ,,	63-00
27. వాస్తుదుందిభి ,,	120-00
28. విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29. కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30. జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32. వాస్తు జ్యోతి	63-00
33. మన ఇల్లు-మనవాస్తు	99-00
34. వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35. వాస్తు దర్పణం	120-00



మంత్రశాస్త్రాలు



1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00
4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00

36. రుద్రయామళతంత్రం	250-00
37. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38. హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
39. మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40. శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41. స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42. కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43. శాంతితంత్రమ్	250-00
44. యంత్రసిద్ధి	360-00
45. శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
46. మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్)	360-00
47. మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్)	360-00
48. మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49. ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50. కామధేనువు తంత్రం	360-00
51. శూలినీదుర్గాతంత్రం	360-00
52. శ్రీవిద్య రహస్యం	290-00
53. కులార్ణవ తంత్రమ్	150-00
54. ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55. సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00



గ్రంథాలు - ఆరాధనలు

1. భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2. భగవద్గీత (వచనం)	99-00
3. భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2. గణేశ ఆరాధన 1	99-00
3. గణేశోపాసన 2	99-00
4. నవగ్రహవైభవం	99-00
5. నవగ్రహ రెమెడీస్	99-00
6. నవగ్రహ వేదం	99-00
7. శనిగ్రహారాధన	99-00
8. ఆదిత్యారాధన	99-00
9. సుబ్రహ్మణ్యారాధన	99-00
10. శ్రీ శివ ఆరాధన	99-00
11. లక్ష్మీ ఆరాధన	99-00
12. హనుమదారాధన	99-00
13. లలితారాధన	99-00

14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00
16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00
51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00

54. దేవుళ్ళు డాట్ కామ్	99-00
55. గణపతిభాష్యం	99-00
56. యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57. నవయోగులు	99-00
58. ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59. సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60. సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61. సకలదేవతా సహస్రనామములు	99-00
62. ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63. బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64. సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65. శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66. శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం	99-00
67. మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68. మ్యాజిక్‌గైడ్	99-00
69. చదరంగం	99-00
70. పంచముఖ హనుమత్ వైభవం	63-00
71. గరుడపురాణం	40-00
72. మాఘపురాణం	36-00
73. శివపురాణం	36-00
74. వైశాఖపురాణం	36-00
75. కార్తీక పురాణం	36-00
76. కార్తీక పురాణం (చిన్నది)	25-00
77. సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78. పెద్దబాలశిక్ష	50-00
79. గాయత్రీ మహిమ	36-00
80. వృక్షదేవతలు	63-00
81. యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82. సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83. చతుర్వేదములు	120-00
84. నవగ్రహారాధన	120-00
85. తాళపత్ర సమాహార గోపురం	120-00
86. మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00
87. మానవధర్మములు	120-00
88. వేదమంత్ర సంహిత	120-00
89. సహస్రలింగార్చన	120-00
90. శ్రీ శివగీత	120-00
91. ద్వాదశఉపనిషత్తులు	120-00
92. పురాణపండవారి సౌందర్యలహరి (కేస్‌బైండ్)	250-00
(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) సాదా	120-00
93. బృహత్ శివ స్తోత్ర రత్నాకరము	200-00
94. బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము	200-00
95. బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము	200-00

96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	63-00
97. దక్షిణావృత శంఖములు	63-00
98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	36-00
99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	270-00
100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని	99-00
101. చిలుకూరి బాలాజీచరిత్ర	36-00
102. భగవత్‌స్తుతి	63-00
103. సూర్యోపాసన	36-00
104. కాశీఖండం	250-00
105. దేవీభాగవతం	360-00
106. శ్రీ ఆంజనేయం	216-00
107. ధర్మసందేహాలు	216-00
108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు	250-00
109. రామాయణం	600-00
110. పోతన భాగవతం	900-00
111. శివమంత్రములు	63-00



వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం	36-00
2. మూలికావైద్య చిట్కాలు	36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4. గృహవైద్య రహస్యాలు	36-00
5. గృహవైద్యసారం	36-00
6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7. ప్రకృతివైద్యం	36-00
8. ఆహారం-వైద్యం	99-00
9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10. ఆయుర్వేదమ్	36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13. ఏకమూలికావైద్యం	99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17. ఒబెసిటీ	99-00
18. హెల్త్‌గైడ్	99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20. ఫుడ్‌థెరపి	63-00

21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00



అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00
9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00



భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00



హిట్ సాంగ్స్



1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00
5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00



స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకములు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00

ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు		
విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర		100-00



సుమారు 100 సం॥రాలు నాటి ప్రాచీన ప్రతులు (జిరాక్స్ ప్రింట్)

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00
హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00
వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00

శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్తంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00